REGD No. H 18

విడిప్రతి 0-25 పై.

17-6-66 శుక్రవారం

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 38 ] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [ సంచిక 24

## ఆంధ్రలో ఎదురులేని నాయకుడుగా దేశమంతట గుర్తింపుపొందుటకు శ్రీ సంజీవరెడ్డి పడుతున్న బాధే

# ఆంధ్రకాంగ్రెస్‌లో ముసలం పుట్టడానికి కారణం!

బ్రహ్మానందరెడ్డిగారు సంజీవరెడ్డిగారు చెరొకవర్గంగా చీలిపోయారు, వీరిద్దరిలో కలిగిన విభేదాలు ప్రగాఢమైనవి, అగాధమైనవనే సత్యం రాష్ట్ర కాంగ్రెసువాదుల్లో ముఖ్యంగా వీరిద్దరిని ఇంతవరకూ అనుసరిస్తూ వచ్చినవారిలో క్రితం వారంవరకూ నమ్మకం కుదరలేదు.

ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘం సమావేశంలో, మంత్రివర్గంలో ఏర్పడిన చీలికలే ప్రతిబింబించడం, ఏ. సి. నూకల, మీర్‌అహ్మద్‌అలీఖాన్, శ్రీమతి రుక్మిణమ్మగారలు-బ్రహ్మానందరెడ్డి, తిమ్మారెడ్డి, తోటరామస్వామి,బి.వి.రాజు, డాక్టర్ చెన్నారెడ్డిగార్లకు వ్యతిరేకంగా వోటుచేయడం, పైగా మెజారిటీ నిర్ణయానికి వ్యతిరేకంగా తాము వేరే వట్టిక నొకదానిని తయారుచేసి, దాన్ని నూకల రామచంద్రారెడ్డిద్వారా కాంగ్రెస్ అధ్యక్షునికి పంపించడం ఇవన్నీ అంతవరకూ అనుమానంగా, నమ్మశక్యంగాలేని వారందరికి కనువిప్పు కలిగించింది.

ఆంధ్ర రాజకీయాల్లో కొంతకాలం- మాటవరసకు పదిసంవత్సరాలపాటు- కలిసి రాజకీయ సహచరులుగా, మిత్రులుగా ఉన్నవారు విడిపోవడం, ప్రబలప్రతికక్షులుగా తయారు కావడం అపూర్వమైనదేమీకాదు.

స్వయంగా సంజీవరెడ్డిగారే కళా వెంకట్రావులాంటివారి మార్గదర్శకత్వం క్రింద, ఆంధ్ర ప్రజానాయకుడైన ప్రకాశంపంతులుగారిని గద్దెదించడానికి సందేహించలేదు. తరువాత ప్రకాశంపంతులుగారిని విస్మరించి, అలక్ష్యంచేసి ఆంధ్రలో ఏ రాజకీయ నాయకుడు హెచ్చుకాలం అధికారం చెలాయించలేడని తెలిసి, కళా వెంకటరావు ప్రత్యేకులను లెక్కచేయక, అల్లూరి సత్యనారాయణరాజుతో కలిసి

> **మా హైదరాబాదు విలేఖరి**

ప్రకాశంగారిని తమనాయకుడుగా స్వీకరించడం, తరువాత సంజీవరెడ్డి, అల్లూరి ఒకరినొకరు అన్నాతమ్ముడుగా భావించుకుంటున్నట్లు అందరికిచెప్పి, చూపి, రాజకీయంగా అవినాభావసంబంధంకలవారుగా చెలామణియై, చివరికి ముఖ్యమంత్రి పదవిపై కీచులాడుకొనడం, విడివడి, బద్ధశత్రువులుగా లోకానికి వెల్లడికావడం చరిత్రగ్రస్తమైన సత్యం. సరిగా అపంధానే నేడు బ్రహ్మానందరెడ్డి సంజీవరెడ్డి సంబంధాలు నడుస్తున్నాయి. అల్లూరిని సంజీవయ్యనుంచి విడదీసి, తరువాత అల్లూరి వల్లంరాజుగార్ల కళ్ళలో దుమ్ముకొట్టి, సంజీవరెడ్డిగారు తిరిగి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా వచ్చేసేటందుకు రాజబాటను వేయడంలో బ్రహ్మానందరెడ్డిగారు పడినశ్రమ, చూపిన చాతుర్యం, శ్రద్ధాసక్తులు అమోఘమైనవని, ఇదిలేకుంటే సంజీవరెడ్డిగారు అంత సునాయాసంగా ఆంధ్ర నాయకత్వాన్ని తిరిగి చేపట్టగలిగేవారుకారని వేరే చెప్పనక్కరలేదు. ఐతే ఆచార్య రంగా, బెజవాడ గోపాలరెడ్డి మొదలైన అరితేరిన, తనకంటే సీనియర్‌గావున్న రాజకీయవేత్తలపై పైచేయి పొంది, తెలంగాణాలో బూర్గుల రామకృష్ణ రావుగారిలాంటివారి సహకారాన్ని పొంది విశాలాంధ్ర నాయకత్వాన్నివహించడంలో కొంతకాలంక్రితం అల్లూరికూడా, బ్రహ్మానందరెడ్డివలెనే శ్రమించి, కృషిచేసి కృతకృత్యులయ్యారు.

చూడబోతే ఏరుదాటడానికి ఉపయోగించుకున్న తెప్పను తగులబెట్టకపోతే సంజీవరెడ్డిగారు ఆంధ్ర నాయకత్వాన్ని సుస్థిరం చేసుకోలేరేమోనని భావించవలసి వస్తున్నది.

లేకపోతే బ్రహ్మానందరెడ్డిగారి విషయంలో ఆయన ప్రవర్తనకు మరొక కారణం కనిపించదు. లాల్‌బహదూర్ శాస్త్రి వారసురాలుగా శ్రీమతి ఇందిరా గాంధీని ప్రతిపాదించి బలపరచడంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బ్రహ్మానందరెడ్డిగారు చొరవతీసుకొని పనిచేశారు. ఈయన వత్తిడే లేకపోతే, సంజీవరెడ్డిగారు మరొకమార్గ మవలంబించేవారు. చివరికి ఆమెను సమర్థించినా తగుబేరంచేసి మరీ చేసేవారు. అలా కానందున, ఈనాడు ప్రధానమంత్రికి తమ మంత్రివర్గ సభ్యులైన సంజీవరెడ్డికంటే, ఆంధ్ర ముఖ్యమంత్రే సన్నిహితంగా వున్నారు. అంతేగాక విశాఖపట్టణం ఉక్కు కర్మాగారం విషయంలో తాను ఉక్కుమంత్రిగానున్న కాలంలో ఎలాంటి అనుకూలమైన నిర్ణయాన్ని ఈయన చేయలేకపోగా, ఈనాడదికూడా భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీవలెనే రెండు లేక మూడు భాగాలుగా విడదీయబడి, తమకు రాజకీయ బలాన్నిఇచ్చే మద్రాసు, మైసూర్లకుకూడా భాగం పంచిపెట్టాలనుకుంటున్నప్పుడు, అందుకు బ్రహ్మానందరెడ్డిగారు అడ్డుతగులుతున్నారు.

—తరువాయి 7 వ పేజీలో

# ఢిల్లీలో ముఖ్యమంత్రి విజయం- సంజీవయ్య కలయిక కుపూర్తి అవకాశం?

(మా రాజకీయ పరిశీలకుడు)

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారు హైదరాబాదు లోనేకాదు, ఢిల్లీలోకూడా విజయుడైనట్లు వార్తలు దృఢంగా తెల్పుతున్నాయి. ఎంతో ఆశతో, ఎంతోధీమాతో, ఎంతో వుడుకుతో ముఖ్యమంత్రి కంటే ముందు ఢిల్లీకి పరుగెత్తిన రివిన్యూమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి, ఇరిగేషన్ మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి ఆశాభంగం పొందక తప్పలేదని దినపత్రికల వార్తలేకాదు, ఢిల్లీకి పోయివచ్చిన వారుకూడా ఇంకా స్పష్టంగా చెప్తున్నారు.

కౌన్సిల్ అభ్యర్థుల నిర్ణయానికి సంబంధించి ఆంధ్రకు సంబంధించి కేంద్ర పార్లమెంటరీబోర్డు ప్రేలుపెట్టదలచుకుంటే, ఇక ప్రతిరాష్ట్రంలో అదేవిధంగా చేయవలసి

—తరువాయి 7 వ పేజీలో

### సంజీవయ్యకు ముఖ్యమంత్రిత్వ ఆశ చూపారా?

శ్రీ సంజీవయ్యను శ్రీ సంజీవరెడ్డిగారితో కలుపుటకు ఢిల్లీలో విశ్వప్రయత్నం జరిగినట్లుంది. ఇదంతా ఏ. సి. సుబ్బారెడ్డిగారో, లేక మరొకరో తమంతటతాముగా చేసిన ప్రయత్నంకాదు- సంజీవరెడ్డిగారి అభిమతానుసారమే జరిగినట్లుంది. మొన్న ఢిల్లీలో ఒక ఆంధ్రమంత్రి (ఏ. సి. కాదు) సంజీవయ్యగారివద్దకుపోయి, సంజీవరెడ్డిగారు వారిని (సంజీవయ్యను) ముఖ్యమంత్రి చేయుటకు సిద్ధంగా వున్నారన్నేపతిపాదనచేయడం జరిగిందట. కాని సంజీవయ్య దానికి

—తరువాయి 3 వ కాలంలో

[3 వ కాలంతరువాయి]

నమ్మతించలేదని చెప్తున్నారు.

ఈ ప్రతిపాదనవెనుక రెండు వుద్దేశ్యాలున్నాయంటారు. ఒకటి: బ్రహ్మానందరెడ్డిని దెబ్బతీయడం, రెండు: సంజీవయ్యను ప్రధాని ఇందిరా గాంధీనుండి దూరం చేయడం. ఈ ప్రతిపాదనవార్త నిజమైతే సంజీవరెడ్డిగారు ఎందుకైనా సరే అనుకోవలసివుంటుంది!


## శ్రీ వేంకటేశ్వర ట్యుటోరియల్ కాలేజి,

ఉస్మాన్‌సాహెబుపేట - నెల్లూరు-2

(టైపు ఇన్‌స్టిట్యూట్ గలదు)

P. U. C., VIIth Form., S. S. L. C., & Matric లకు

క్లాసులు : 10-6-1966 నుండి ప్రారంభమైనవి.

హిందీ క్లాసులుకూడ జరుగుచున్నవి.

మెట్రిక్ క్లాసులో కొద్ది సీట్లుమాత్రమే యున్నవి.

వెంటనే అడ్మిషన్స్‌కై త్వరపడండి.

కే. వేంకటరమణయ్య, B. A., B. Ed.,

ప్రిన్సిపాల్.



## రైతులకు విజ్ఞప్తి



తక్కావి ఋణములకుగాను గవర్నమెంటువారిచే అప్రూవుచేయబడిన

మీసన్ - లిస్టర్, ఫీల్డుమార్షల్, భారత్

కూడాయిలు యింజన్లు - మోటార్లు : పంపుసెట్లు - అన్ని రకముల వ్యవసాయ పరికరములు - మేలురకములు మా వద్ద దొరకును.

## భారత్ ఇంజనీరింగు కార్పొరేషన్

15/202-A బృందావనం - నెల్లూరు.

అసోసియేట్ ఆఫీసులు:- మద్రాసు, విజయవాడ, గుంటూరు

USE ALWAYS

SRIND

SOAP
POWDER

## తేది పొడిగింపు

నెల్లూరు వేదసంస్కృత కళాశాలలో శిరోమణి, విద్యా కోర్సులకు అర్జీలు పెట్టుకొనుటకు ఆఖరితేది జూన్ 24 వరకు పొడిగింపబడినది.

—ప్రిన్సిపాలు.

### కోట పంచాయతి సమితి

## టెండరు నోటీసు

ఈ దిగువ పేర్కొనిన ప్రకారము సోషల్ వెల్‌ఫేర్ ప్రభుత్వ హాస్టలు చిట్టమూరులో ఉన్న 40 మంది విద్యార్థులకు బియ్యము, తదితర ఆహారవస్తువులు సరఫరా చేయుటకు సీలు వేసిన టెండర్లు 27-6-66 తేది సాయంత్రం 3 గంటల వరకు కోట బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరువారిచే కోరబడుచున్నవి.

### వివరములు:-

పని పేరు :-

(1) 40 మంది విద్యార్థులకు బియ్యము, తదితర సరకులు సరఫరాచేయుట.

(2) ఒక విద్యార్థికి ఒక రోజునకు సరఫరా చేయువలసిన వస్తువులు.

| | | |
|---|---|---|
| (1) | బియ్యము | 438 గ్రాములు. |
| (2) | పప్పు | 44 గ్రాములు. |
| (3) | నూనె | 17.5 గ్రాములు. |
| (4) | పాలు | 8.8 గ్రాములు. |
| (5) | కూరగాయలు | 0-03 పైసలు. |

పై సరకులకు కావలసిన తదితర వస్తువులు అనగా మిరపకాయలు, ఉప్పు, చింతపండు, ధనియాలు, ఆవాలు, కట్టెలు వగైరాలతో సహా అన్నివస్తువులు మొదటి తరగతికే చెందినవిగా యుండవలయును.

(3) సరఫరా చేయవలసిన కాలము:- 10½ మాసము అనగా 1-7-1966 నుండి 15-5-1967 తేదివరకు.

(4) చెల్లించవలసిన డిపాజిట్టు రు. 100/-

(5) ప్రభుత్వంవారు ఒక్కొక్క విద్యార్థికి నిర్ణయించిన రేటు నెల 1-కి రూ. 20/-లు.

టెండరు ఫారములు తదితర వివరములతో స్వయంగాగాని, పోస్టుద్వారాగాని కోట పంచాయతీ సమితి కార్యాలయము నుండి పొందవచ్చును. టెండర్లు 27-6-66 తేది సాయంత్రం 4 గంటలకు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరువారిచే తెరువబడును.

ధరావతు సొమ్ము గూడూరు సబ్ ట్రెజరీలో కోట పంచాయతి సమితి నిధికి చెల్లించి సదరు రశీదును టెండరుతో జత పరచవలెను. యెన్నికైన టెండరుదారుడు రూ. 10,000/-లకు సాల్వెన్సీ సర్టిఫికేటు దాఖలుచేసి ఆహారవస్తువులు సరఫరా చేయుటకు అగ్రిమెంటు చేయవలయును. ఏ టెండరునైన కారణము తెలుపకయే నిరాకరించుటకు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారికి సర్వహక్కులున్నవి

**పి. పట్టాభిరామయ్య,**
బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు-ఇన్‌చార్జి.

జమీన్‌రైతు

| | |
|---|---|
| సంవత్సరం చందా ... | రు. 12-00 |
| 6 మాసములకు | ,, 7-00 |

అంతకు తక్కువకాలమునకు పంపబడదు.

★ జమీన్‌రైతు ★

శ్రీ పరాభవ జ్యేష్ఠ బహుళ చతుర్దశి ★ శుక్రవారం 17-6-1966

# అనుచిత ఆందోళన

భాషాప్రయుక్తంగా రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణజరిగి పదేళ్లు గడుస్తున్నా ఈనాటికీ రాష్ట్రాలమధ్య సరిహద్దు వివాదాలు, తదితర తగాదాలు తలెత్తుతూ, వైరివేషాలు వేస్తూ, పద్యమాలవుతూ, ఆందోళన కల్గిస్తుండడం విచారకరం. ప్రక్కప్రక్కనున్న మనుషులు, సోదరులైనవారు, సహనం ఓర్పులేకుండ, ఒకే దేశస్తులమనేధ్యానమే లేకుండా ఆందోళనలకు దిగుతుంటే; చైనావాడు దండెత్తి రావడంలో, పాకిస్తానువాడు యుద్ధానికి తలపడడంలో వింతేముంది? విపరీతమేముంది?

అఖిలభారత కాంగ్రెస్ సంఘం మైసూరు-మహారాష్ట్ర సరిహద్దు విచారణకు ఏకసభ్య సంఘాన్ని నియమించేవరకు మహారాష్ట్రులు ఆందోళనచేశారు; నియామకం జరిగినతర్వాత దానికి వ్యతిరేకంగా కన్నడులు కారాలు మిరియాలు నూరుతున్నారు; రైళ్లను కూడా నడవనివ్వబోమని సత్యాగ్రహాలు చేస్తున్నారు; వందలు, వేలమంది అరెస్టవుతున్నారు. ఈ దురాగ్రహానికి పూనుకుంటున్నవారు ఏ ప్రతిపక్షంవారో కాదు; పదహారణాల పచ్చి కాంగ్రెస్‌వారు, పదవులనధిష్ఠించిన పెద్దవారుకావడమే ఆశ్చర్యం కల్గించే విషయం.

రాష్ట్ర సరిహద్దుల విషయంలో అభిప్రాయ భేదాలుండవచ్చు; వాటిని సవరించవలసిన అవసరమూ వుండవచ్చు; ఇంతకాలం ఈవిషయంలో కేంద్రప్రభుత్వం కాని, కాంగ్రెస్ సంస్థకాని నిర్లక్ష్యవైఖరి నవలంబించి వుండవచ్చు; ఉద్యమాన్ని ప్రారంభిస్తేకాని, రైళ్ల రాకపోకలను నిల్పివేస్తేకాని నాయకుల ఆలోచనకు తమవిషయం పోదనే నమ్మకం ప్రజల్లో ఏర్పడివుండవచ్చు; కాని-దేనికైనా సమయము, సందర్భము; ఉచితానుచితాలు అవసరంలేదా?

కాంగ్రెస్ నియమించదలచిన ఏకసభ్య సంఘం ఏమి విచారించవలసింది, ఏమి నివేదించవలసింది ఇంకా నిర్ధారింపబడలేదు. అసలు ఆ విచారణ సంఘం తన నివేదికను సమర్పించడంకాని, దానిపై ప్రభుత్వం చర్యదీసుకోవడంకాని ఇప్పుడు జరగదు, అన్నీకూడా రాబోవు జనరల్ ఎన్నికల అనంతరమే! అలాంటప్పుడు ఇప్పుడు ఆందోళనకుఆస్కారమేముంది? బాధ్యతాయుతులైన కాంగ్రెస్ వాదులు ఇట్లా అనుచితంగా వ్యవహరించడమేమిటి? దేశమే వివిధ విషమసమస్యలలో, క్లిష్టపరిస్థితులలో పడిపోయి, ఈ పరిస్థలను తట్టుకొని గట్టెక్కగలదా అనేది అందరినీ ఆందోళన పరుస్తుంటే, ఈ చిల్లర తగాదాలేమిటి? ఇప్పటికైనా మైసూరీయులు తక్షణం తమ ఆందోళనను విరమించడం అవసరం. మైసూరీయుల సత్యాగ్రహం ఆ కాంగ్రెస్ వాదులకు తిరని మచ్చని గ్రహించడము; దేశభక్తులుగా, బాధ్యతాయుతులైన పౌరులుగా వారు వ్యవహరించడంకూడా అవసరమే

బొంబయిలో విచారణ సంఘ నియామక నిర్ణయం జరగడంవల్ల, అది మహారాష్ట్ర నాయకుల ఒత్తిడివల్ల-వారి ప్రయోజనాలకోసం జరిగిందనే అపోహ ఏర్పడడంవల్ల, మైసూరువారు ఎన్నికల ముందైతేతప్ప తమ ఆందోళనకు విలువ, ఫలితము వుండబోదని భావించి ఈఉద్యమాన్ని ప్రారంభించినట్లుగా కనబడుతుంది. అలాంటి అపోహాలు ఒక వర్గంవారిలోనే ఏర్పడినవంటే, ఆలోపం ఎక్కడుందో కాంగ్రెస్ అగ్రనాయకులు పరిశీలించి, వారి అపోహాలు తొలగించవలసివుంది.

అసలు ఏ సమస్యనూ, ఏ వివాదాన్ని వెంటనే పరిష్కరించే అలవాటు కాంగ్రెస్ ప్రభుత్వాలకు లేదు. అందువల్లే ఇలాంటి అనర్థాలు సంభవిస్తుంటాయి. శ్రీమతి ఇందిరాగాంధీ ప్రధానిత్వంలో ఆ లోపం సవరింపబడగలదనే విశ్వాసం మాకున్నది. ప్రతిసమస్య విషయంలో ఆమె చూపుతున్న శ్రద్ధాసక్తులు, ధైర్యసాహసాలు ఇందుకు నిదర్శనం. పంజాబు-హరియానాల నిర్మాణం దానికి ప్రత్యక్షసాక్ష్యం. చండీఘర్ నగర భవిష్యత్తుకు సంబంధించి సత్వర సంఘర్షణ నివారణలో కూడా ఆమెచూపిన నేర్పు మరొకసాధ్యశ్యం. అయితే ఆమెకు కొంత వ్యవధి ఇవ్వడం అవసరం. ఆ వ్యవధి ఎన్నికలైనూత్న ప్రభుత్వాలేర్పడే పర్యంతమైనా వుండాలె. అప్పుడు మైసూరు-మహారాష్ట్ర సమస్యకాదు, అన్ని సమస్యలు న్యాయంగా, సంపూర్ణంగా పరిష్కారం కాగలవని మానమ్మకం. క్రొత్తగావచ్చి, చుట్టుముట్టిన సమస్యలతో సతమతమవుతూన్న శ్రీమతి ఇందిరాగాంధీకి కాస్త వూపిరి సలుపనివ్వడం దేశీయులమైన మన ధర్మమని మనవిచేస్తున్నాము.

—

## హాస్టల్లు : అవినీతి

నెల్లూరుజిల్లా పరిషత్తు ఛేర్మెన్ ఇటీవల రెండుమూడు సభల్లో హాస్టళ్ల విషయం ప్రస్తావించి, సంక్షేమశాఖాధికార్లు దాడిజరిపి వాటిలోని లోపాలను బయటపెడితే, అలాంటి హాస్టళ్లకు అదనపు గ్రాంటులుమంజూరుచేయడం జరిగిందని, ఇది అన్యాయమని ఆరోపించారు. ఇది తీవ్రమైన ఆరోపణ.

ఆమధ్య హాస్టళ్లమీద దాడిజరిగింది. పుస్తకంలోవున్న పిల్లల సంఖ్యకు, వాస్తవంగా హాస్టల్సులోవున్న సంఖ్యకు సంబంధంలేదు. తక్కువమంది పిల్లలుంటే, ఎక్కువమంది వున్నట్లుచూపి, ప్రభుత్వధనం గుటకాయస్వాహా చేయబడుతున్నదని దీనిఅర్థం. ఈ దాడులు రాజకీయమైన కారణాలతో జరిగివుండవచ్చు; ఒకవర్గానికి, ప్రాంతానికి సంబంధించిన వాటిపైనే జరిగివుండివచ్చు; కాని దాడిజరిపింది అనధికార్లేమీకాదు, అధికార్లు. బయటపడిన లోటుపాట్లు కల్పితాలు కావు, వాస్తవాలు. ఆవిషయంలో వివాదానికే ఆస్కారంలేదు. అటువంటప్పుడు ఆ హాస్టళ్లకు ఇస్తున్న గ్రాంటు తెగకోయవలసిందిపోయి, అదనపు గ్రాంటులు ఇవ్వడమనేది అవినీతిని, అక్రమాన్ని ప్రోత్సహించడమే అవుతుంది. ఈఅనుచితపువని ఎవ్వరు చేసినా తప్పే; అందులో, వున్నతస్థాయిలో, పేదలకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు చెప్పుకునే వారి అధ్వర్యంలో జరగడం మరీమరీ తప్పులవుతుంది. సాంఘిక సంక్షేమశాఖ మంత్రిణికి ఇది తెలిసే జరిగిందో, తెలియకుండానే జరిగిందో మాకు తెలియదు. తెలిసి జరిగివుంటేమాత్రం ఇంతకంటే అన్యాయముండదు.

ఇటీవల పట్టుకున్న హాస్టళ్లలోనేకాదు; ఎక్కడ ఏ హాస్టలులో ఇలాంటి అవినీతి, అక్రమాలున్నా బయట పెట్టవలసిందే. వారు ఎవరైనా, ఏవర్గానికి సంబంధించిన వారైనా నిర్మొగమోటంగా చర్యదీసుకోవలసిందే. అన్ని హాస్టళ్లమీద అప్పుడప్పుడు ఈ విధంగా అకస్మాత్తుగా దాడులు జరుగవలసిందే. పేదపిల్లల నోరుకొట్టడము ఎక్కడ జరుగుతున్నా దాన్ని తుదముట్టించవలసిందే. ఇక్కడ వ్యక్తులుకాదు ముఖ్యం; ఆదర్శము. లేకుంటే మన సంక్షేమ కార్యక్రమాలన్నీ అపహాస్యం పాలైపోతాయి.

జిల్లాపరిషత్తు ఛేర్మెన్ చేసిన ఆరోపణను విచారించడము, నిజమైతే కారకులైన వారిపై చర్యదీసుకోవడము అవసరం. ఇంవని పేద హరిజనులకు ప్రాతినిధ్యం వహించే ఆశాఖ మంత్రిణి చేయలేకపోతే, ముఖ్యమంత్రిగారైనా చేయించడం అవసరం.

—

## ఈవారం విశేషాలు

దేశాన్ని కంపరపర్చే సమస్యలు-క్రమంగా ఆకాశాన్నంటిపోతున్న ధరలు, అస్సాం వరదలు, బొంబాయి రైలు ప్రమాదం-యిట్లా ప్రజలు అల్లాడిపోతూవుంటే మన నాయకులు చాలమంది యే అవస్థలో వున్నారంటే-హరియానా, పంజాబ్‌లో రాష్ట్రపతిపాలన ప్రవేశపెట్టాల్నా? మైసూరు-మహారాష్ట్ర సరిహద్దు విషయమేమిటి?-అనే వాటిపై తర్జన భర్జనలు చేసుకుంటూ యెటూ తెల్చుకోలేకుండావున్నారు. చూస్తుంటే జాతీయ, నిజమైన జాతీయస్థాయిని చేరుకొనే నాయకత్వం మనకు యేర్పడుతుందా? లేక మన వారిది కేవలం ప్రాంతీయ, స్థానిక నాయకత్వమేనా? జిల్లాకు పాదుసై, రాష్ట్రానికి దిన్నెయ్, దేశానికి మరుగుజ్జు అయిన నాయకులేనా మనకు? అని అనుకోవల్సి వస్తున్నది, ఆవేదన పడవల్సివస్తున్నది.

' ' '

మన దేశనాయకులు కొందరు దీపం వున్నప్పుడే యిల్లు చక్క పెట్టుకోవాలనే ధోరణిలో వున్నారు. ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తా గారికి 65 వ సంవత్సరం వస్తుందట. అందుకని ఆయన 65 వ జన్మదినోత్సవం చేసుకొంటారట. అందుకని 65 లక్షల రూపాయల నిధిని వసూలుచేసి ఆయనకు కానుకగా యివ్వాలని అక్కడి కొందరు కాంగ్రెస్ గోష్ఠికులు రాష్ట్రంమీద పడ్తున్నారట. గుప్తాగారు అందుకంగీకరించారట. కొందరు దీన్ని వ్యతిరేకించారు. ఈ గొడవ కేంద్రందాకా వెళ్లింది. [దీన్ని ప్రస్తుతం ప్రధానిఇందిరాగారు కామరాజ్‌గారు పరిశీలిస్తున్నారు-అనిఅన్నారు. కామరాజ్‌గారు మాత్రం యేంచేయగలుగుతారు? ఆయన మొన్నటి జన్మదినంనాడు మద్రాసులోనూ యిదే జరిగిందిగదా! చనిపోయిన మహాత్మాగాంధీ, నెహ్రూ, బోసుల పేరుతో నిధులమాట లేదుగాని, యీయనపేరుతో వొక నిధిఅట!

' ' '

ధరలు ఎందుకు, ఎట్లా పెరుగుతున్నవో యెవరికీ అర్థంకాకుండా అగమ్యగోచరంగావుంది. ప్రభుత్వమూ అయోమయావస్థలో పడింది. రూపాయ విలువ తగ్గింపువల్ల భవిష్యత్తులో కలగబోయే మంచియేమిటోగాని, ప్రస్తుతానికి కలిగిన 'చెడ్డ' యేమిటంటే ప్రతివస్తువుధరా పెరిగికూర్చున్నది. ఈధరలపెరుగుదలను అరికట్టడానికి, నిత్యావసర వస్తువుల క్రమపంపిణీకి కేంద్రప్రభుత్వం అతిత్వరలోనే వొక సివిల్ సప్లయి యంత్రాంగాన్ని యేర్పాటు చేయనున్నదట. ఈ సివిల్ సప్లయికారు నూనెలు, పప్పులు, ముతకరకం వస్త్రాలు, సబ్బులు మొదలైన నిత్యావసరంలోని వస్తువుల ధరలను, సరఫరాను పరిశీలిస్తూ తగిన ఆదేశాలనిస్తూవుంటుందట. ఈ కట్టుబాట్లవల్ల ధరలు తగ్గుతాయనేనమ్మకం నిజంగా ప్రభుత్వానికుందా?

' ' '

బ్రహ్మపుత్రవరదల్లో విపరీత నష్టమే సంభవించింది. బ్రహ్మపుత్రనది పొంగినందువల్ల వొక్క కచార్‌జిల్లాలోనే దాదాపు 7 లక్షలమంది నిరాశ్రయులై పలువురు మరణించారని, రవాణా వార్తా సంబంధాలు చాలచోట్ల పూర్తిగా విధ్వంసమైనాయని, సహాయ కార్యక్రమాలకు సైన్యాన్నికూడా రప్పించారనితెలుస్తున్నది.

' ' '

మన ప్రభుత్వానికి చిత్ర విచిత్రమైన 'ఐడియా'లన్నీ వస్తుంటాయి. ప్రభుత్వ ధర్మాసుపత్రుల్లో వైద్యంచేసుకొనేవారిమీద 'ఆరోగ్య సెస్సు' వంటిది విధించాలట. అవుట్‌పేషంట్లమీద 10 పైసలు, ఇన్‌పేషంట్లమీద 25 పైసలు వెయ్యాలట! ఈ మాసాంతంలో బెంగుళూరులో జరిగే కేంద్ర ఆరోగ్యమండలి సమావేశంలో యీ మహా అంశంమీద చర్చించబోతారట. ప్రతివానికి డబ్బులేదు, డబ్బులేదని ప్రతిచిన్న దానిమీద పన్నులు, సెస్సులు విధిస్తామనే దివాలాకోరు మాటలనే దానికంటే వున్నంతలో తగిన సౌకర్యాలు కల్గచేసే ఆలోచనే లేదుగదా! పోనిండి వైద్యంకోసం వెళ్ళినప్పుడల్లా 10 పైసలిస్తాం, యిస్తే సరి అయిన వైద్యసౌకర్యం అందే గ్యారంటీ యిస్తారా? ప్రతివానిదగ్గరా 10 పైసల చొప్పున వసూలుచేసేదానికి రసీదు పుస్తకాలు, గుమాస్తాలు, వాటిని తనిఖీచేసే ఆఫీసర్లు-వీటికెంత అవుతుంది? మొత్తానికి యివి పోగాలపు బుద్ధులా? మొగల్ పాలనలోని 'జుట్టుపన్నులు' వంటివాటికీ దీనికి భేదమేమైనా వుందా?

' ' '

''అంధ్ర పారిశ్రామిక కీర్తి బుద్బుదం... జయంతి ధర్మతేజ''- అని అన్నాడు మొన్నటి వుగాది విరుదావళిలో మన హాలికుడు. ధర్మతేజవంటి వొక్కగానొక్క ఆంధ్రుడు అంతర్జాతీయ పారిశ్రామిక రంగంలో పైకి వస్తున్నాడనుకుంటే అది కాస్త నీట్టిబుడుపునా కూలిపోయినట్లైవుంది. ఆయన స్థాపించి, అనతికాలంలోనే వృద్ధికి తెచ్చి దేశంలోనే అగ్రశేణి షిప్పింగ్‌సంస్థ (నౌకా రవాణా సంస్థ)గా గణుతికెక్కిన జయంతి షిప్పింగ్ కంపెనీని కేంద్ర ప్రభుత్వమే స్వాధీనం చేసుకొని నిర్వహించబోతున్నది. ఈ కంపెనీ వ్యవహారాలను గురించి, దిగజారిపోయిన ఆర్థికస్థితిని గురించి ప్రభుత్వం వొక విచారణ కమిటీని నియమించివున్నది. ఆ కమిటీ నివేదిక తయారుచేసేలోగానే కేంద్ర ప్రభుత్వం యీ నిర్ణయం తీసుకున్నది. అంటే యీ సంస్థ పరిస్థితి మరీ అందోళనగా వుండివుండాలి. ఈ సంస్థతాలూకు కొన్ని రవాణా నౌకలను అమ్మివేసి అప్పులను కట్టివేయాలనే ఆలోచన వుండింది గాని నౌకలనేవి మనకు పొత్తిగాలేనిస్థితిలో యిది అవాంఛనీయమని తలచి యీ నిర్ణయానికి వచ్చినట్లున్నారు. ఏమైతేనేం ప్రభుత్వ అధ్వర్యంలోనైనా దీనిస్థితిని చక్కపర్చి మునుపటిస్థితికి తీసుకొస్తారా?

' ' '

జనసంఘంవారు వచ్చేఎన్నికల్లో 2వేల శాసనసభల స్థానాలకు, 2 వందల పార్లమెంటుస్థానాలకు తమ అభ్యర్థుల్ని నిలబెట్టుకుంటారట. అబ్బా!

—

## లోకసంచారి

★ అమెరికావెళ్లింది వీత్‌కాంగ్ గెరిల్లాల నిర్మూలనంకోసం – జరుగుతున్నది ప్రజాస్వామ్య శక్తులకల్లోలం!

★ రష్యాలో మళ్లీ ఎన్నికలు జరిగాయి!

★ యుగోస్లావియాలో కొత్తపద్ధతి

★ రష్యా ప. యూరప్‌ను జయించలేదు– తూ. యూరప్ పాశ్చాత్యులకుదక్కదు

దక్షిణ వీత్‌నాంలో అగ్గి ఎక్కువవుతున్నది. పోటాపోటీగా క్రయిస్తవులు, బౌద్ధులు విధ్వంసకమైన ఆందోళనకు దిగినారు. ఆత్మహత్యకు పూనుకున్న జనాన్ని ఎవరు కాపాడగలరు? అమెరికావెళ్ళి ఆ బురదలో దిగబడినది. బయటపడేమార్గం కన్పించదు.

వెళ్ళింది కమ్యూనిస్టు వీత్‌కాంగ్ గెరిల్లాదళాల నిర్మూలంకోసం. అనుభవించేది ప్రజాస్వామిక శక్తులలో కల్లోలం.

ఇప్పటికి సగం – ముప్పాతిక ద. వీత్‌నాం వీత్‌కాంగ్ వశమైవున్నది. మిగిలిన భాగంలో ఈ గందరగోళం.

దీని పరిణామం ఏమవుతుందో?

• • •

ఈ లోకంలో విచిత్రవర్తనలకు కొదువా? జూన్ 12 న రష్యాలో 1517 మందిని శాసనమండళ్ళకు ఎన్నుకున్నారు. పోటీలేని ఎన్నికలు. అభ్యర్థి ఏ వోటరుకైనా గిట్టకపోతే, ఆపేరుమీద వోటర్ ఒకగీతపెట్టి ఆక్షేపణ తెల్పవచ్చును. ఇంత మాత్రం అధికారం తప్పకుండా వోటర్లకున్నది. ఈ ఎన్నికలు ప్రజాస్వామికమైనవనీ, ఎన్నికైన అభ్యర్థులు నాలుగేండ్ల వరకూ చెక్కుచెదరక తైశాయించే శాసన మండళ్ళు రెండూ కలిసి 'పార్లమెంట్' అవుతుందనీ అంటారు.

రష్యాలో ఏకపక్ష పరిపాలన (మనకు తప్పుల్యమని సంతానంవంటిపెద్దలు క్రమేపీ భావించడం తటస్థించింది; ఐనా, మన వోటర్ల అధికారాలనేకం; ఇష్టం వచ్చిన ఇతరపార్టీ అభ్యర్థులను ఎన్నుకునే అవకాశం కావలసినంత వున్నది) వున్నందువలన, అక్కడి వోటింగ్, పార్లమెంట్, ఎన్నికలు అన్యంగా వుండటాలవు.

ఓటీ చేయడానికి క్రూషేవ్, మొలటోవ్ వద్దారు. రెండవవారిని మొదటివారు ఏగతికి పంపినారో, మొదటివారిని మూడవవారైన కోసిగిన్ అక్కడకే పంపినారు. అనగా అభిప్రాయ భేదాలను ప్రజలకు స్వేచ్ఛగా ప్రకటించుకునే అవకాశం ఎంతటివారికైనాలేదు. పార్టీలో బలంగలవారిదేరాజ్యం. వారితో ఏకీభవించలేనివారికి స్థానభ్రష్టత్వం తప్పదు. ప్రాణాలు పోవు. పింఛనుమాత్రం జీవనోపాధికై లభిస్తుంది.

ఈ పద్ధతిపోయి, ఎరటి విధానంలోనే పాలించే పక్షం–ప్రతిపక్షంవుంటే తప్పులేదనే అభిప్రాయం క్రమంగా రాక తప్పదు. లేకుంటే కమ్యూనిజం శక్రంగా కొనసాగిపోలేదు.

• • •

రష్యాకంటె 'ఎన్నికల' విషయంలో యుగోస్లావియా మెరుగు. ఆ సీమలో పార్టీ దైవంకాదు. అది టీచర్. పార్టీ వలుకుబడిని పెంచి ప్రజలలో అనేక భాగాలలోనుంచి సభ్యులను విరివిగా చేర్చుకుంటూ, ఆ కలయిక పక్షాన కథ నడిపిస్తారు. ఈ 'సమ్మేళనం' చెప్పినట్లు పార్టీ చేస్తూ వుంటుంది.

పదవులు 'రొటేషన్'లో వుండవలెనని 'సమ్మేళనం' కోరింది. మార్షల్ టిటో శిరసావహించాడు.

పార్టీలోకంటె సమ్మేళనంలో చర్చకు ఎక్కువ స్వేచ్ఛ వుంటుంది. ప్రతినిధులను ఏరడంలో (ఎన్నికలకుపూర్వం) ఎక్కువ అవకాశాలు అనేక మందికి వుంటవి.

పార్టీ మార్గదర్శి. ప్రజలు ఆ విధంగా నడుస్తూ, పార్టీకికూడా సూచనలిస్తూ,

—తరువాత 7 వ పేజీలో


మంచి చదువు కావలెనా! చేరండి! జయం నిశ్చయం!

16 సంవత్సరముల ట్యుటోరియల్ అనుభవముతో

ఉత్తమ శిక్షణ యివ్వగల సంస్థ.

### శ్రీ వాణీ ట్యుటోరియల్ కాలేజి,

(స్థాపితము :: 1950)

51, (మంటపాలు) ఆచారివీధి – నెల్లూరు,

S. S. L. C. (అక్టోబరు–మార్చి), Matric (ఆంధ్ర–వెంకటేశ్వర)

1. అన్ని సబ్జక్టు గ్రూపులకు అత్యుత్తమ శిక్షణ యివ్వబడును.
2. బాలికలకు ప్రత్యేక తరగతులు - లాబొరేటరీ - హాస్టలు వసతులు గలవు.
3. ఇంగ్లీషు - లెక్కలు - సైన్సులకు ప్రత్యేక శ్రద్ధతోకూడిన శిక్షణ.
4. గత అక్టోబరు - యస్. యస్. యల్. సి. ఫలితములు 70%.
5. ఈ మార్చి ఆంధ్ర మెట్రిక్ ఫలితములు 6 గురికి 4 ప్యాస్. వీరిలో 1 ఫస్టుక్లాస్, 1 సెకండ్‌క్లాస్.

అలసింపక చేరండి! తప్పక విజయము పొందగలరు!

మా దీర్ఘ ట్యుటోరియల్ అనుభవమే మీకు హామీ!

D. SREENIVASA RAO, (Principal.)

(Ex-Teacher, Sri R. K. M. High School, MADRAS.)


### గతంలో జరిగిన తప్పుల సవరణే

# రూపాయ విలువ తగ్గింపు

## ఇప్పుడు చూడవలసింది జాగ్రత్తచర్యలపట్ల ప్రభుత్వం శ్రద్ధవహిస్తున్నదా లేదాఅనేదే

చైనావట్ల మన వైఖరి ఏమిటి? ఈ విషయంలో ఇంకా మనదేశంలో విభిన్నమైన ధోరణులు వుండడం విచిత్రంగదా! అధీనులకు, పరాధీనులకు, అన్యతంత్రులకు స్వేచ్ఛ, పలుకుబడిగల మన దేశంలో ఈ వైచిత్ర్యం తప్పదు.

ఐటక్ (AITUC) ద్వారా అధీనులు తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. పరాధీనులు చైనా పక్షాన్ని పూర్తిగా వహించిన సమయంలో వీరు (అధీనులు) చైనా దురాక్రమణను ఖండించారు. ఆతర్వాత మళ్ళీ మెత్తబడినారు. దాని ఫలస్వరూపం ఈ ఐటక్ తీర్మానం. ఇందులో పాక్–భారత సంబంధాలను వృద్ధిచేయడానికి తాష్కెంట్ తారకమంత్రాన్ని వల్లించి వూరుకున్నారు; చైనా విషయంలో ముందడుగువేసి మనం పరిష్కారానికి పోవలెననిఅన్నారు. స్టాలిన్ హిట్లర్‌తో మొదట చేతులు కల్పినా, ఆ తర్వాత మోసం జరిగి రష్యామీద ఆక్రమణ జరిగినపుడు, ఇటువంటి సలహాను స్టాలిన్ బాబుకు ఎవ్వరూ యివ్వలేదే? ఫాసిస్టు హిట్లర్, కమ్యూనిస్టు స్టాలిన్ ఒకర్నొకరు నమ్మలేదు; కాని కారణాంతరాల వలన ఏకమై ఒకర్నొకరు ధ్వంసం చేసుకోవడానికి పొంచి కూర్చున్నారు. ఆ సమయం వచ్చింది. మంటలు రేగినవి. చర్చిల్ సాయంతో స్టాలిన్ హిట్లరీయాన్ని దీకొన్నాడు. మన విషయంవేరు. కలలో నైనా కమ్యూనిస్టు చైనా మనపైకి దూకుతుందని మనం భావించలేము. మనం అంతర్జాతీయాలలో చైనాఅండన వుంటిమి. చైనా ప్రభుత్వాన్ని గుర్తిస్తిమి. రష్యాకంటె చైనా మృదువని నమ్మి, లోకానికి నమ్మబలికితిమి. ఇందుకు బహూకృతిగా మనమీద ఆక్రమణ జరిగింది. అట్టివారితో మనం ముందడుగువేసి పరిష్కారానికి పోవలెనట.

ఈ పోకడకేమి కారణము? రష్యా చైనాతో యింతలో కయ్యానికి కాలుదువ్వదలుచుకోలేదు–చైనా ఎంతనీచంగా తన్ను గూర్చి ప్రచారం చేస్తున్నా! ఆ నీతినే రష్యా అధీనులిక్కడ అవలంబించక తప్పదు.

పాక్‌వారిని రష్యా ఖండించేటప్పుడు వీరూ ఖండించారు. ప్రస్తుతం రష్యా పాక్ సీమను మద్రిక చేయదలచి, తాష్కెంట్ ఒప్పందాన్ని ఉల్లంఘించిన ఆ సీమకు ఇండియాతో సమానంగా ఆయుధాలను సప్లయిచేసే పరప్రసాదాన్ని చూపి, ఇతరత్రా అనేక సందేశాలుపంపి, బుజ్జగించి,దానిని వశపరచుకోదలచినది. అందువలన, ఇక మన రష్యా అధీనులు పాక్ జోలికిపోరు. తాష్కెంట్ తారకమంత్రమని చోదిస్తూ కాలక్షేపం చేస్తారు.

• • •

చైనా విషయంలో మెత్తబడేవారికి మనకు ప్రధానమంత్రి కావలసియుండిన మొరార్జీ దేశాయ్ చక్కని సమాధానమిచ్చారు: "నిజమే. వీలైతే శాంతియుతంగా మనం చైనాతో వచ్చేపేచీలు పరిష్కరించుకోవడమే న్యాయం. కాని స్వేచ్ఛను, ఆత్మగౌరవాన్ని, భూభాగాన్ని, వదులుకుని పరిష్కారం చేసుకోజాలము. చైనా కోరితే శాంతియుతమైన పరిష్కారం చేసుకోవడానికి మనకిష్టమే. అట్టి కోరిక ఎక్కడా కన్పించదు. ఇండియా చైనా మీదకు దూకలేదు. చైనా చేసింది దురాక్రమణ. అందువలన చైనాలో రావలసిందని యిచ్చేసలహా అర్థంలేనిది."

పాక్ విషయమై మొరార్జీ యిట్లనెను: "తాష్కెంట్ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే,

**పాపం... పాపం...**
పికిబ్రహ్మరి

పాకిస్తాన్ నష్టపడుతుంది. పాక్–చైనాలు కలిసి మళ్ళీ మనుపటివలె మోసంచేస్తే, ఈసారి మనుపటికంటె మంచి పాఠాన్ని నేర్చుకోగలవు."

ఇవి దేశాభిమాని పల్కులు. అధీనుల కివేటివాటు.

• • •

పరాధీను లీటీవల ఒక తమాషాచేస్తున్నారు. తాము చైనా మనుష్యులం కామని లోకాన్ని భ్రమింపజేయడానికిగాను చైనాలో దోషంవున్నట్టు తామనుకుంటున్నట్టు ప్రకటనలు సాగింటారు. రాగా, రాగా, "చైనా ఇండియా పైన చేసిన సామ్రాజ్యవాదపు దురాక్రమణ"ను వారు ఖండించినట్లు తెలిసింది. ఈవార్త రాజాజీ చెవిన బడినది.

తక్షణం 'స్వరాజ్య' లో (1966 జూన్ 4) స్వయంగా రాజాజీ వ్రాసే కేర్తికలో ఈవ్యాఖ్య వెల్వడింది: "ఈ లెఫ్ట్-రైట్స్ ఎటువంటి తీర్మానాలైనా చేస్తారు. వానికేమీఅర్థంలేదు. ప్రకటనకూ–చర్యకూ సంబంధం వుంటుందని ఈకమ్యూనిస్టుల విషయంలో మనం భావించలేము."

ఆ కలంతోనే కాంగ్రెస్‌మీదకూడా మాజీ గవర్నర్‌జనరల్ ఒక విసురు విసిరాడు: "పట్టు విడువకపోవడం, పాతపాటే పాడుతూపోవడం, వాస్తవ పరిస్థితులకూ వీటికీ సంబంధం లేకపోవడం– యివి కాంగ్రెస్‌పార్టీ లక్షణాలు."

ఎటుదిరిగి కాంగ్రెసుమీద ఒకదెబ్బ వేస్తేగాని అదార్యవర్యులకు మనశ్శాంతి లేదు!

• • •

ఈ మహాయజ్ఞంలో రాజాజీ కావలసినంతమంది తోడైనారు. సమయానికి రూపాయ విలువను తగ్గిస్తూ ప్రభుత్వం ప్రకటించింది. కోవకాపాలవారంతా ఈ తగ్గింపును ఖండించి, కాంగ్రెస్ ప్రభుత్వపు దివాలాకోరీని గుర్తెరిగి, దానిని దించివేయవలసిందని అంటున్నారు. దించడం తమకు సాధ్యంకాదుగనక దింపమని గట్టి

—తరువాత 12 వ పేజీలో


### Panchayat Samithi: Buchireddypalem

## TENDER NOTICE

Sealed tenders are invited from the Social Welfare Contractors of Nellore District for the supply of first Quality of Rice, Groceries etc. for the Government Girls Hostel Sangam. The tenders should reach the under signed not later than 25th June 1966.

The detailed information regarding the nature, quality and quantity of articles required and the period of supply etc. are furnished below:

Intending tenderers should pay an earnest money deposit of Rs. 100, into Kovur Sub-Treasury to the head of account Buchireddypalem Panchayat Samithi funds and enclose the Chalan to the Tender. The tender should be sent in sealed cover superscribed as "Tender for the supply of Rice, Groceries etc., for the Government Girls Hostel, Sangam The tenderer should specify the rate at which each article will be supplied by the tenderer, it being understood that each article conform to first grade standards and is free from adulteration etc. The rate so tendered will include the cost of transport so concerned.

The tenders will be opened at 5 p. m. on 25th June 1966 by the Block Development Officer, Buchireddypalem. The tenderers my also be present at that time if they so desire. The undersigned reserve the right to reject any tender without assigning reasons what soever.

The sanctioned rate for food charges is Rs. 20-00 per boarder per month. The supplies should be made for months from 1st July 1966 to 15th May 1967.

| | | | |
|---|---|---|---|
| Rice | 438 Grams | Gingilly Oil | 17—05 Grams |
| Toor Dhol | 44 grams | Vegetable | 0—13 Paise. |
| Milk | 0.08 Grams | | per head per day. |

With required amounts of cosignements like Chillies, Tamarind, Onions, Charcoal, Firewood etc.

The successful tenderer should produce solvency certificate to an extent of Rs. 10,000 and should execute an agreement for the supply of food stuffs.

—M. Sankaraiah,
Block Development Officer.

విప్లవవర్గం క్రొత్త నినాదం!

# బ్రహ్మానందరెడ్డి నాయకత్వాన్ని సుస్థిరం చేసుకోవాలె!

## కావలికాల్వ విషయమై రాయబారం:

9 తేది సాయంకాలం కావలిలో, కావలికాల్వ రైతుసభ జరిగింది. ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ తిమ్మారెడ్డి, రోడ్డు రవాణాసంస్థ ఛేర్మెన్ శ్రీ బి. వి. రాజు, నెల్లూరు కాంగ్రెస్ విప్లవనాయకులు శ్రీయుతులు రేబాల దశరథరామరెడ్డి, వేమారెడ్డి వెంకురెడ్డి, బి. సి. కొండయ్య, నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి ప్రభృతులు పాల్గొన్నారు. మంత్రి బెంచురామానాయుడుగారుమాత్రం తన సహజ పద్ధతిలో సభకు హాజరు కాలేకపోయారు.

సాయంకాలం ప్రతినిధులసభ జరిగింది. తిమ్మారెడ్డి, దశరథరామరెడ్డి, కొండయ్యగారలు క్లుప్తంగా ఉపన్యసించారు. 26 తేది ముఖ్యమంత్రి వద్దకు రాయబారం పోవుటకు 20 మంది రైతులతో ఒక ప్రతినిధివర్గం ఎన్నుకోబడింది. ప్రతినిధుల సమావేశానంతరం ప్రక్కన్నే బహిరంగసభ జరిగింది.

కావలికాల్వకు పట్టిన దుర్గతినిగూర్చి తీవ్రమైన విమర్శలతో ఉపన్యాసాలు సాగాయి. స్థానిక కాంగ్రెస్‌వాది డాక్టరు కనుమళ్ళ సుబ్బరామయ్యగారిలా అన్నారు- "కావలికాల్వ ప్రణాళికలో చేర్చబడలేదని, చేర్చుటకు ప్రయత్నిస్తానని మంత్రిగారంటారు. చేర్చబడిందని ప్రభుత్వ కార్యదర్శి వ్రాస్తారు. ఎవరిమాట నమ్మడం? కావలికాల్వ కథకు రాజకీయాలకాల్వ అయిపోయింది. పునాదిరాయివేస్తే దాన్ని సమాధిరాయిఅన్నారు. అది నిజంగా సమాధిరాయై కూర్చున్నది. ఇప్పుడైనా ఆ సమాధిరాయిని పునాదిరాయి చేయండి" అన్నాడు. వారిమాట

—కొరవ 10 వ పేజీలో

# నాగార్జునసాగర్ క్రింద ఒంగోలుతాలూకాలో పారుదల వివరం

నాగార్జునసాగర్ మొదటిదశలో కుడికాల్వక్రింద ఒంగోలుతాలూకాలో పారుదలవసతి పొందగల ఎకరాలసంఖ్య గ్రామాలవారీగా దిగువ యిస్తున్నాము. ఒంగోలున్యాయవాది శ్రీ సి. నరసింహరావుగారు కేంద్ర ఇరిగేషన్ శాఖకు వ్రాయగా, వారిచ్చిన అధికారసమాధానమే ఇది. ఈ గ్రామాలన్నీ ముసినదికి తూర్పునవున్నవి.

దీన్నిబట్టి ఒంగోలు తాలూకాలో ప్రస్తుతంవున్న మాగాణికాక, నాగార్జునసాగర్‌వల్ల 25,000 మెట్టకూడా మాగాణికాగలదని విదితమవుతుంది. చిల్లర సెంట్లు తీసివేసి, ఎకరాల సంఖ్యమాత్రమే యిస్తున్నాము.

### పారుదల వివరం

| గ్రామం పేరు | పారుదల కాగల మాగాణి | పారుదల కాగల మెట్ట | మొత్తం |
|---|---|---|---|
| చక్రాయపాలెం | 205 | 415 | 621 |
| జంగమేశ్వరపురం | – | 175 | 175 |
| వలపర్ల | 406 | 274 | 680 |
| ధర్మవరం | 335 | 1191 | 1526 |
| కలవకూరు | 1162 | 2050 | 3212 |
| బొమ్మనంపాడు | 456 | 565 | 1021 |
| గోపాలపురం | – | 189 | 189 |
| రామకూరు | – | 851 | 851 |
| బొల్లావల్లి | 480 | 1430 | 1910 |
| బైటమంజులూరు | 431 | 506 | 938 |
| కొండమంజులూరు | 878 | 2596 | 3474 |
| ముప్పవరం | 153 | 856 | 1009 |
| రామనాథవరం | 427 | 115 | 542 |
| అద్దంకి | 3324 | 6954 | 10278 |
| కళ్యాపురం | 316 | 100 | 416 |
| మణికేశ్వరం | 394 | 546 | 940 |
| అన్నవరం | 810 | – | 810 |
| కోటపాడు | 493 | 1043 | 1536 |
| జనకవరం, వంగులూరు | 1081 | 1946 | 3027 |
| చందలూరు | 1116 | 1447 | 2563 |
| యాదవాడ | 138 | 1137 | 1275 |
| పావులూరు | 1159 | 1482 | 2641 |
| లక్కవరం | 278 | 450 | 283 |
| గోనిసెపూడి | 331 | 661 | 992 |
| భీమవరం | 470 | 941 | 1411 |
| మద్దిరాలముప్పాళ్ల | 98 | 196 | 294 |
| దుద్దుకూరు | 281 | 563 | 844 |
| కొణికి | 641 | 1281 | 1922 |
| గంగవరం | 282 | 564 | 846 |
| చందలూరు | 2071 | 4141 | 6212 |
| నూజెళ్ళపల్లి | 348 | 697 | 1045 |
| ధేనువకొండ | 808 | – | 808 |
| రామాయపాలెం | 3091 | 569 | 3660 |
| మనుకుపాడు | 487 | – | 487 |
| అనమనమూరు | 94 | – | 94 |
| కొటికలపూడి | 1568 | – | 1568 |
| పెదయుయ్యాలవాడ | 391 | 518 | 909 |

—కొరవ 8 వ పేజీలో


### అమలాపురం ప్రి॥ ము॥ మేజస్ట్రేటు కోర్టులో

E. P. No. 58 of 1966. E. P. No. 212 of 1965.

O. S. No. 66 of 1965,

నడింపల్లి సత్తిరాజుగారు — —వాది.

కుచ్చర్లపాటి సత్యనారాయణరాజుగారు వగైరా —ప్రతివాద్లు.

పై నెంబరు డిక్రీబాకీకిగాను ప్రతివాదులు తాలూకు యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి పై కోర్టువారి యెదుట 27-6-66 తేది వుదయం 10 గంటల లగాయతు వేలము కాబడును. గాన పాడుకోదలచినవారు వచ్చి పాడుకోవచ్చును.

——— షెడ్యూలు ———

ముమ్మిడివరం సబు రిజిస్ట్రారులో చేరిన కేశనకుర్రు గ్రామము తాలూకు:-

I కొత్త సెటిల్‌మెంటు ప్రకారము:-

(1) జిరాయితీమెరక పల్లం రివిజను సర్వే నెం. 326/1 రు పూరా య 5-56 ట్లు

(2) డిటో డిటో సర్వేనెం. 382/4 రు పూరా య 1-25 ట్లు

(3) డిటో డిటో సర్వేనెం. 380/4 రు పూరా య 2-36 సెంట్లులో పడమర య 0-57 ట్లుకు హద్దులు:- [తూ] పై 1-వ ప్రతి [ద] ఈ దిగువ 5-వ ప్రతి [ప] బయ్యి సూర్యవెంకటరవణమ్మగారి భూమి [వు] ముదుగు కాల్వ. యీ హద్దులమధ్య య 0-57 సెంట్లు భూమిన్నీ, నానాఫల వృక్షములున్నూ.

(4) డిటో డిటో సర్వేనెం. 381/1 రు పూరా య 5-06 సెంట్లులో పడమర య 0-32 ట్లుకు హద్దులు:- [తూ] 1-వ ప్రతి మాన్యం [ద] పై 2-వ ప్రతి [ప] బయ్యి సూర్యవెంకటరవణమ్మగారి భూమి [వు] యీ దిగువ 5-వ ప్రతి. ఈ హద్దులమధ్య య 0-32 సెంట్లు భూమిన్నీ. నానాఫలవృక్షములున్నూ.

(5) జిరాయితీ మెరక పల్లం రివిజను సర్వే నెం. 381/2 రు పూరా య 2-16 సెంట్లులో పడమర య 1-63 ట్లుకు హద్దులు:- [తూ] పై 1-వ ప్రతి [ద] పై 4-వ ప్రతి [ప] బయ్యి సూర్యవెంకటరవణమ్మగారి భూమి [వు] పై 3-వ ప్రతి. ఈ హద్దులమధ్య య 1-63 ట్లు భూమిన్నీ, నానాఫల వృక్షములున్నూ. పెరశి:- 5 ప్రతులు తాలూకు య 6-33 ట్లు భూమిన్నీ, నానాఫలవృక్షములన్ను 2-1-1965 తేదిన రేపర్ల చెంచురత్నంగారిపేర ప్రతివాదులు వ్రాయించి యిచ్చిన అస్వాధీనపు తనఖా దస్తావేజు బాకీ రమారమి రూ. 7100/- లకు లోబడినిన్ని.

II(6) జిరాయితీ పాటిపేరుతో రివిజను సర్వే నెం. 395/4 రు పూరా య 4-18 సెంట్లులో పడమర య 0-67 ట్లుకు హద్దులు:- [తూ] దిలువూరి వెంకటనరసింహరాజుగారి భూమి [ద] 1-వ ప్రతివాది బోడెమ్మ తాలూకు భూమి [ప] ప్రతివాదులు తాలూకున్నూ, కుచ్చర్లపాటి రాజంరాజుగారు వగైరాల భూమి [వు] కుచ్చర్లపాటి సుందరరామరాజుగారి భూమి.

(7) డిటో డిటో య 0-23 ట్లుకు హద్దులు:- [తూ] దిలువూరి వెంకటనరసింహరాజు భూమి [ద] పై 4-వ ప్రతి [ప] కుచ్చర్లపాటి సుందరరామరాజు భూమి [వు] మురుగు కాల్వ.

(8) డిటో డిటో సర్వే నెం. 409/13 రు పూరా, య 0-63 సెంట్లులో య 0-16 ట్లుకు హద్దులు:- [తూ] కుచ్చర్లపాటి సుందరరామరాజుభూమి [ద] పిన్నంరాజు నారాయణరాజుగారు [ప] కన్నంరాజు వెంకట్రాజు - సరిపెళ్ళ వెంకట్రాజుగారల భూమి [వు] కుచ్చర్లపాటి రాజంరాజుగారి భూమి. యీ భూమిన్నీ, నానాఫలవృక్షములున్ను వేలం కాబడును.

—కూచిమంచి ప్రకాశం - వాది అడ్వకేటు.




ఒంగోలుసమీపంలో కీ. శే. దాసరి నారాయణరావు శిలావిగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా తీయబడినచిత్రం – ఎడమనుండి వరుసగా: మంత్రి శివరామకృష్ణరావు (అడ్వొకేటు), దాసరి రామకోటీశ్వరరావు, తాతా కన్నయ్య, దక్షిణామూర్తి, శృంగారపు సీతయ్యనాయుడు, శాసనసభ్యులు డాక్టరు బి. వి. ఎల్. నారాయణ; కుడివైపున రామసింగు, డాక్టరు బి. కృపారావు, షేక్ ఎ. మొహియుద్దీన్.

## జనవాణి

### నెల్లూరుజిల్లాలో బలి అయిపోతూవున్న ప్రజాస్వామ్యం

#### లోకల్ లైబ్రరీ అథారిటీ – వి. ఆర్. కాలేజి

నెల్లూరుజిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీకి నూతన సభ్యుల ఎన్నిక జరుగకముందే అధ్యక్షుని ఎన్నిక జరిపించారు. పాత సభ్యులచే "ఎన్నుకోబడిన" అధ్యక్షుడు పాతసభ్యుల పదవీకాల పరిమితి అయిపోయిన తర్వాతకూడా కొనసాగవల్సిందేనా? కొత్తసభ్యులకు కొత్తఅధ్యక్షుని ఎన్నుకొనేఅవకాశంఅంటూలేదా? జిల్లాలో యిటీవల జరిగిన లోకల్ లైబ్రరీ అథారిటీ ఎన్నికలు పెద్ద సంచలనాన్ని కల్గించినాయి. ప్రతితాలూకాలోను యిరుపక్షాలవారు హోరాహోరీగా పోటీలుపెట్టి పోరాడారు. ప్రతితాలూకాలోను ప్రతినిధిఎన్నిక వారి ప్రతిష్ఠాకరమైన విషయంగా యిరువర్గాలు భావించారు.

ఇదంతాదేనికి? మెజారిటీ సభ్యుల్ని గెలిపించుకున్న పక్షంవారు ప్రతిపక్షంలో కూర్చోవల్సిందేనా? ప్రజాస్వామ్యం యిట్లనేనా వుండాల్సింది? ముందు అధ్యక్షుని 'ఎన్నిక' జరిపి తర్వాత సభ్యుల ఎన్నిక జరపడం ప్రజాస్వామ్యంలో ఎక్కడైనా జరిగిందా? నెల్లూరు జిల్లాలో మాత్రం యిట్లాంటి విచిత్రమైనస్థితి దాపురించింది. ఇట్లాంటి పరిస్థితి మరే జిల్లాలోను బహుశా వుండదేమో. ఇట్లాంటి ఆచారం ప్రోత్సహించ తగిందేనా? ప్రభుత్వం వెంటనే కొత్త అధ్యక్షుని ఎన్నుకొనే అవకాశం కొత్త సభ్యులకు కల్పించడం న్యాయం కాదా? చట్టసమ్మతం కాదా? ఇదొక 'సవాల్'గా స్వీకరించి లోకల్ లైబ్రరీ అథారిటీ అధ్యక్షుడు రాజీనామాచేసి కొత్త అధ్యక్షుని ఎన్నికకు అవకాశం కల్పిస్తారా? లేక కేవలం అధికార కాంక్షతో ప్రజాస్వామ్యాన్ని నిలువునా బలిచేస్తారా?

ఇక నెల్లూరు వి. ఆర్. కాలేజి కమిటీ విషయంకూడా దాదాపు యిదే ధోరణిలో వుంది. కాలేజి కమిటీ కాలపరిమితి పూర్తిఅయిపోయి రెండు సంవత్సరాలు గడిచాయి. కాని మరలా ఎన్నికలు జరపకుండానే పాతసభ్యులే కొనసాగుతున్నారు. పాత విద్యార్థులు ఎంతోమంది తక్షణం ఓటర్లలిస్టులో చేరాలని తహతహ లాడుతున్నారు. కాని వోటర్లలిస్టులో చేరాలంటే నిబంధనలు యేమైనావున్నవా? నిర్ణీత ఫారాలేమైనా వున్నవా? రుసుం ఎంత చెల్లించాలి? ఒక పాతవిద్యార్థి కళాశాల కార్యాలయానికివెళ్లి ఎంత అర్థించినా ఓటర్లలిస్టులో చేరేదానికి నిర్ణయించబడిన ఫారాలు యిచ్చేవారే కన్పించలేదు; సంతృప్తికరమైన సమాధానమూ అందలేదు. ఇవన్నీ కోర్టుందాకావెళ్ళి తేల్చుకోవల్సిందేనా? లేక ప్రజాస్వామ్యంపట్ల గౌరవాన్ని పాటించి, నిబంధనలకు మర్యాద యిచ్చి, నియమావళిని అనుసరించి న్యాయసమ్మతంగా నడచుకొంటారా? లేక ప్రజాస్వామ్యంగొంతు పిసికేసి గద్దె నంటిపెట్టుకొనే కూర్చుంటారా?

కోట —నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి

#### టీచర్లు - బాధలు

నెల్లూరు జి. ప. సెకండరీ పాఠశాలల్లో అన్‌క్వాలిఫైడు తెలుగుపండితులు, ఫిజికల్

—కొరవ 8 వ పేజీలో

## పంచాంగం

జూన్ 19 తేది మొదలు జులై 18 తేదీ వరకు ఆషాఢమాసము.

### వృష్ట్యర్ఘ రిష్టమ్

మేఘచలనం అచ్చటచ్చట సామాన్య వృష్టి, శుద్ధపూర్ణిమ మొదలు అమావాస్యలోగా సువృష్టి కలుగును. ఆహార పరికరాదులు ధరలధికం, ధనికులకుబాధ, పాలకులకుభీతి వ్యాధిరోరాగ్ని భయనష్టములు కలుగును.

### గురుమౌఢ్యము

జూన్ 21 తేది మొదలు జులై 19 తేది వరకు పడమరదిశ గురు అస్తమయము, మౌఢ్యము ఇందు శ్రేయస్కర కార్యాదులు చేయరాదు.

### జూన్‌నెల తిథులు

| | | |
|---|---|---|
| 18 శని | అమావాస్య | రా. 1-28 గం.వ. |
| 19 ఆది | ఆషాఢ శుద్ధ పాడ్యమి | రా. 12-19 గం.వ. |
| 20 సోమ | విదియ | రా. 10-36 గం.వ. |
| 21 మంగళ | తదియ | రా. 8-41 గం.వ. |
| 22 బుధ | చవితి | సా. 6-20 గం.వ. |
| 23 గురు | పంచమి | మ. 3.49 గం.వ. |
| 24 శుక్ర | షష్టి | మ. 1-11 గం.వ. |

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.




## ⊕ గూడూరు సబ్ కలెక్టరుగారి ధోరణి: గ్రామాధికారుల తీవ్ర ఆందోళన
## ⊕ వరికుంటపాడు ఆస్పత్రి దుస్థితి
## ⊕ కోటసమితి చిత్రమైన పరిణామాలు
## ⊕ స్వతంత్రపార్టీ రాజకీయ పాఠశాల
## ⊕ రాజకీయాలకు గురిఅవుతున్న కనిగిరి గుంటుపల్లిచెరువు
## ⊕ విడవలూరు విద్యార్థి వుత్సవాలు

గూడూరు సబ్ కలెక్టరుగారు అనధికారులతో ప్రవర్తించే తీరుపట్ల తీవ్రమైన అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నట్లున్నారు ఆ తాలూకా గ్రామాధికారులు. మొదట వెంకటగిరితాలూకా జమాబందిలో యిది బాగా వ్యక్తమై; ముఖ్యమంత్రి, రాష్ట్రఅధికారులకు బహిరంగనివేదికలు పంపుకొనేదాకా వెళ్లింది. ఆ తర్వాత గూడూరు తాలూకా గ్రామోద్యోగులుకూడా వెంకటగిరి గ్రామాధికారులపట్ల సబ్ కలెక్టరు చూపినవైఖరికి నిరసనగా మొన్న 14 తేదిన గూడూరులో సబ్ కలెక్టరు జరిపిన జమాబందికి యెవరూ హాజరుకాకుండా వుండాలని ఏకగ్రీవంగా తీర్మానంచేసుకొనేదాక పరిస్థితి విషమించింది. ఈరకంగా గూడూరు సబ్ కలెక్టరు-గ్రామాధికార్లమధ్య పరిస్థితి పచ్చగడ్డివేస్తే భగ్గుమంటున్నట్లుగా వుంది.

గూడూరు సబ్ కలెక్టరుపై వెంకటగిరి తాలూకా గ్రామాధికార్లు ముఖ్యమంత్రికి పెట్టుకున్న నివేదికలో యీక్రింది ఆరోపణలు చేసినట్లున్నది. గతమాసం 25 తేదినుండి ఈనెల 9 తేదివరకు గూడూరు

—తరువాయి 12 వ పేజీలో

### జిల్లాపరిషత్ గొడవలు

# పాఠశాలలు ఎక్కడపెట్టాలి?

## మూడవ స్థాయీ సంఘంలో తీవ్ర తర్జన భర్జనల తర్వాత ఛైర్మెన్ వర్గమే విజయంపొందింది

15-6-66 తేది నెల్లూరు జిల్లాపరిషత్తు మూడవ స్థాయీసంఘ సమావేశము జరిగినది. కొత్త హైస్కూల్లు మంజూరుచేసే సమావేశము కాబట్టి ముందుగానే యిరువర్గాల సభ్యులను జాగ్రత్త పరచుకొనడము జరిగినది. శ్రీ ఆనం సంజీవరెడ్డిగారు హైదరాబాదునుండి శరవేగముతో నెల్లూరు చేరడము జరిగినది. పొదిలకూరు సమితిలోని కనువర్తి హరిజన కోఆప్టెడ్ సభ్యుడైన తిరుపతయ్యను సంజీవరెడ్డిగారు తనతో తెచ్చుకొని ఓటు చేయించుకొనగలిగారు. ఎ. బి. ఎం. బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని మిస్. సాలమన్ గైర్‌హాజరు అయినది. జిల్లా కలెక్టరు హాజరు కానందున జిల్లాపరిషత్తు అధ్యక్షుడు ఎల్. చంద్రశేఖరరెడ్డిగారు కమిటీసమావేశానికి అధ్యక్షతవహించారు. కమిటీ సమావేశములో ఘాటుఘాటుగా వేడివేడిగా చర్చలు జరిగి చంద్రశేఖరరెడ్డి వర్గం విజయం పొందింది. ఓటింగు జరిగిన సందర్భాలలో చెరినాలుగు ఓట్లు వచ్చి, ఛేర్మన్‌గారి కాస్టింగ్ ఓటుతో ఛేర్మన్‌పార్టీ వారి తీర్మానాలు గెలిచాయి. ఛేర్మెన్‌వర్గం పక్షంగా తీర్మానాలను కోటసమితి అధ్యక్షుడు నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి ప్రతిపాదించగా, శాసనపరిషత్తు సభ్యుడు ఎస్. వి. కృష్ణారెడ్డిగారు బలపరచారు. ఆనంవారి వర్గం తరఫున శ్రీ ఆనం సంజీవరెడ్డిగారు తీర్మానాలు ప్రతిపాదించగా, పులి వెంకటరెడ్డిగారు బలపరచారు. శ్రీ సింగరాజు రామకృష్ణయ్య (ఎం. ఎల్. సి.) గారు చంద్రశేఖరరెడ్డి వర్గానికి ఓటుచేయడము గమనార్హం.

చంద్రశేఖరరెడ్డి వర్గానికి ఓటుచేసినవారు: 1. నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి, 2. సింగరాజు రామకృష్ణయ్య, 3. సిద్దారెడ్డి వెంకటకృష్ణారెడ్డి, 4. నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, 5. ఛేర్మెన్ కాస్టింగ్‌ఓటు.

ఆనంవారి వర్గానికి ఓటుచేసినవారు: 1. ఆనం సంజీవరెడ్డి, 2. పులి వెంకటరెడ్డి, 3. వెండిదండి పిచ్చిరెడ్డి, 4. తిరుపతయ్య.

ప్రభుత్వమువారు యీ జిల్లాకు యిచ్చిన ఒక్క పూర్తి హైస్కూలు బుచ్చిరెడ్డిపాళెం సమితిలోని ఇస్కపల్లిలో పెట్టాలని ఛేర్మెన్‌వర్గం, మాచవరంలో పెట్టాలని ఆనంవర్గం పోట్లాడారు, తర్జన భర్జనలు చేసుకున్నారు; ఓటింగులో ఇస్కపల్లే గెలిచింది.

ప్రాథమికోన్నత పాఠశాలలున్న గ్రామాలలో మూడుచోట్ల హైస్కూల్లు యీ జిల్లాకు ప్రభుత్వము కేటాయించింది. ఛేర్మెన్‌వర్గం చందలూరు, మొగళ్ళూరు, కనువర్తిపాడు గ్రామాలలో పెట్టాలని; ఆనంవర్గం మొగళ్ళూరు, కొట్ల గూడూరు, కొనసూరు రాజుపాళెం గ్రామాలలో పెట్టాలని పోట్లాడారు. ఇరుపక్షాలు మొగళ్ళూరు కోరాయి కాబట్టి అది ఆమోదింపబడి మిగిలిన రెండింటికి ఓటింగ్ జరిగింది. ఓటింగ్‌లో ఛేర్మెన్‌పక్షం ప్రతిపాదించిన చందలూరు, కనువర్తిపాడు గెలిచాయి.

ప్రభుత్వము ఈ జిల్లాకు మిడిల్‌స్కూల్సు వున్నచోట్లలో పదకొండు హైస్కూళ్ళు మంజూరుచేసింది. ఈ క్రింది పదకొండుచోట్ల హైస్కూళ్ళు మంజూరు చేయాలని ఛేర్మెన్‌వర్గం ప్రతిపాదించింది. (1) చిన్న చెరుకూరు (2) పెద్దచెర్లోపల్లి (3) పొన్నలూరు (4) జలదంకి (5) చింతవరం (6) వరగలి (7) వెంకటగిరి (8) దాచూరు

—తరువాయి 12 వ పేజీలో




## ★ ఒక సముద్దారుగారికి వెయ్యిన్నూటపదహార్లు సంభావన ★★ మన అధికారులటూర్లు— చిన్న వుద్యోగస్తుల యిక్కట్లు

అవగనగా వొకసమితి— ఆ సమితి నెల్లూరుకు పడమరగా 30మైళ్ళ దూరంలో వుంది. దాని సముద్దారు—అంటే తెల్పుగదా, సమితిఅధ్యక్షులుఅన్నమాట, కావల్సివుంటే శబ్దరత్నాకరం చూడండి – మంచివాడే. ఒక లక్షాధికారి. ఈ పంచాయతీ రాజ్యం వచ్చిన తర్వాత గ్రామాల్లో మోతుబరి రైతు ప్రముఖులంతా ఖద్దరు వస్త్రధారులై గ్రామసీమలకు నాయకులై పంచాయతీరాజ్య సామంతరాజులై పోతున్నారు గనుక నేటి పంచాయతీ సమితులకు ఆయా ప్రాంతాల్లోని మోతుబరి రైతుబిడ్డలంతా అధ్యక్షులుగా వస్తున్నారంటే ఆశ్చర్యపడాల్సిందేముంది? ఇది మనం చూస్తున్న సత్యమేగదా! అట్లనే ఆ సముద్దారు లక్షాధికారి. కేవలం లక్షాధికారి గాబట్టే సముద్దారు అయ్యాడు.

ఆయన లక్షాధికారబిడ్డగనుక ఆయనకు యింతకు మునుపుదాక సమితి ఖజానా నుండి బత్తాలు పుచ్చుకునే సలీసురకం అలవాటులేదు. ఇట్లాంటి దిల్దారరకం ప్రతిఫలాలు ఆశించకుండానే ప్రజాసేవచేసే రకమన్నమాట! ఈమధ్య ఎందుకో గవర్నమెంటు నిబంధనల ప్రకారం తనటూర్లకు—అంటే విహారాలు వగైరాలకు న్యాయంగా రావల్సిన బత్తా మొత్తాలు పుచ్చుకోకుండావుంటే బాగుండదేమోనని బుర్రలోకి వో ఆడియావచ్చింది. సముద్దారుగారికి ఐడియా రావాలేగాని దాన్ని అమలువర్చే సమితి తాబేదారులు బోలెడంతమంది వుంటారుగదా!

వెంటనే బి. డి. ఓ. గారికి యిది మంచి ఛాన్సుగా నచ్చింది. ఎందువల్లనంటే సముద్దారుగారిచేత స్వయంగా కొన్ని అవకతవకలు చేయిస్తే వాట్ని అడ్డంపెట్టుకుని తానుఏవని చేసుకోడానికి అడ్డుపడేవారెవరూవుండరుకదా అని అనుకొన్నాడేమొ. ఇంకేముంది? పాతసెలలకంతాపడావుడిగా బత్తా బిల్లులు వ్రాయించి, హోల్‌మొత్తానికి బిల్లు వేయించి షుమారు రు. 1116 లు, అక్షరాలా వెయ్యిన్నూటపదహార్లు, సముద్దారుగారికియిచ్చి సంతకాలు తీయించుకొన్నారట. ఈ సంఘటనజరిగి షుమారు రెణ్ణెల్లుకూడా అయినట్లులేదు.

ఆ సముద్దారుగారు ముందే చెప్పానుగా లక్షాధికారి గనుక బత్తాలకింద పదులు, పందలు తీసుకోవడం నామోషీగాభావించి యిట్లా మొత్తంగా వొకే దఫాగా పొద్దుగా తీసుకోవడం బాగుంటుందని అనుకొని వుండవచ్చు. అయితే ఆ తీసుకున్నవెంటనే అందులో కొన్ని తిరకాసులున్నట్లు స్ఫురించింది. పాపం, వ్రాసిన బిల్లుల్లో ఫిబ్రవరికి 30 రోజులులాంటి అవకతవకలు, జి. ప. సమావేశాలకు హాజరైన రోజులకుకూడా సమితిలో సంచారం చేసినట్లు బత్తాలు వ్రాసుకున్నామనితెల్సి కారెత్తిపోయారు. అమీదట అదరాబదరాగా నెల్లూరుజి.ప.కు వేగులనుబంపి, అక్కడి మీటింగులకు హాజరైన తేదీలు వగైరాలు తెలుసుకొని గుట్టుగా సరిదిద్దిస్తే, యీ సర్ద్రిసిన బిల్లులకు, ముందు తీసుకున్నడబ్బుకు సరిపోలేదు. ఎట్లనో గుట్టు చప్పుడుగా సర్దివ్రాయించి మాఫీ చేసుకున్నారట! ఇదీ అసలు కథ! ఈ కథవెనక గాథ! ఈకథ దాచి చెప్పేసిరి మీకు తెల్సుగనుక ప్రత్యేకంగా నేను చెప్పాల్సిన అవసరం ఏముంది?

—తరువాయి 11 వ పేజీలో

### ఒంగోలు

★ కోర్టుకుఎక్కిన ఒంగోలు కాలేజి విషయం

★ అమ్మనబ్రోలు 'లూప్' క్యాంపు

★ రూపాయవిలువ తగ్గింపు: ధరలు పెరుగుదల

★ అందరూ వుత్తీర్ణులైన పాఠశాల

ఒంగోలు సి. ఎస్. ఆర్. కాలేజి తెలుగుశాఖ ప్రధానోపాధ్యాయులు శ్రీ ధారా రామనాథశాస్త్రిగారిని ప్రధానోపాధ్యాయ పదవినుండి తొలగించి, వారి స్థానంలో శ్రీ ఎం. వి. ఎస్. శర్మగారిని నియమిస్తూ ఒంగోలు కాలేజి కమిటీవారు గతనెల 8 తేది చేసినతీర్మానం చెల్లనేరదని శ్రీ రామనాథశాస్త్రిగారు హైకోర్టులో రిట్‌పిటిషన్ దాఖలుచేయగా వెకేషన్ జడ్జిగారు రెస్పాండెంట్లు అయిన కాలేజి కమిటీ కార్యదర్శి శ్రీ వి. రాఘవచార్యగారికి, ప్రిన్సిపాల్ పున్నయ్యగారికి, శ్రీ శర్మగారికి నోటీసు ఇవ్వవల్సిందిగా ఆర్డరువేశారట. 'స్టే' పిటిషన్ అంగీకరించలేదని తెలుస్తున్నది.

—తరువాయి 11 వ పేజీలో


పొదలకూరు పంచాయతి సమితి

టెండరు నోటీసు

ఈ దిగువ పేర్కొనిన ప్రకారము పొదలకూరు పంచాయతి సమితిలో ఉన్న సోషల్‌వెల్ఫేరు ప్రభుత్వహాస్టళ్ళలోని విద్యార్థులకు బియ్యము తదితర ఆహారవస్తువులు సరఫరా చేయుటకు సీలువేసిన టెండర్లు 25-6-66 తేది సాయంత్రం 4-00 గంటల వరకు పొదలకూరు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరువారిచే కోరబడుచున్నవి. ఒక్కొక్క హాస్టలుకు ప్రత్యేకముగా ఒక్కొక్క టెండరు దాఖలు చేయవలెను.

హాస్టళ్ళ వివరములు:-

| హాస్టళ్ళపేర్లు:- | విద్యార్థులసంఖ్య:- |
|---|---|
| సోషల్ వెల్ఫేరు గవర్నమెంటు బాలురహాస్టలు - కొరిమెర్ల | 75 |
| సోషల్ వెల్ఫేరు గవర్నమెంటు బాలికలహాస్టలు - కొరిమెర్ల | 35 |
| సోషల్ వెల్ఫేరు గవర్నమెంటు బాలురహాస్టలు - పొదలకూరు | 50 |
| సోషల్ వెల్ఫేరు గవర్నమెంటు బాలికలహాస్టలు - మహమ్మదాపురం | 45 |

ఒక విద్యార్థికి ఒకరోజునకు సరఫరా చేయవలసిన వస్తువులు:-

| | | | |
|---|---|---|---|
| (1) | బియ్యము | — | 438 గ్రాములు. |
| (2) | కందిపప్పు | — | 44 గ్రాములు. |
| (3) | నువ్వులనూనె | — | 17.5 గ్రాములు. |
| (4) | పాలు | — | 8.8 గ్రాములు. |
| (5) | కూరగాయలు | | విద్యార్థి 1-కి రూ. 0-03 పైసలు. |

పై సరకులకు కావలసిన మిగిలిన వస్తువులు అనగా మిరపకాయలు, ఉప్పు, చింతపండు, దనియాలు, ఆవాలు, కట్టెలు వగైరాలతో సహా అన్ని వస్తువులు మొదటి తరగతికే చెందినవిగా యుండవలయును.

సరఫరా చేయవలసిన కాలము:- 10½ మాసములు. అనగా 1-7-1966 తేది నుండి 15-5-1967 తేది వరకు.

చెల్లించవలసిన డిపాజిటు:- ఒక్కొక్క హాస్టలుకు ప్రత్యేకంగా రూ. 100/- ప్రభుత్వంవారు ఒక్కొక విద్యార్థికి నిర్ణయించిన బోర్డింగుగ్రాంటురేటు రు. 20/-

టెండరు ఫారములు, తదితర వివరములు పొదలకూరు పంచాయతీ సమితి కార్యాలయమునుండి పొందవచ్చును. టెండర్లు 25-6-1966 తేది సాయంత్రం 6 గంటకు బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసరువారిచే తెరువబడును.

డిపాజిటుసొమ్ము గవర్నమెంటు ట్రెజరిలో పొదలకూరు పంచాయతి సమితి నిధికి చెల్లించి సదరు చలానాను టెండరుతో జతపరచి దాఖలుచేయవలెను. ఎన్నికైన టెండరుదారుడు రు. 10,000/- లకు సాల్వెన్సి సర్టిఫికేటు దాఖలుచేసి ఆహారవస్తువులు సరఫరాచేయుటకు అగ్రిమెంటు చేయవలెను.

టెండరును కారణము తెలుపకయే నిరాకరించుటకు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారికి సర్వహక్కులు వున్నవి.

—ఎ. సుబ్రహ్మణ్యం, బి. ఏ.,
బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు - పొదలకూరు.

# నెల్లూరు ముచ్చట్లు

విమర్శచుడు

## "నేను ఎటూకాదు"

గత శుక్రవారంనాడు శ్రీ వి. వి. రాజు నెల్లూరువచ్చినసందర్భంలో జిల్లాకాంగ్రెస్ పార్టీసభలో శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు మాట్లాడుతూ— నేను అటు రాష్ట్రస్థాయిలో గాని, ఇటు జిల్లా స్థాయిలోకాని ఏవర్గానికి చెందినవాణ్ణికాదు. ఈవయస్సులో యింకా నాకెందుకీవర్గాలు, ముఠాలు? ఒకరకంగా ఆశ్రిన విధానం అవలంబించేవాణ్ణినేను. అటు ఆనం సంజీవరెడ్డిగారితోను, ఇటు నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారితోను వీలు చేసుకొని జిల్లాలో సంచరించగలను— అని అన్నారు.

ఈసభకుముందు జి. వ. భవనంలో జి. సి. కొండయ్యగారి 'ఫోరంవర్ (ప్రేశాట్' సమావేశంలో శ్రీ వి. వి. రాజుగారు పాల్గొని అంతర్జాతీయ రాజకీయాలపై చక్కటి, నిజంగా చక్కటి భావమయ ప్రసంగమే చేశారు.

## 'నెల్లూరుఢంకా'

ఎన్నికలు వస్తున్నాయికదూ, ఒక రకంగా కూతగాళ్లకూ, రాతగాళ్లకూ డిమాండు జాస్తిగానేవుంటుంది; అంటే ఉపన్యాసాలరాయుళ్లకు, పత్రికలవాళ్ళకు అనిఅర్థం. బహుశా యీ ఋతుపవనం గమనాన్ని గమనించి, వచ్చేఎన్నికలను దృష్టిలో పెట్టుకొనికాబోలు మాజీ మున్సిపలియుడు శ్రీ వేలూరు సుబ్బరాయుడు పత్రికాయుధుడై 'నెల్లూరుఢంకా' అనే పక్షపత్రికను ప్రారంభించాడు. మొన్న శుక్రవారంరాత్రి టౌనుహాల్లో మున్సిపల్‌మంత్రి శ్రీ పెంచలరామానాయుడుగారు మొదటి సంచికను ఆవిష్కరించారు. జి.వ ఛైర్మెన్ శ్రీ చంద్రశేఖరరెడ్డి అధ్యక్షతవహించారు. ఢంకా 'మోత'—కాదు, రాత— నాలుగు కాలాలపాటు కనపడుతూ, వినబడుతూ వుండగలదనే ఆశిద్దాం. ముందే పేర్కొన్నాను— నెల్లూరువాళ్ళు ఎన్నిపత్రికలనైనా ఆదరించగలరు, సహించగలరు, భరించగలరు—అని.

## గూడూరుకు లేడీ డాక్టరులేదు!

అంతపెద్ద గూడూరుటవునులోవుండే గవర్నమెంటుఆస్పత్రిలో రెండు మాసాలుగా లేడీడాక్టరులేదట. ఫామిలీప్లానింగు విభాగంలోవుండిన ఆడడాక్టరుపోయి అరు నెలలైనదట. అన్యాయంకాదాయిది? డి. ఎం. ఓ. గారూ! వెంటనే ఒకర్నయినా పంపండి, ప్రజల్లో పెద్ద అలజడిగావుంది.

## జమాబంది సమ్మె విరమణ

14 తేదినుండి జరుగుతున్న గూడూరు జమాబంది సమ్మెను విరమిస్తూ, 18 తేది నుండి హాజరగునట్లునిర్ణయిస్తూ, శ్రీ సిద్దారెడ్డి బాలకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన గూడూరు గ్రామోద్యోగులసంఘ కార్యవర్గం తీర్మానించింది. శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి, శ్రీ పాదిలేటి వెంకటస్వామిరెడ్డి కలెక్టరును కలుసుకొని పొందిన హామీ పర్యవసానంగా ఈ నిర్ణయం జరిగిందట.

## సూళ్లూరుపేటలో సమ్మె

తాలూకాలోని గ్రామాధికార్లందరినీ 15 తేది వుదయం తాలూకాఫీసుకు హాజరు కావలసిందిగా సబ్ కలెక్టరు తాకీదు పంపారట. వారి ఆదేశానుసారం 100, 120 మంది గ్రామాధికార్లు సూళ్లూరుపేటకుచేరుకున్నారట; సబ్ కలెక్టరుగారుకూడా వుదయాన్నే గూడూరునుండివచ్చి టి. బి. లో మకాంవేశారట. గ్రామోద్యోగులు సబ్ కలెక్టరువద్దకుపోలేదు; తాసిల్దారు రెండు మూడుసార్లు వారి క్యాంపుకుపోయి బ్రతిమలాడినా నసేమిరా రాము పొమ్మన్నారట. సబ్ కలెక్టరుగారు 11 గంటలవరకుచూచి, గూడూరుకు వెళ్ళిపోయారట.

మా విలేఖరి గ్రామాధికార్లను కలుసుకొని కారణమేమిటని అడుగగా వారి ఘోషంతా వెళ్లగక్కారు. "కిస్తుబకాయీల వసూళ్లలో మమ్ము మానవత్వంకూడా వదలి వ్యవహరించమంటే మేము గ్రామాలలో బ్రతకవనిలేదా?" అనేది వారి సమాధానసారాంశం.

## పార్థసారధి గారూ!

గూడూరులో మీ పాలన అలజడితోనే ప్రారంభమైంది. లోపం ఎవరిది, తొందరపాటు ఎవరిది అనేది ఎవ్వరూ ఆలోచించరు. మీలో దోషంలేకపోయినా, తప్పంతా మీదిగానే లోకం భావిస్తుంది. అందువల్ల మీరే కాలానుగుణ్యంగా, లౌకికంగా, దాక్షిణ్యంగా వ్యవహరించి, ఘర్షణకు ఆస్కారం లేకుండా చూచుకోవలసిందిది. ఇక్కడేకాదు, ఎక్కడైనా నేటివాతావరణం ఇంతే.

వందల కట్టలేకనో, వంది కట్టకనో బకాయీలు పేరుకొనిపోయాయి. చెల్లించలేనంత పెద్దమొత్తాలుగా పెరిగిపొయ్యాయి. రాజకీయాల ప్రాబల్యం, ప్రభుత్వ అలసత్వం కారణంగా ఇలా జరిగివుండవచ్చు. గ్రామాధికార్లుకూడా తక్కువైనవారేమీ కాదు. కాని ఇన్ని సంవత్సరాలు జరిగిపోయింది. ఇప్పుడు మీరు ఒక్కసారిగా విశ్వరూపం దాల్చేసరికి అందరికీ బాధగానే వుంటుంది. అందువల్లే కాస్త లౌకికంగా, సందర్భానుసారంగా, సమయానుకూలంగా వ్యవహరించమని మేము సలహా ఇస్తున్నది. మా సలహాను అవగాహన చేసుకోగలరని, ఇకముందైనా ఇలాంటి అవాంఛనీయమైన ఘర్షణలను నివారించుకోగలరని ఆశిస్తాము.

## లేగుంటపాడు మర్డరు: 8 మందికి శిక్షలు

లేగుంటపాడు ఇందిరి మాదిగవాడ వాసి కాకుమాను పురుషోత్తంను హత్య చేశారని 8 మందిమీద మోపబడినసేరాన్ని అడిషనల్ జిల్లా సెషన్సుజడ్జి శ్రీ జి.ఎస్. శాస్త్రిగారు విచారించి; నలుగురికి జీవితఖైదున్నూ; మిగత నలుగురికి వివిధ సెక్షన్లక్రింద 2 సంవత్సరాల మొదలు 6 నెలల వరకు శిక్షలున్నూ విధిస్తూ, తీర్పుచెప్పారు.

## చీట్లాట మర్డరు

నెల్లూరు తాలూకా పిడతాపోలూరు ఇందిరిలో చీట్లాటలో డబ్బు గెల్చుకున్న సంజీవి అనువ్యక్తి, వచ్చినడబ్బును అందరికీ పంచివ్వ నిరాకరించాడని, తక్కిన ఐదుగురు అతని నోటిలో ఇసుకతో పొడవగా, సంజీవి అక్కడికక్కడే మరణించాడట. డి. ఎస్. పి. శ్రీ ఎం. వి. రామచంద్రరావు దర్యాప్తు చేస్తున్నారు.

## స్త్రీల కళాశాల

దొడ్ల కౌసల్యమ్మ ప్రభుత్వ స్త్రీల కళాశాలలో పి. యు. సి., బి. ఏ., బి. ఎస్‌సి. క్లాసులలో చేరదలచినవారు 50 పైసలు మనియార్డరుద్వారాకాని, స్వయంగాకాని ఇచ్చి దరఖాస్తుఫారాలు పొందవచ్చునని; దరఖాస్తులు జూన్ 25 తేదిలోగా తమకు చేరవలెనని ప్రిన్సిపాల్ శ్రీమతి పి. రత్నావతిగారు తెలియజేస్తున్నారు.

— —

## పల్లెలు

(12-వ పేజీతరువాయి)

యేలాంటి అన్యాయమూ జరగదని, వొకవేళ జరిగితే జిల్లానాయకులు, ముఖ్యమంత్రి జోక్యం కల్పించుకొని నివారించగలరని విశ్వసిస్తున్నాం. —గ్రామరైతులు

## విడవలూరు వుత్సవాలు

విడవలూరు జి. వ. హైస్కూలు పాతవిద్యార్థుల సంఘం వుత్సాహంగానే పనిచేస్తున్నది. గ్రామంలో సత్కార్యక్రమాలే నిర్వహిస్తూ తన వునికిని సార్థకం చేసుకుంటున్నది. ఈ విద్యార్థి సంఘానికి అధ్యక్షులు కాలేజిదాత శ్రీ పొన్నలూరు రామచంద్రారెడ్డిగారి కుమారులు, కార్యదర్శి శ్రీ కె. హరినారాయణరెడ్డి. మొన్న కోవూరు తాలూకా స్థాయిలో ఆటల పోటీలు, నాటక పోటీలు విడవలూరులో యేర్పాటుచేసి సందడిగానే జరిపించారు. 5 తేది సాయంకాలం జరిగిన సభలో శ్రీ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షత వహించి పోటీల్లో గెల్చినవారికి బహుమతులను పంచారు.

బ్యాడ్‌మింటన్‌లో బుచ్చి రిక్రియేషన్ క్లబ్ వారు, చెడుగుడులో విడవలూరు యంగ్‌స్టార్‌వారు, వాలీబాల్‌లో బుచ్చి యువజన సమితివారు గెలుపొంది బహుమతులు పొందారు. కోవూరువారు ప్రదర్శించిన 'అంతర్వాణి' వుత్తమ నాటికగాను, అందులో నటించిన డి. రామయ్యగారు వుత్తమనటుడుగాను ఎన్నికయ్యారు. రామ, దుర్యోధన పాత్రధారులు విడవలూరీయులు అయిన పి. ఎస్. కృష్ణమూర్తి, సి హెచ్. రమణయ్యగారలకుకూడా బహుమతులు వచ్చాయి. ఈ విద్యార్థి సంఘం వారు మరిన్ని మంచిపనులుచేసి గ్రామానికి జీవకళ తేగలరని విశ్వసిస్తాం. —జి. వి.

— —

## నాయుడుపేటలో మిద్దెఇల్లు అమ్మకం

నాయుడుపేట, కాళహస్తిరోడ్డు గవర్నమెంటు ఆస్పత్రికి పడమరతట్టు 2-వ ఇల్లు వార్డు నెం. 3 రు, 68 అంకణముల స్థలంలో కట్టబడి 12 అంకణములుకలిసి మిద్దెటిల్లు, బావి, ఖాళీజాగాతో బి అమ్మబడును. వలయువారు నాతో సంప్రదించండి.

**నన్నారెడ్డి తులశమ్మ,**
వార్డు నెం. 3 రు, రైల్వేరోడ్డు.
రాజగోపాలపురం,
నాయుడుపేట - నెల్లూరుజిల్లా.


## కోవూరు గ్రామ పంచాయతీ టెండరు నోటీసు

★ ★ ★

ఈ క్రింద కనుపరచిన పనులకు సీలు వేసిన టెండర్లు కోవూరు గ్రామ పంచాయతీ రిజిస్టర్ కంట్రాక్టర్ల వద్దనుండి 25-6-66 తేదిన సాయంత్రము 4 గంటలలోగా కోవూరు పంచాయతీ యెగ్జిక్యూటివ్ ఆఫీసరు వారిచేగాని లేక వారి అనుమతి పొందినవారిచేగాని కోవూరు గ్రామ పంచాయతీ ఆఫీసులో తీసుకొనబడును. సదరు టెండర్లు ఆదేరోజు సాయంత్రము 4 గంటలకు హాజరైన కంట్రాక్టర్ల ముందు పరిశీలించబడును. టెండర్లు అంగీకరించబడినట్లు తెలిసిన 3 రోజుల లోపల అగ్రిమెంటు వ్రాసి యిచ్చి సదరు పనిని అగ్రిమెంటులో చూపబడిన కాలములో పూర్తిచేయవలయును. ఇతర విషయములు ఆఫీసు పనిచేయుకాలములో వచ్చి తెలుసుకొనవచ్చును.

| పనిపేరు | టెండరు మొత్తము | కట్టవలసిన ధరావత్తు |
|---|---|---|
| (1) గవర్నరురోడ్డు-తారురోడ్డు రెన్యూవల్ చేయుట | రు. 1,200/- | రు. 60/- |
| (2) పోలేరమ్మవీధి-తారురోడ్డు రెన్యూవల్ చేయుట | రు. 2,200/- | రు. 110/- |
| (3) కాపువీధి – తారురోడ్డు రెన్యూవల్ చేయుట | రు. 2,150/- | రు. 110/- |
| (4) సిమెంటుగొడౌను నుండి మసీదు వరకు తారురోడ్డును రెన్యూవల్ చేయుట | రు. 2,300/- | రు. 115/- |
| (5) మసీదు నుండి, బజారు సెంటర్ వరకు తారురోడ్డును రెన్యూవల్ చేయుట | రు. 2,300/- | రు. 115/- |
| (6) మెయిన్‌రోడ్డు నుండి, మందబయలు వరకు తారురోడ్డును రెన్యూవల్ చేయుట | రు. 2,000/- | రు. 100/- |
| (7) మందబయలునుండి, సిమెంటు గొడౌన్నువరకు తారురోడ్డును రెన్యూవల్ చేయుట | రు. 3,400/- | రు. 170/- |
| (8) కొత్తూరు రోడ్డుకు మెటల్ వేయుట | రు. 4,900/- | రు. 245/- |
| (9) గమళ్ళపాలెంలోని పబ్లిక్ బావినుండి, యేనాటి నాగయ్య వీధియందున్న కాలువ కలుపుచూ కాలువ కట్టుట | రు. 700/- | రు. 35/- |

—కె. రామిరెడ్డి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు - గ్రామ పంచాయతీ - కోవూరు.



## శ్రీ కస్తూరిదేవి కిండర్‌గార్టెన్ స్కూలు (PRE BASIC) నెల్లూరు

**క్లాసులు : 1-7-66 నుండి ప్రారంభము.**

3 సంవత్సరముల నుండి, 5 సంవత్సరములలోగా నుండు బాల-బాలికలను చేర్చుకొందురు. వారికి Play Way లో ఉత్తమ శిక్షణ యివ్వబడును.

మా కిండర్ గార్టెన్ పాఠశాల ముఖ్యలక్షణములు:-

(1) అనుభవముగల ఉపాధ్యాయినుల ద్వారా ఉత్తమ శిక్షణ (2) వ్యక్తిగతమైన శ్రద్ధ (3) మంచి క్రమశిక్షణ (4) ఇంగ్లీషు, లెక్కలు, తెలుగు, హిందీలకు హెచ్చు ప్రాముఖ్యత (5) కొద్దిరోజులు మాత్రమే శలవులు (6) ఇంగ్లీషు మీడియం (7) సువిశాలమైన భవనము (8) అన్ని విధాలుగా అత్యుత్తమ శిక్షణ (9) నృత్యము నేర్పబడును.

మరి వేరే ఆలోచన ఎందుకు? రండి! వెంటనే మీ చిన్నారి బిడ్డలను చేర్పండి. ఆలసించకండి! ఇప్పటినుండి దరఖాస్తులను ప్రధానోపాధ్యాయినికి పంపుకొనవలెను. దరఖాస్తు ఫారములు పాఠశాల ఆఫీసులో దొరుకును. పూర్తివివరములకు ప్రధానోపాధ్యాయినిని సంప్రదించండి.

**ఫీజు : నెలకు 10 రూపాయలు.**

శ్రీ ఎ. పద్మనాభరెడ్డి, B.A., L.T.
సెక్రెటరీ.

పి సావిత్రిదేవి, M.A., B.Ed.,
ప్రధానోపాధ్యాయిని.



## అనుమసముద్రంపేట దర్గామశీదు ఎస్టేటువారి ప్రకటన

* * *

నెల్లూరుజిల్లా, ఆత్మకూరు తాలూకా, అనుమసముద్రం పేటలో శ్రీ ఖాజా రహముతుల్లానాయి బెరసూలుగారి (హజరతయ్య) దర్గాకు సంబంధించి ఈ క్రింద సమూదయిన అయిటములు బహిరంగముగా 28-6-66 తేదిన అనుమసముద్రంపేట దర్గా ఆవరణంలో ట్రస్టీ ఆఫీసువద్ద వుదయం 10 గంటలకు వేలము వేయబడును. వేలము షరత్తులు - నిబంధనలు వగైరాలు ట్రస్టీ ఆఫీసులోగాని - కమీషనరువద్దగాని తెలుసుకొనవచ్చును. వేలములో పాలుగొనువారు నెం. 1 రు, రూ. 100/- లు (నూరురూపాయలు) నెం. 2 రు, రూ. 100/- లు (నూరురూపాయలు) నెం. 3 రు, రూ. 10/- లు (పదిరూపాయలు) నెం. 4 రు, రూ. 10/- లు (పదిరూపాయలు) నెం. 5 రు రూ. 100/- లు (నూరురూపాయలు) ధరావత్తు చెల్లించవలెను.

**వేలము వేయబడు అయిటములు:-**

(1) శ్రీ హజరత్తుగారి వుర్సుకాలములో అనగా 13-7-66 తేది మొదలు 17-7-66 తేది వుదయం 10 గంటల వరకు 4½ రోజులు వుండబోతే వుర్సుహుండీ మొత్తమును వసూలు చేసుకొనుహక్కు.

(2) శ్రీ హజరత్తుగారి గుమ్మటములో వుర్సుహుండీ 4½ రోజులు పోను 1376 ఫసలీ అంతమువరకు జనరల్ హుండీ వసూలుచేసుకొనేహక్కు.

(3) గుమ్మటము ప్లాటుఫారముమీద నియమిత స్థలములో 1376 ఫసలీ సంవత్సరమునకు సోడా అమ్ముకొనుహక్కు.

(4) గుమ్మటము ప్లాటుఫారముమీద నియమిత స్థలములో 1376 ఫసలీ సంవత్సరమునకు మిఠాయిఅంగడి పెట్టుకొని అమ్ముకొనుహక్కు.

(5) శ్రీ హజరత్తుగారి దర్గా ఆవరణములో తలవెంట్రుకలు తీయుటకు యెస్టేటు నియమించిన రేటుప్రకారము వసూలు చేసుకొని తలవెంట్రుకలు తీయుటకు 1376 ఫసలీకు హక్కు.

మహమ్మద్ రఫీద్‌బాషా,
కమీషనరు.

మహమ్మద్ అబ్దుల్‌మజీద్‌సాహెబ్,
ధర్మకర్త.

## ఢిల్లీ విశేషాలు

# సంజీవరెడ్డిగారి పదేళ్ల ధర్మోపదేశం విలియమ్స్‌కు వర్తించదుకాబోలు!

(మొందటి పేజీ తరువాయి)

వుంటుంది. ఏ రాష్ట్రంలోనైనా ముఖ్యమంత్రి, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏకీభవించి నిర్ణయాలు చేసినప్పుడు, వాటిని ఆమోదించాలనే సాధారణ సూత్రాన్ని అగ్రనాయకత్వం అనుసరిస్తున్నది. ఇప్పుడు ఆంధ్ర విషయంలో తద్భిన్నంగా వ్యవహరిస్తే, మున్ముందు అది అనేక చిక్కులకు దారితీస్తుంది. అందువల్లనే పార్లమెంటరీ బోర్డు ముఖ్యమంత్రి వర్గం చేసిన నిర్ణయాలను గౌరవించక తప్పలేదు.

ఏడుగురిలో ఒక అభ్యర్థిని మార్చారు గదా అనవచ్చు నిజమే. అమార్పు కాంగ్రెస్ అధ్యక్షుడు తనంత తానుగా చేసింది కాదు; బ్రహ్మానందరెడ్డిగారి అంగీకారం మీదనే చేయడం జరిగింది. అందువల్లనే ఢిల్లీలో ముఖ్యమంత్రికి ఘనవిజయం లభించిందని రాజకీయ వర్గాలు అభివర్ణించడం జరుగుతున్నది.

పార్లమెంటరీబోర్డులో ఈ అభ్యర్థుల నిర్ణయ సమస్య ఏమాత్రం ప్రాధాన్యం వహించలేదు. పంజాబ్ సమస్య ఒక్కటే ఆ సమావేశంలో ప్రధాన చర్చనీయాంశమైంది. కౌన్సిల్ అభ్యర్థుల విషయంప్రస్తావనకు వచ్చినపుడు, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రదేశ్ కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు చేసిన నిర్ణయాలను మార్చవలసిన అవసరంలేదని గట్టిగాచెప్పి, ఆ విషయం కాంగ్రెస్ అధ్యక్షుడు చూస్తాడని ఆ సమస్యను అంతటితో ముగింపుచేసిందట. సమావేశానికి హాజరైన శ్రీ సంజీవరెడ్డిగారుకాని, ఇతర సభ్యులుకాని ఈ విషయంలో ఏమీ మాట్లాడలేదట. శ్రీమతి ఇందిరాగాంధీ ముఖ్యమంత్రిని ఈవిధంగా బహిరంగంగా సమర్థించడం శ్రీ సంజీవరెడ్డిగారికి ఆశ్చర్యాన్ని కల్గించివుండవచ్చు. శ్రీ సంజీవరెడ్డి ఈ సమావేశానికి ముందుగానే అతుల్యఘోష్, పాటిల్ గార్లతో కాబోలు, ఈ విషయం ప్రస్తావించారని, కాని ఒక సాధారణ సూత్రంతోకూడిన విషయంలో ఆక్షేపణ తెల్పడం సమంజసంగా వుండదేమోననే అభిప్రాయాన్ని వారు వ్యక్తంచేశారని ఒకవర్గం ప్రతినిధి అన్నారు. ఏ మైతేనేమి పార్లమెంటరీ బోర్డులో ప్రధాని సూచనను ఆక్షేపించిన వారు మాత్రం లేరు.

కాంగ్రెస్ అధ్యక్షుడు చేసిన ఒక్క మార్పుకూడా తనంత తానుగా చేయలేదని, బ్రహ్మానందరెడ్డిగారితో చర్చించి, వారి అంగీకారాన్నిపొందే చేశారనితెలుస్తున్నది. ఈ మార్పుకూడా సంజీవరెడ్డిగారి ప్రీత్యర్థం చేయవలసి వస్తున్నదనే విషయాన్ని శ్రీ కామరాజ్ బ్రహ్మానందరెడ్డిగారికి వ్యక్తం చేశారనికూడా తెలుస్తున్నది. బ్రహ్మానందరెడ్డిగారు మాత్రం ఏ ఒకవ్యక్తి ఇష్టాయిష్టాలకోసం సాధారణ సూత్రాలను వమ్ముచేయడం వుచితంకాదనే తన అభిప్రాయాన్ని మెత్తనిమాటలలోనైనా నిర్మొగమోటంగానే చెప్పారని అంటున్నారు. ఏడుగురు అభ్యర్థుల సెలక్షనులో ముఖ్యమంత్రి అనుసరించిన విధానం సమంజసత్వాన్ని అటు ప్రధాని, ఇటు కాంగ్రెస్ అధ్యక్షుడుకూడా పూర్తిగా గుర్తించినట్లు విషయజ్ఞులు చెప్తున్నారు.

మార్పు చేయదలచిన అభ్యర్థి పేరును కాంగ్రెస్ అధ్యక్షుడడిగాడని, కాని బ్రహ్మానందరెడ్డిగారు మాత్రం ఆ బాధ్యతను తనపై వేసుకోకుండ వివేకంగా తప్పించుకొని, సంజీవరెడ్డిగారి ఇష్టానుసారంగా చేయవలసిందిగా చెప్పారని; శ్రీ లింగంనేని భావయ్య చౌదరిగారి స్థానంలో విలియమ్స్‌ను సెలక్టుచేయడం, సంజీవరెడ్డిగారి సూచనమేరకు జరిగినట్లు తెలుస్తున్నది. విలియమ్స్ విషయంలో సంజీవరెడ్డిగారు మొదటినుండి పట్టుబడుతున్నారు. పి. సి. సుబ్బారెడ్డి రాష్ట్ర పార్లమెంటరీ బోర్డులోకూడా విలియమ్స్ పేరే సూచించారు. విలియమ్స్ సంజీవరెడ్డిగారి మాటప్రకారం వుద్యోగానికి రాజీనామా యివ్వడం జరిగిందని, ఇప్పుడు శాసనమండలి సభ్యత్వంకూడా ఇవ్వకుంటే అతను నిరుద్యోగి అయిపోతాడనేది సంజీవరెడ్డిగారి వాదంగా తెలుస్తున్నది. విలియమ్స్ ఇదివరకు వరుసగా రెండుసార్లు శాసనమండలి సభ్యుడుగా వున్నవ్యక్తి. ఇది మూడవసారి. పదేళ్ల వరుసగా పదవిలో వున్నవారు విరమించుకోవాలని సంజీవరెడ్డిగారు వేదికలమీద ధర్మోపదేశంచేస్తుంటారు. మొన్న కాకినాడలోకూడా వారు ఈ నినాదాన్ని పునరుద్ఘాటించారు కాని తన విషయము, తనకు సంబంధించినవారి విషయము వచ్చేటప్పటికిమాత్రం అసూత్రం వర్తించకూడదు! కాంగ్రెస్ అధ్యక్షుడుకూడా సంజీవరెడ్డిగారినుండి విలియమ్స్ సూచనవచ్చినపుడు, ఈ విషయం ఎత్తిపొడిచినట్లు రాజకీయజ్ఞులు వెల్లడిస్తున్నారు. దాని విషయం ఎట్లయినా పోనివ్వండి; శాసనసభ్యత్వాలనేవి వ్యక్తుల జీవనోపాధికి వుపయోగ పడడమనేది ఘోరమైన విషయం.

మార్చవలసిన పేరును తాను సూచించడంలో శ్రీ బ్రహ్మానందరెడ్డి చాల తెలివిగా వర్తించారనే చెప్పవలసివుంటుంది. రాష్ట్ర కాంగ్రెస్ సంఘం సెలక్టుచేసిన ఏడుమందిలో భావయ్యచౌదరి ఒక్కడే కమ్మకులస్తుడు. వృద్ధ కాంగ్రెస్‌వాది. కాంగ్రెస్ నడిపిన ప్రతివుద్యమంలో పాల్గొని, అనేకసార్లు కారాగారవాసం చేసిన దేశభక్తుడు. గుంటూరు మండలీయుడు. అటువంటి అర్హతగలవ్యక్తిని త్రోసివేసి, ఏదోవొక వుద్యోగం చూపాలకాబట్టి ఇంకొకరిని నియమించే అనుచిత కార్యాన్ని తనమీద వేసుకోకుండడంలో ముఖ్యమంత్రి ప్రతిభ మానాన్నేకాదు స్వమండలంలో బలాన్ని కూడా పొందే అవకాశం ఏర్పడింది. సంజీవరెడ్డిగారి రాజకీయాలను లోకానికి చాటినట్లూ అయింది!

ఇక, ఢిల్లీలో శ్రీ పి. సి. ని చూచినవారు; కౌన్సిల్ అభ్యర్థుల విషయంకంటే, తన మంత్రిత్వ భవిష్యత్తును గూర్చే వారు ఎక్కువ ఆందోళన చెందినట్లు కనపడినారంటారు. ప్రతినాయకుడికి, కనపడిన ప్రతివ్యక్తికి వారు యీ విషయాన్నిగూర్చే చెప్పుకోవడం జరిగిందంటున్నారు. అది సహజమే. అభ్యర్థుల సెలక్షనుకు సంబంధించి శ్రీ పి. సి. తెచ్చిన వాదం అసమంజసంగా, అతి పేలవంగా వున్నట్లు ఢిల్లీలోని నాయకులు అభిప్రాయపడినారని తెలుస్తున్నది. రాష్ట్ర ఎన్నికల సంఘంలో ముఖ్యమంత్రి, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎక్స్ అఫిషియో సభ్యులని, వారిరువురి ఓట్లు లెక్కలోకి తీసుకోతగదని, అటువంటప్పుడు తమదే మెజారిటీ అవుతుందని, అందువల్ల తమసూచనలనే మెజారిటీ నిర్ణయాలుగా కేంద్ర పార్లమెంటరీబోర్డు పరిగణించాలని శ్రీ పి. సి. సుబ్బారెడ్డిగారి వాదమట. ప్రదేశ్ ఎన్నికల సంఘంలో ముఖ్యమంత్రి పక్షంగా ఏగురు, పి. సి వర్గంగా 4గురు వుండినారు. ముఖ్యమంత్రి, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుణ్ణి తీసివేస్తే; వాళ్ళు ముగ్గురు, తాము నలుగురు అవుతామని పి. సి. వాదం. వారి వాదాన్ని అంగీకరించేట్టుంటే కేంద్ర పార్లమెంటరీబోర్డులో ప్రధానమంత్రి, కాంగ్రెస్ అధ్యక్షుడు నోరుమూసుకొని వుండవలసి వుంటుంది; వారు ఓటుచేసేదానికి వీలుండదు. ఈ విషయాన్నే శ్రీ కామరాజ్ శ్రీ పి. సి. ని అడిగారని రాజకీయ పరిశీలకులంటారు. ప్రధాని, కాంగ్రెస్ అధ్యక్షుని సానుభూతి సహాయాలను అభిలషించి పోయి, వారికి వ్యతిరేకంగా పరిణమించే ఈ వాదాన్ని చేయడం ఎంత బాలిశపాటిగా వుండివుంటుందో ఆలోచించండి!

సంజీవరెడ్డిని – సంజీవయ్యను ఏకం చేయాలనే పి. సి. గారి మహత్తరకృషి కూడా పూర్తిగా విఫలమై పోయినట్లేవుంది. సంజీవయ్య సంజీవరెడ్డితో కలిసే అవకాశం ఏకోణంనుండి చూచినా, ఏ దృష్టినుండి ఆలోచించినా కించిత్‌కూడా వుండదు– ఏకైక నాయకుడైన సంజీవరెడ్డిగారిక్రింద అనుచరుడుగా వుండుటకు సంజీవయ్య నిశ్చయించుకుంటేతప్ప. ఆత్మాభిమానం అధికంగాకల సంజీవయ్య దాన్ని వదలుకొని, సంజీవరెడ్డికి దాసోహమంటాడంటే నమ్మరాని విషయం. అయితే సంజీవరెడ్డి వర్గంనుండి గట్టికృషి జరిగింది. రఘురామయ్యగారు కూడా పూర్తిగా ప్రయత్నించారు. సంజీవయ్య అనుయాయులలోకూడా కొందరు ఈ ఇరువురి నాయకుల కలయికను అభిలషించారు. అటుకు సంజీవయ్యను ముఖ్యమంత్రి చేస్తామనే ప్రస్తావనకూడా ఢిల్లీలో తీసుకరావడం జరిగిందట. ఈ ప్రస్తావన ఇందిరాగాంధీ గారివరకు పోయినట్లుకూడా చెప్తున్నారు. కాని ఈ సమైక్యతాకృషిలో వారు కృతకృత్యులు కాలేక పోయారనేది తేలిపోయింది.

సంజీవయ్యను సంజీవరెడ్డితో కలపాలని కృషిజరిగినట్లే; బ్రహ్మానందరెడ్డితో కలపాలనే ప్రయత్నం ఇవతలివర్గంవారి నుండికూడా తీవ్రంగా జరిగింది. మొన్న బ్రహ్మానందరెడ్డిగారు ఢిల్లీకి పోయినప్పుడు, ముఖ్యమంత్రి – సంజీవయ్యగార్ల వుభయ మిత్రులు, ఇరువురి శ్రేయోభిలాషులైన కొందరు ఢిల్లీకి చేరడం; హైదరాబాదులో ప్రారంభించిన తమకృషిని అక్కడా కొనసాగించడం, దాదాపుఫలోన్ముఖం కావడం జరిగినట్లు చెప్తున్నారు. ఈ ఢిల్లీకృషిలో నెల్లూరు శాసనసభ్యుడు కూడా ఒకరున్నారు.

ఢిల్లీలో ఇటు ముఖ్యమంత్రి అటు సంజీవయ్య-రఘురామయ్యగారలు, వారి మిత్రులతోటి ఒకన్యాయవాదిఇంట్లో సమావేశంకావడం జరిగిందని; వుభయులూ మనసువిప్పుకొని మాట్లాడుకున్నారని; ఎట్టిషరతులు లేకుండా సమైక్యంకావడం వుత్తమమనే బ్రహ్మానందరెడ్డిగారి అభిప్రాయంతో సంజీవయ్య-రఘురామయ్యగారిరువురూ ఏకీభవించారని; కాని రాష్ట్రంలో– ముఖ్యంగా గుంటూరుజిల్లాలో స్థానికంగా జరుగవలసిన కొన్ని సర్దుబాట్లుకోసం రఘురామయ్య ప్రభృతులు కొంతవ్యవధి కోరారని, ఎంతవ్యవధిఅయినా తీసుకోవచ్చునని ముఖ్యమంత్రి చెప్పారని ఈ సమావేశంలో పాల్గొన్నవారు పేర్కొంటున్నారు. బ్రహ్మానందరెడ్డిగారితో కలయికకు శ్రీ రఘురామయ్య సుముఖుడు కావడం గొప్పవిషయంగా రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. రాజకీయంగా సంజీవయ్య శ్రేయస్సు రాష్ట్ర శ్రేయానికి అవసరంగా తాను భావిస్తున్నట్లు ముఖ్యమంత్రి ఆ సమావేశంలో అనడానికికూడా రాజకీయ పరిశీలకులు విశేష ప్రాధాన్యం ఇస్తున్నారు.

సంజీవరెడ్డి–సంజీవయ్యను ఒక మిత్రుడు ఒక హోటల్‌డిన్నరులో కలిపాడని, సంజీవయ్యను ముఖ్యమంత్రిచేయడం తనకు సమ్మతమేననేమాట సంజీవరెడ్డినుండి అక్కడ వచ్చిందని, అంతకుతప్ప వారిద్దరిమధ్య సమైక్యతా సంభాషణలేవీ లేవని ఒక వర్తమానం. సంజీవయ్యగారు మూడుసార్లు ఫోన్ చేస్తేనేకాని ముఖ్యమంత్రి లాంఛనంగాకూడాకలుసుకోలేదట. ప్రధాని విమానంలో సీటు లభ్యమైతేనే తప్ప, ఆమెతోటి సంజీవయ్య ఆంధ్ర సందారం వుండకపోవచ్చునట.

ఇవీ ఢిల్లీ విశేషాలు. ఇక పి. సి. మంత్రిత్వ భవిష్యత్తును గూర్చిన ప్రస్తావన ఒకటుంది. వారిశాఖల సొరుగునుగూర్చిన వదంతులుకూడా వున్నాయి. ఈనెల చివరి వారంలో ప్రారంభమయ్యే శాసనసభ సమావేశానంతరంకాని ఏమి జరిగేది తెలియక పోవచ్చు.

— —

## హైదరాబాదు లేఖ

(మొందటి పేజీ తరువాయి)

ఇవన్నీకాక ఆంధ్రప్రదేశ్‌లో ఈనాడు తను లేకపోతే బ్రహ్మానందరెడ్డి కావలసి వస్తుందేమోనన్న భయం, సందేహం ఆయన మనసులో పడింది. ఒకవేళ, కేంద్రంలో తన భవిష్యత్తు ప్రమాదకరంగా పరిణమిస్తే మళ్ళీ ఆంధ్ర నాయకత్వం వహించే అవకాశం తనకు రావాలి. మహారాష్ట్రలోచవాణ్‌వలె, మద్రాస్‌లోకామరాజ్‌వలె, పశ్చిమబెంగాల్‌లో అతుల్యఘోష్‌వలె, బొంబాయిలో ఎస్. కె. పాటిల్‌వలె, ఆంధ్రలో ఎదురులేని నాయకుడుగా దేశమంతా గుర్తింపబడేటందుకు సంజీవరెడ్డిగారు పడుతున్న బాధలే ఆంధ్ర కాంగ్రెస్‌లో నాలుగు సంవత్సరాలతర్వాత మళ్ళీ ముసలం పట్టడానికి కారణమంటే అతిశయోక్తి కాదు.

ఒకవేళ పి. సి., సూకల వారిద్దరినీ బ్రహ్మానందరెడ్డికి వ్యతిరేకంగా రెచ్చగొట్టినా రెచ్చగొట్టకపోయినా, కనీసం ప్రోత్సహిస్తూనే, రెండవవేళ "రాజీ" కోసం ఎత్తులు వేయడం సంజీవరెడ్డిగారికే చెల్లింది. బుధవారంకోజన శాసనమండలి అధ్యక్షుడు గొట్టిపాటి బ్రహ్మయ్యగారు, శాసనసభ సభాపతి సుబ్బారెడ్డిగారు ముఖ్యమంత్రిని కలుసుకొని గంటసేపు సంభాషించారు. వీరిద్దరూ వహించిన దౌత్యానికి మూలం సంజీవరెడ్డిగారేనని తెలుస్తున్నది. ఈ దౌత్యం విఫలమైందనే చెప్పాలి.

ఏమైనా ప్రధానమంత్రి, కాంగ్రెస్ అధ్యక్షుడు ఏ వైఖరి అవలంబిస్తారో ముఖ్యమంత్రి గమనిస్తున్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఆదివరకే మంత్రివర్గంలో క్రమశిక్షణ పాటింపబడే అవసరమైనచర్య ఏదైనాసరే తీసుకొనమని ముఖ్యమంత్రిని అనుమతించారు. ఐతే ఎన్నికలు సమీపిస్తున్నాయికాబట్టి వీలయినంతవరకు త్వరపడవద్దని సలహానిచ్చారు.

బ్రహ్మానందరెడ్డిగారిపట్ల ఈ నాయకులిద్దరివైఖరిలో మార్పురాకుంటే "పి.సి."కి మంత్రివర్గంనుండి వుద్వాసన తథ్యమేమో.

— —

## లోకవృత్తం

(3 వపేజీ తరువాయి)

ఉభయత్రా శ్రేయస్కరంగా వర్తిస్తారు.

పరిశ్రమలలో కార్మికుల స్వయంపెత్తనం, వాణిజ్య సంస్థల వికేంద్రీకరణ మొదలగు మార్పులను యుగోస్లావియాలో యిదివరకు ప్రవేశపెట్టినారు. అవి సఫలమైనవని వినికిడి.

ఈ కూతన్ను సృష్టి ఎట్లా రూపొందగలదో చూడవలసి వున్నది.

· · ·

యుగొస్లావియా, మనం సమీక్షించే వారంలో, ఇంకొకమాటన్నది: 'నాటో వద్దు, గీటో వద్దిక! నాటో పోతే వార్సా పాక్టు కరిగిపోతుంది.'

రుమేనియా దానికి తోడైనది: "అన్ని విదేశీ సేనలు యూరప్‌నుంచి పోవలెను. నాటో, వార్సాపొత్తులు రెండూపోవలెను."

అనగా తూర్పుజర్మనీలోవుండే రష్యా సేనలు విదేశీసేనలుగా పరిగణింపబడినవి.

తూర్పు యూరప్‌లో చాలా కాలంగా 'పరాయి' అంటే 'రష్యా' అనేఅర్థంలో మాటలు వాడుకొంటున్నారు.

రష్యా పశ్చిమ యూరప్‌ను జయించలేదు–సైనికంగా అసంభవం, రాజకీయంగా అసాధ్యం. తూర్పు యూరప్ పాశ్చాత్య రాజ్యాలకు పూర్తిగాదక్కిపోవడంకల్ల. అది ఎక్కువ స్వేచ్ఛను అనుభవిస్తూ రష్యాతో సమాన స్థాయిని పొంది, పాశ్చాత్య రాజ్యాలతో ఎర్రటి సాటిరాజ్యాలతో నిర్భయంగా వ్యవహారం నడిపిస్తుంది.

ఇది తేలిపోయిందిగనక నాటో, వార్సా పొత్తులు ఇక అనవసరమైపోనవి.

— —


## యస్వీ వార్త

12-6-66 వ తేది జరిగిన 1-వ నెంబరు స్కీము 4-వ "డ్రా"లో 78-వ నెంబరుగల శ్రీ అయితా నారాయణశెట్టిగారు, వర్కుషాపు ఇన్‌స్పెక్టరు, గూడూరు పాలిటెక్నిక్‌వారు స్టీలు బీరువా పొందిరి.

**యస్వీ ఏజన్సీస్,**
బృందావనము – నెల్లూరు.

## వ్యాపారస్తులకు మంచి అవకాశము

నెల్లూరుటవును పెద్దబజారు వ్యాపార కూడలిలోయున్న మిద్దెకొట్లు, యిండ్లు విడివిడిగాగాని మొత్తముగాగాని విక్రయించబడును.

ప్లాటు నె 1 రు, వార్డు నె 22 రు, డోరు నె 156 రు గల యింటిలో షుమారు $2\frac{1}{4}$ అం॥ గల ముందువైపు మిద్దెకొట్లు, అంతే పైమిద్దె, మిద్దెముందు $\frac{1}{2}$ అం॥ వరండా యున్నూ మిద్దెవెనుక పెంకుటిల్లు, వరండా షుమారు $6\frac{1}{2}$ అం॥ యున్నూ ఖాళీస్థలం షుమారు 9 అం॥ సహా.

ప్లాటు నె 2 రు, వార్డు నె 22 రు, డోరు నె 157 రు గల యింటిలో బజారువైపుగల షుమారు $3\frac{1}{2}$ అం॥ గల మిద్దెకొట్లు అంతే పైమిద్దె, మిద్దెముందు 1 అం॥ వరండాయున్నూ, మిద్దెవెనుక పెంకుటిల్లు వరండా షుమారు 9 అం॥ యున్నూ ఖాళీస్థలం షుమారు 9 అం॥ సహా.

ప్లాటు నె 3 రు, వార్డు నె 22 రు, డోరు నె 158 (1) గల యింటిలో ముందువైపు మిద్దె షుమారు $1\frac{1}{2}$ అం॥ యున్నూ, అంతే పైమిద్దె, మిద్దెముందు వరండా $\frac{1}{2}$ అం॥ న్నూ లోపల షుమారు $8\frac{1}{2}$ అం॥ పెంకుటిల్లున్నూ వెనుక ఖాళీస్థలం షుమారు $18\frac{1}{2}$ అం॥లు సహా.

ప్లాటు నె (4) వార్డు నె 22 రు, డోరు నె 158(2) రు బజారు మిద్దెకొట్లు షుమారు $3\frac{1}{2}$ అం॥యున్నూ, అంతేగల పైమిద్దె యున్నూ, మిద్దెముందు 1 అం॥ వరండా యున్నూ–

కల్లు పైనాల్గు భాగములు విక్రయించబడును.

–: వివరములకు :–

**యండి. తహురుల్లా,**
505/18 వార్డుపేట, పెద్దబజారు,
నెల్లూరు.

## ఇల్లు అమ్మబడును

నెల్లూరు రామమూర్తి నగర్‌లో శ్రీ కొండా రామచంద్రారెడ్డిగారి యింటి ప్రక్కన వుండు, 82 అంకణముల స్థలం, అందులోని 22 అంకణముల మిద్దెయిల్లు అమ్మబడును - వివరములకు:-

కె. వి. రమణయ్య,
16/140, మధ్యవతివారి అగ్రహారం,
నెల్లూరు.

### తెనాలి డి॥ ము॥ కోర్టులో

O.S. 113 of 64 E.P. 181 of 65

పిల్లలమర్రి వెంకటపతి సోమయాజులు వగైరాలు —డిక్రీహోల్డరు.
చెరువు పున్నయ్య — జెడ్జిమెంటుడెట్టరు.

డి. హో. తరవు షెడ్యూలు:-

గుంటూరు డి. తెనాలి సబు డి. ఇలాకా, తెనాలి నాజరుపేట తనఖా వుంచబడి వేలంకావలసిన స్థిరాస్తి వివరము:-

తెనాలి మునిసిపల్ 8-వ వార్డు, 8-వ బ్లాకు సర్వే నెం. 422 రు యం 0-11 టు మింజుమలె 403 చ॥గ॥ స్థలం. అందులో యిల్లు, యింటి రాతిగోడలు. యింటిపై కప్పుతోసహా స్థలముకు హద్దులు: [తూ] మునిసిపల్‌రోడ్డు 13 గ॥ [ద] ములుగు చంద్రమౌళిశాస్త్రి వగైరా 31 గ॥ [వ] కురుగంటి సూర్యనారాయణ 13 గ॥ [వు] కొల్లూరి నాగలింగం 31 గ॥ యీ హద్దులమధ్య 403 చ॥ గ॥ అందులోని యిటుక గోడలు, యిల్లు, ఇంటి పైకప్పుతో సహా. సర్కారు పాట రూ. 3000/- లు. వేలంవాయిదా 1-8-1966 తేది.

—కర జానకిరామయ్యపంతులు,
డి. హో. అడ్వకేటు.

### ఒంగోలు
### సబార్డినేటు జడ్జివారి కోర్టులో

Sc. 64 of 62. E. P. 40 of 64.

పులిపాటి సుబ్బారాయుడు —డి. హో.
కనమాల అయ్యావారువగైరా—జె. డెట్టర్లు.

వేలము ప్రకటన:-

—వేలంవాయిదా 4-7-66 తేది.

ఈ నెంబరున డి. హో. తరవున అప్పు ఇస్తిహారు కాబడి వేలం కాబడవలసిన జెడ్జిమెంటు డెట్టర్లు గా॥ స్థిరాస్తి వివరము:-

నర్సారావుపేట డిస్ట్రిక్టు రిజిస్ట్రేషను ఇలాకా, ఒంగోలు సబురిజిస్టరు ఒంగోలు మునిసిపాలిటి 6-వ వార్డు, 13-వ బ్లాకు నెంబరు టౌను సర్వే నెం. 625 రు, డోర్ నె. 11 రు, అసెస్మెంటు నె. 7820 రులో 2944 చ॥ అ॥ లలో ⅓ భాగిములో యీ నెంబరు ప్రతివాదులకు హక్కు అనుభవం గలిగిన కావురపు యింటికి హద్దులు:- [తూ] కనమాల సుబ్బయ్య కుమారుడు మోతె యింటిగోడ [ద] దేశె దొరసాని వ్యవహారిగోడ [వ] సామెలుకు, యీ ప్రతివాదులకు మధ్యవుండే టాయింటుగోడ కొంతవరకు, కాళిస్థలం కొంతవరకు [వు] బజారు. యీ హద్దులలోని పెంకుటియిల్లు, వరండా, నాలుగు గదులు, యింటికి వుత్తరము-దక్షిణంవుండే కాళీస్థలం షుమారు 7 గడులు - (980 చ॥ అ॥)

సర్కారుపాట రూ. 1000/- లు.

—ఉప్పలపాటి సుబ్రహ్మణ్యం,
వాది అడ్వకేటు.

### పసిరికలు -
### - కామెర్లు
భయపడవనిలేదు

డాక్టరు సి. రామయ్యంగారు.
రంగనాయకులపేట—నెల్లూరు





## కావలి కల్యాణాలు

కావలి డాక్టరు పాలిటిషియన్ శ్రీ వి. భాస్కరరెడ్డిగారి తనయ సౌభాగ్యవతి శశికళకు; చిత్తూరుజిల్లా తంబళ్లపల్లి రాజకీయవాది స్వర్గీయ బి. ఎన్. రామకృష్ణారెడ్డిగారి కుమారుడు శ్రీ జయచంద్రారెడ్డికి 9 తేది రాత్రి కావలి విశ్వోదయ ప్రాంగణంలో వైభవోపేతంగా - అక్షరాలా వైభవోపేతంగా—జరిగింది.

ఆహ్వానాలు మొదలు అన్ని పేర్పాట్లూ ప్రత్యేకంగానే వుండినవి. కావలిపట్టణంలో ఆరోజు కార్ల విన్యాసమే అనిపించింది; విశ్వోదయ ఆడిటోరియంలో పెండ్లి; విశ్వోదయ వుద్యానంలో విందు; విశ్వోదయ ఆవరణమంతా విడిది. ఆహూతులలో, ఆడంబరంలో నెల్లూరు పెద్ద రెడ్ల పెండ్లిండ్లను తలదన్నింది ఈ పెండ్లి. అన్నిటికంటే నన్ను ఆకర్షించింది విందుదృశ్యం. అవుటయులు, చల్లనిగాలి, కమ్మని వాద్య సంగీతం; ఒకవైపు సిరి సింగారాలు, నాగరిక విన్యాసాలు, లావణ్య విలాసాలు వియ్యమందుకున్నట్లుగా, చెలిమి చేసుకున్నట్లుగా, చేతులు చేతులు కలుపుకున్నట్లుగా డైనింగుటేబిళ్ళముందు బారులుదీరి కూర్చున్న స్త్రీలు; వారికెదురుగా ఇంకో వైపు పురుషులు నిశ్శబ్దంగా భోంచేస్తుంటే, స్పీకర్లలో స్నిగ్ధగంభీరంగా సంగీతం వినిపిస్తుంటే... అక్కడే నిలబడి ఎంతసేపైనా చూడాలనిపించింది, వినాలనిపించింది. అంత ఆహ్లాదంగా వుండినది ఆదృశ్యం. చక్కని పేర్పాట్లు.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ తిమ్మారెడ్డి ఇత్యాది చిత్తూరు బంధువర్గము; నెల్లూరు జిల్లాలోని డాక్టరుగారి రాజకీయ నిజ బంధుమిత్రవర్గము అందరూ చేరేటప్పటికి ఒక బ్రహ్మోత్సవంగా నేవుండినది. ఆహూతుణ్ణయినా, కేవలం పరిశీలకుడుగానే ఈ రెండుముక్కలం చెప్పున్నాను.

12 తేది అ విశ్వోదయలోనే మరో పాణిగ్రహణం జరిగింది. అమ్మాయి— కావలివాసి శ్రీ శేజిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి గారి కుమార్తె – చదువు సంస్కారంగల యువతి కుమారి వనమ్మకు; మైపాడు వాసి శ్రీ వేణుంబాక నరసారెడ్డిగారి కుమారుడు, కాకినాడలో హౌస్ సర్జన్‌గా పనిజేస్తున్న కుమారుడు డాక్టరు శ్రీనివాసులురెడ్డి ఎం. బి. బి. ఎస్. కు 12 తేది 'విశ్వోదయ'లోనే పరిణయ మహోత్సవం జరిగింది.

ఆడపిల్లలు చదువు కొనసాగించాలనుకుంటారు; అమ్మలబ్బలు మూడుముళ్లువేసి తమ బరువు బాధ్యతలు తీర్చుకోదలుస్తారు. ఆడపిల్లలకు అనువైన సంబంధం లభ్యం కావడంకంటే అదృష్టమేముంటుంది?

### లవ్ మ్యారేజి

నెల్లూరు శాసనసభ్యుడు శ్రీ జి. సి. కొండయ్యగారి పుత్రుడు, ఇంజనీరింగు విద్యార్థి శ్రీ రామమూర్తి; నెల్లూరు బియ్యం వ్యాపారి శ్రీ ఎం. రాధాకృష్ణయ్య పుత్రిక, బి. యస్‌సి. విద్యార్థిని సౌభాగ్యవతి కృష్ణవేణిని, మద్రాసులో వివాహం చేసుకున్నారట. వరుడు కమ్మవంశీయుడు, వధువు దేవదాసి కులస్తురాలు. దీన్ని ఆదర్శ వివాహమని, సంస్కరణ వివాహమని, అదని,ఇదని అనడంకంటే, లవ్ మ్యారేజి అనడం యుక్తంగా వుంటుంది.

ఏ మ్యారేజిఅయినా తల్లిదండ్రుల అంగీకారంతోజరగడం, కనీసం వారికితెలిసైనా జరగడంబాగుంటుంది. జన్మనిచ్చినందుకు, పెంచి పెద్దజేసి విద్యాబుద్ధులునేర్పినందుకు తమ శ్రేయస్సుకు ఎంతటి త్యాగానికైనా వెనుదీయనవ్వారు – ఆ తల్లిదండ్రులను సంతోషపరచడం, ఆదమం వారిమనసును నొప్పించకుండడం బిడ్డల కనీస ధర్మమని నమ్మేవాళ్లలో ఈ రచయిత ఒకడు. కులం ఏదైనా గుణంగా అన్యోన్యంగా పండువెన్నెలగా దాంపత్య జీవితం గడచిపోతే అదే ఆదర్శవివాహమవుతుంది. అందరూకోరుకునేది, కోరుకోవలసిందిఅదే!

### జంట పెళ్లిళ్లు

చైతన్యవంతుడైన రాజకీయవాది, సంఘసేవకుడు; తెలుగు-తమిళ, ఆంధ్ర-మద్రాసు భాష-ప్రాంత సమస్నేహ సంబంధ పరిచయస్తుడైన ఖద్దరుధారి, అదృష్టంలేని రాజకీయవాది శ్రీ ఈశ్వరవాక వేణుగోపాలరెడ్డి తన కుమార్తెలు సౌభాగ్యవతులు శాంతకుమారి, విజయకుమారిలను-చెంగల్పట్టు అడ్వొకేటు శ్రీ డి. ప్రభాకరరెడ్డి, మీంజూరు పట్టభద్రుడు శ్రీ వి. భాస్కరరెడ్డిగారలకిచ్చి 8 తేది తెరువానూరులో వివాహాలు జరిపారు.

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం, ఆంధ్ర విద్యామంత్రి శ్రీ అద్దూరు బలరామరెడ్డి, కేంద్ర ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి ఇంకా అనేకమంది రాజకీయ, అధికార, అనధికార ప్రముఖులు పెండ్లికి విచ్చేసి వధూవరుల నాశీర్వదించిపోయారు. ఇక సందేశాలు పెద్ద పెద్ద వారి నుండి కుప్పతిప్పలుగా వచ్చిపడ్డాయి.

### ఆంధ్ర - తెలంగాణా సంబంధం

కావలి తాలూకా అదిమూర్తి పురంవాసి, స్వతంత్రపార్టీ అభిప్రాయాలుగల—కమ్యూనిస్టు, శ్రీ అనంతరామయ్యగారి తండ్రి, పెద్దమనిషి శ్రీ వేములపాటి సుబ్బరాయుడు గారి కుమారుడు అయుష్మంతుడు రామకృష్ణకు; నిజామాబాదు, శ్రీ ఎం. సూర్యారావుగారి తనయ సౌభాగ్యవతి దుర్గామహాలక్ష్మికి 10 తేది నిజామాబాదులోనే వివాహం జరిగింది.

### దేవసేన—రామసుబ్బారెడ్డి
### నారసింహారెడ్డి - ఝాన్సీ

శివపార్వతులవంటి పుణ్యదంపతులు, కాంగ్రెస్ పూజలో, గాంధీమార్గంలో సేవా త్యాగాలొనర్చిన కుటుంబీకులు, ఇంటి ఎల్లపాటీ ఖద్దరు నియమాన్ని పాటించిన ఆదర్శవంతులు, అజాతశత్రువులైన శ్రీ బేబూరు సుబ్బరామరెడ్డి–లక్ష్మమ్మ గారలు తమ పుత్రిక సౌభాగ్యవతి దేవసేనకు–పాపిరెడ్డిపాళెం, శ్రీ మారంరెడ్డి సుందరరామరెడ్డి పుత్రుడు, జూనియర్ ఇంజనీరు శ్రీ రామసుబ్బారెడ్డి బి. ఇ. తోను; తమ పుత్రుడు, వ్యవసాయశాస్త్ర పట్టభద్రుడు, గూడూరు సమితి వ్యవసాయ విస్తరణాధికారి చిరంజీవి నారసింహారెడ్డికి – తమ దౌహిత్రి, విజయవాడ అవినీతి నిరోధకశాఖ సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ వి. రాజశేఖరరెడ్డిగారి తనయ కుమారి ఝాన్సీతోను 12 తేది రాత్రి నెల్లూరు, శ్రీ కస్తూరిదేవి విద్యాలయంలో వివాహాలు జరిపారు.

శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ప్రభృతి అధికార అనధికార, బంధుమిత్రులు బహుళ సంఖ్యలో వివాహాలకు హాజరైనారు.

### మనోరమ — చంద్రశేఖర రెడ్డి

గూడూరు తాలూకా చిలమత్తూరువాసి, కోటసమితి మాజీఉపాధ్యక్షుడు, శ్రీ సి.సి. ఆర్. గోపాలరెడ్డి తన కనిష్ఠ సోదరి సౌభాగ్యవతి మనోరమను; కురుగొండ, శ్రీ కట్టా రామచంద్రారెడ్డిగారి కుమారుడు శ్రీ చంద్రశేఖరరెడ్డి, బి. ఏ. కిచ్చి గత 29 తేది వరుని గృహంలో పాణిగ్రహణ మహోత్సవం జరిపారు.

—కొరవ 11 వ పేజీలో

## జనవాణి

(4 వ పేజీకొరవ)

ఎడ్యుకేషన్ టీచర్లు, వీవింగ్ ఇన్‌స్ట్రక్టర్లు, డ్రాయింగ్ మాస్టర్లు మొదలగు వారినందరినీ మే 4 తారీఖున పూస్టు చేయమని వుత్తర్వులు పాఠశాలలకు జారీ అయినట్లున్నది. ఆ వుత్తర్వులప్రకారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అవనే చేశారు. డిపాస్టు చేయడమంటే తమవద్దవుండే పాఠశాల వస్తువులన్నీ వారికి అప్పగించి పాఠశాలకు తమకువుండే సంబంధం వీడిపోవడం. ఇట్లాంటి సందర్భాల్లో ఆ వుపాధ్యాయుడు పాఠశాలకు సంబంధించిన సంవత్సరాది పరీక్ష జవాబు పత్రాలనుదిద్ది అప్పగించేందుకు కాలపరిమితిని నిర్ణయించి ఆ కాలానికి మామూలు జీతం యివ్వాలిగదా! సెలవుల్లో యీ పేపర్లు దిద్దకుంటే వేసవి సెలవులకుగాను ప్రభుత్వం యిచ్చే 'ప్రపోర్షనేట్‌స్యాలరీ' యివ్వరని అంటున్నారు. మరి పైనచెప్పిన విభాగాలకు చెందిన వుపాధ్యాయులు యే పేపర్లు దిద్దుతున్నారో? వారికి, వీరిలాగే ప్రపోర్షనేట్ జీతం రావాలిగదా! ఈ ప్రపోర్షనేట్ జీతం అంటే మాబోటి వుపాధ్యాయులకు 6 నెలలకు పైబడి పని చేస్తే యిచ్చేజీతం. కనుక యీ విషయంలో అన్‌క్వాలిఫైడు వుపాధ్యాయులకు తగిన న్యాయంచేకూరేటట్లు నిబంధనలు తయారు కాగలవని విశ్వసిస్తున్నాను.

మర్రిపాడు —ఒక బాధితుడు

♣

### విద్యార్థుల యిక్కట్లు

ఈ సంవత్సరం జి. వ. హైస్కూళ్లలో హయ్యరుఫారాల విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్పులు ప్రకటించారు. ఫస్టు, సెకండులో వచ్చిన విద్యార్థులు స్కూలుకు ఆరుగురు వచ్చినట్లు స్కూలుటీచర్లు పోయిన మార్చిలో ప్రకటించారు. కాని పై స్కాలర్‌షిప్పులు యింతవరకు విద్యార్థులకు అందలేదు. దీనిబాధ్యత విద్యాధికారులదే గదా! వీటినిపంపే బాధ్యత కేంద్రప్రభుత్వానిదా, రాష్ట్రప్రభుత్వానిదా, లేక జి. వ. వారిదా? దీనినిగూర్చి పై అధికారులకు తగుశ్రద్ధ వహించి వెంటనే విద్యార్థులకు అందేటట్లు చూడగలరని ఆశిస్తాను.

పేడూరు — టి. నారసింహారెడ్డి

♣

### బస్సులు—బాధలు

వెంకటగిరి – తిరుపతిల మధ్య నేరుగా పోక్క బస్సుకూడా లేదు. టవునులోకి వచ్చే బస్సులన్నీ నెల్లూరు, గూడూరుల నుండి తిరుపతి వెళ్ళే బస్సులై వుండడం వల్ల, ఆ బస్సుల్లో యాత్రికులు నిండుగా వుండడంవల్ల యిక్కడి ప్రజలకు సీటు దొరకడం చాల దుర్లభంగా వుంటున్నది. కొన్ని బస్సులు టవున్లోకి రాకుండానే నిండుగా నేరుగా వెళ్లిపోతున్నవి. చిత్తూరు, పుత్తూరు ప్రాంతాలకు వెళ్ళేవారు దినం పొడుగునా కాచుకున్నా సీటు దొరకడం లేదు. బస్టాండు వద్ద ప్రజలుపడే బాధలు వర్ణనాతీతంగా వుంటున్నాయి. ప్రభుత్వం యీ పరిస్థితిని చక్కపర్చ లేదా? కనీసం ప్రత్యేకంగా ఇక్కడనుండి పోక బస్సు అయినా నడిపించలేదా?

వెంకటగిరి —ఎం. చంచయ్య

### ఒంగోలు ఆర్. టి. సి.

ఒంగోలు తాలూకా ఆర్. టి. సి బస్సుల వల్ల ప్రజలు చాల అవస్థపడుతున్నారు. ఈ బస్సుల్లో సమయానికి చేరదల్చుకొన్న చోటికి చేరే అవకాశం కనపడ్డంలేదు. రావడం మొదలుపెట్టేవరకేగా పోక దాని వెంబడి పోకడ రావడం జరుగుతుంటుంది. రాకపోతే గంటల పర్యంతం రావు. నెట్టితే కదిలే బస్సులు, చెడిపోయే బస్సులు చాలవున్నాయి. చిన్న చిన్నరిపేర్లు కూడా మెకానిక్ చేతనే చేయించుకోవాల, డ్రయివర్ చేసుకోడానికి లేదు. ఇట్లాంటి దశలో, యీ వేసవిలో పసిబిడ్డలతో ప్రయాణంచేసేవారి అవస్థలు చెప్పనక్లేదు. తక్కువ దూరాల బస్సులకుకూడా ఎక్కువ ప్రాధాన్యతనిచ్చి, సిటీబస్సుల మాదిరిగా నడపడం బాగుంటుంది.

ఒంగోలు —సి. నరసింహరావు

♣

### కొత్త రైల్వే జోను


కొత్తగా యేర్పడనున్న రైల్వేజోనులో గూడూరునుండి గుమ్మిడిపూడివరకువుండే ప్రాంతాన్ని మినహాయించినట్లు తెలుస్తున్నది. ఆదిలోనే అవకతవకలా? ఆంధ్ర నుండి కొంత ముఖ్యమైన భాగాన్ని యిట్లా మినహాయించడమటుంది తిరుపతికి రాయలసీమకు పోయే యాత్రికుల కు ఇబ్బందులు తీరుతాయని నమ్మకం కుదరడంలేదు. ఇంతదాక తిరుపతికి సరిఅయిన ఎక్స్‌ప్రెస్ రైల్వే సర్వీసులేదు. ఆంధ్ర ప్రాంతాలమధ్య సక్రమమైన, సమగ్రమైన రైల్వేప్రయాణ సౌకర్యాల దృష్ట్యా గూడూరు-గుంతకల్లు డివిజన్ ప్రాంతాన్ని కూడా యీ కొత్త రైల్వే జోన్‌లో చేర్చడం అవశ్యకం. అందుకు మనం ఎంతైనా కృషి చేయవల్సివుంటుంది.

చిట్రగుంట —వై. సుందరం

## ఒంగోలు పారుదల

(4 వ పేజీ కొరవ)

| | | | |
|---|---|---|---|
| చినఉయ్యాలవాడ | 524 | 87 | 611 |
| నిప్పట్లపాడు | 1535 | 339 | 1874 |
| కృష్ణాపురం | – | 347 | 347 |
| దేవరపాళెం | 427 | 402 | 829 |
| ఇలపావులూరు | 879 | 1498 | 2377 |
| రంగసాయిపురం | 390 | – | 399 |
| వల్లామల్లి | 464 | 1730 | 2194 |
| పీకుంబాద | 371 | 561 | 932 |
| చంద్రపాడు | 1653 | 731 | 2384 |
| దొడ్డవరం | 772 | 1592 | 2364 |
| నేలటూరు | 253 | 873 | 1126 |
| మల్లవరం | – | 325 | 325 |
| కొండూరివారి అగ్రహారం | 22 | 340 | 363 |
| వడిమట నాయుడుపాళెం | 155 | 582 | 737 |
| బండమూడి | 180 | 630 | 810 |
| ఎర్రగుడిపాడు | 346 | 962 | 1308 |
| చీమకుర్తి | 731 | 2702 | 3432 |
| తొర్రగుడిపాడు | 254 | 202 | 456 |
| రుద్రవరం | 1265 | 936 | 2201 |
| దేనువకొండ | 531 | 893 | 1424 |
| గార్లపాడు | 354 | 322 | 676 |
| పడియపూడి | – | 907 | 907 |
| వెంకటేశ్వరపుర అగ్రహారం | – | 235 | 235 |
| గోనుగుంట | 747 | 5354 | 6101 |
| లక్ష్మీపురంవారి పాలెం | 118 | 715 | 833 |
| మైలవరం | 589 | 245 | 834 |
| గుమ్మలంపాడు | 215 | 1309 | 1524 |
| పులికొండ | – | 1345 | 1345 |
| ఎనికెపాడు | 271 | 638 | 909 |
| గుండువారిలక్ష్మీపురం | 2 | 1445 | 1447 |
| భూసురపల్లి | – | 462 | 462 |
| పిడతలగుడిపాడు | 813 | 1238 | 2051 |
| రావిపాడు | – | 1226 | 1226 |
| మద్దులూరు | 1286 | 1950 | 3236 |
| సంతనూతలపాడు | 2068 | 3876 | 5943 |
| మంచికలపాడు | 452 | 954 | 1460 |
| కొంగరవారిపాలెం | – | 309 | 309 |
| మైనంపాడు | 1447 | 2345 | 3792 |
| గురవారెడ్డిపాలెం | 127 | – | 127 |
| లక్ష్మీపురం | 48 | 305 | 353 |




★ ★ ★ మా మద్రాసు సినీవిలేఖరి ★ ★ ★

## ★ సినిమా నటీనటుల్లో రాజకీయ చైతన్య విజృంభణలు
## ★ రూపాయ మారకంవిలువ తగ్గింపు- సినిమాపరిశ్రమకువాటిల్లే నష్టం

సినిమాలంటే ఆ న క్తి లేకపోయినా, సినిమా వాళ్లంటే రాజకీయ నాయకులకు మక్కువ. ప్రముఖ తారలతో కలిసి ప్రసంగించడానికి, సినిమాతారలు హాజరయ్యే వుత్సవాలకు హాజరు కావడానికి మంత్రులు మహా ఆరాటపడుతుంటారు. ఎంత తీరిక లేకపోయినా ఎలాగో వీలుచేసుకుంటారు పాపం.

ఈ డి వ ర కై తే పొరపాటులేదుగా, అందుకనే మంత్రులన్నా, రాజకీయాలన్నా సినిమా అగ్ర నటీనటులకు మోజు. అసలు వున్నా లేకున్నా, వారు వస్తుతః నటులు గనక రాజకీయాలంటే మహా ఆ న క్తి వున్నట్లు నటించగలరు. న మ్మిం చ నూ గలరు.

అయిదారేళ్లుగా శ్రీ అక్కినేని నాగేశ్వరరావు, బయట వంక్షన్సు ఏవి జరిగినా, ఖ ద్ద రు లా ల్చీ, ఖద్దరుదోవతి, వేసుకు రావడం అలవాటుచేసుకున్నారు. అయితే ఇటీవల అమెరికాలో కూడా ఖద్దరేకట్టారా అని అనుమానించవద్దు. హైదరాబాదులో మంత్రులతో సరాగాలు ప్రారంభించాక పాపం, కళాకారుడైన శ్రీ అక్కినేనిలో జా తీ య భా వం, ఆంధ్రాభిమానం తల ఎత్తింది. ఇటీవల బందరులో కళాశాల సహాయార్థం ఇచ్చిన నాటక ప్రదర్శనల సందర్భంలో ప్రసంగిస్తూ తాను పచ్చి కాంగ్రెసు వాడినని, తనకు ఎప్పుడూ కాం గ్రె సు అం టే భక్తి శ్రద్ధలున్నాయని కాం గ్రె సు సభ్యత్వంకూడా పొందానని బహిరంగంగా చెప్పేశారు. సం తో షం.

కాంగ్రెసు టికెట్ పై ఈసారి ఎన్నికలలో పోటీచేసి సాంస్కృతిక వ్య వ హా రా ల మంత్రి అయినా ఆంధ్రులు ఆశ్చర్యపోనవసరంలేదు.

ఈ రాజకీయ చైతన్యం ఒక్క నాగేశ్వరరావుకే పరిమితమైందని అనుకోనవసరంలేదు. క్రితం ఎన్నికలలో శ్రీ జగ్గయ్య కాంగ్రెసు అభ్యర్థుల తరవున ఆంధ్ర పట్టణాలలో ఉపన్యాసాలివ్వడం, తెనాలి నియోజకవర్గంలో ఆయన పేరు కాంగ్రెసు అభ్యర్థిగా వినరావడం జరిగింది. మళ్లీ ఎన్నికలు వస్తున్నాయి. ఈసారి రంగంలోకి దూకేది ఎవరో!

నాకూ రా జ కీ య జ్ఞా నం వున్నది, మీరంతా ఇప్పుడు రాజకీయాలు నేర్చుకుంటున్నారు, నేను ఈ మద్రాసులో కాలు పెట్టి, మొఖానికి రంగువేసుకోకముందే రాజకీయ రం గు లు పులుముకున్నాను- అన్నట్లుగా శ్రీ కాంతారావు ఇటీవల మిత్రులతో మాట్లాడుతూ ఒక సవరణ పారేశారు.

అది మరేమీకాదు. శ్రీ కాంతారావులో నటుడుకన్న, రాజకీయనాయకుడు పెద్దవాడు. సినిమా రాజకీయాల్లో తలదూర్చక ముందే అసలు సిసలు రాజకీయాల్లో పని చేశారట. తె లం గా ణా లో ఆయన ప్రాంతంలో తాలూకా పా ర్టీ కి నాయకుడట. ఆపార్టీ ఫలానా అని చెప్పారుగానీ, ఇప్పుడు అది బయటపడితే ప్రమాదమని భయం. అంతభయం ఎందుకో అర్థం కాదు. నేను ఫలానా రాజకీయసిద్ధాంతాన్ని విశ్వసిస్తున్నాను, ఇప్పుడు ఆపార్టీవాణ్ని అంటే తప్పేమిటి? ఇంత పిరికితనం వున్నవాడు అసలు ఆ ప్రస్తావన తీసుకురానవసరంలేదు. శ్రీ అక్కినేని 'నేను ఎప్పుడూ కాంగ్రెసువాణ్నే!' అన్నట్లు, శ్రీ కాంతారావుకు 'నేనుఎప్పుడో ఫలానా'అనిచెప్పే దమ్ములేవు. అందుకే శ్రీ కాంతారావు నాగేశ్వరరావు అంత గొప్పవాడు కాలేకపోయాడు పాపం.


శ్రీ ఎన్. టి. రా మా రా వు ఏపార్టీవాడో అర్థంకాదు. ఆయన తనకు అసలు రాజకీయాలు తె లి య న ట్టే వుంటాడు. మంత్రులనీ విమర్శిస్తాడు, పత్రికలను తిడతాడు. ప్రజలను మెచ్చపెడతాడు. అదొక రాజకీయం.

ఈమధ్య ప్రముఖతార పద్మిని, రాజకీయాల్లో చేరింది. అదీ కాం గ్రె సు లో- యూత్ కాంగ్రెస్‌లో. యూ త్ కాం గ్రె సు ధన్యమైంది. కాంగ్రెసు సభ్యత్వం సంపాదించింది. ఎన్నికలు వస్తున్నాయి గనక చాలామందిలో రాజకీయ చైతన్యం కలుగుతుంది. అసలు సిసలు దేశభక్తులకు వచ్చే

—తరువాయి 10 వ పేజీలో



సీతారామాంజనేయపిక్చర్స్‌వారి 'సంగీతలక్ష్మి' సెట్‌లో - ప్రభాకర్, జగన్మోహన్, డైరెక్టరు గిడుతూరి సూర్యం, దేవిక (కృష్ణుడు), ఎల్. విజయలక్ష్మి (రాధ), డాన్సుడైరెక్టరు కె. ఎస్. రెడ్డి, అన్నయ్య (కెమెరా)




## చిలకా-గోరింకా

ఇన్నాళ్ళూ ప్రత్యగాత్మలాంటి యువదర్శకులు కొందరు ఆశలురేకెత్తిస్తూవుండబట్టి తెలుగుసినిమాకి త్వరలోనే మంచి భవిష్యత్తుఅంటూ వుండకపోతుందా అనే న మ్మ కం వొ క టి నాలో కొటకలాడుతూవుండేది. మంచి అభ్యుదయ ధోరణికలిగిన ద ర్శ కు డు ప్రత్యగాత్మ. కొంతెవాళ్లు పోమరిగా లొట్టలేసుకొంటూ ఆనందించుకునే సొప్పకట్ట పలాయనవాద చిత్రాలుకాకుండా; ఒక సామాజికదృక్పథంతో, కొం చెం అభ్యుదయధోరణిలో, కొన్ని క ళా త్మ కం గా ప్రాణవంతమైన సమస్యాచిత్రాలను కేటాగా తీసినవాడు ప్రత్యగాత్మ. ఇటీవలతీసిన 'మనుషులు - మమతలు', 'మం చి మ ని షి' చిత్రాల్లో కళాంశాలు మాయమైపోయినా 'భార్యాభర్తలు', 'కులగోత్రాలు', 'పునర్జన్మ'వంటి వుత్తమచిత్రాలనుతీసి క్రమంగా ఒక్కొక్క మెట్టెక్కుతూవచ్చి, తన ప్రత్యేక ప్రతిభ ముద్రను ప్రదర్శింపుతూవచ్చిన దర్శకుడు ప్రత్యగాత్మ.

కాని యీ 'చిలకా-గోరింకా' చూసిన తర్వాత ప్రత్యగాత్మపట్లవున్న ఆ గౌరవం అ మాం తం గా తుడిచేసుకోవడం మన చిత్రకు దిష్టం అని నిర్ణయించుకోవల్సి వచ్చింది- అంత నీరసంగావుందీచిత్రం. తెలుగుసినిమాకు యిక యిప్పట్లో మంచి భవిష్యత్తుఅంటూ వుంటుందనుకోవడం కేవలం మనవెర్రి. అనాకాణీచిత్రాలతోనే మనం సంతృప్తిపడ్తాండాల్సిందేనని తీర్మానించుకోవల్సివచ్చింది - ఇదీ, ఒక్క మాటలోచెప్పాలంటే 'చిలకా - గోరింకా' చూసినతర్వాత నా అభిప్రాయం.


ప్రత్యగాత్మగారు పేరు పెట్టడంలోనే పప్పులో కా లు వే శా డా అనిపిస్తుంది. అన్యోన్యదాంపత్యంగురించి చెప్పాల్సివచ్చినపుడు మనవారు 'చిలకా-గోరింక' అనే పదాన్ని ధారాళంగా వాడ్తుంటారు. చిలక భార్యఅయినట్లు, గోరింక భర్తఅయినట్లు వుదాహరిస్తుంటారు. ఇదేమిటి చిలకకు, గోరువంకకుజాయింటేమిటీఅని మనలాంటివాళ్లు విస్తుబోతూవుంటాం. జీవాలజీశాస్త్రజ్ఞులుకూడా చిలక-గోరింకలకేమిటి దాంపత్యం అనే శంకను వెలిబుచ్చుతుంటారు. అయితే దీనికి మా పాలిక గురువుగారు ఒకఅర్థంచెప్పేవారు- ''చిలకా - గోరింకా అంటే చిలకా-గోరింకకు జాయింట్ అని కాదురా మొద్దబ్బాయ్, పక్షిజాతులన్నిటిలోను ఒక్కగోరింకల్లోను, చి ల క ల్లో నే దాంపత్యం అన్యోన్యంగావుంటుందని,చిలకా గోరింకల్లావుండండని దీవించడంలో అర్థం అదిరా అబ్బాయ్'' అనేవాడు. కన్విన్సింగానే కనపడింది ఆయనవాదం. ఏమైతేనేం, ఇట్లాంటిమూల్యాలు తెల్సుకోవల్సిన అవసరాలులేకుండానే నే టి కా ల పు వా ళ్లు సినిమాదర్శకులైకూర్చుంటున్నారు గనుక ప్రత్యగాత్మగారుకూడా అదే దురభిప్రాయంలోపడిపోయి చిత్రప్రారంభంలో ఒక గూట్లో చిలకా-గోరింకనుపెట్టి టైటిల్సు చూపడం ప్రారంభిస్తాడు.

బం. గో. రె.

పేరులోవుండే భా వా ని కి తగ్గట్టుగానే ఈచిత్రంలో మూడుజంటల చిలకా గోరింకలతో కథ నడుస్తుంది. మొదటిజంట ఎస్వీ రంగారావు-అంజలి; రెండోజంట కృష్ణంరాజు (నూ త్న న టు డు)-కృష్ణకుమారి; మూ డో జ ం ట పద్మనాభం-రమాప్రభ (నూత్ననటి). ఈ మూడుజంటలచుట్టూ మూడుగంటలసేపు కథ నానాతిరుగుళ్లూ తిరుగుతూ అల్లాడుతుంటుంది.

మొదటిజంట ఎస్. వి. రంగారావు-అంజలి; షష్టిపూర్తి వుత్సవంనాడు-'అబ్బా వీళ్ళది ఎంత అన్యోన్యమైన దాంపత్యం' అని అందరూ ముక్కుమీద వేలేసుకొని వుపన్యాసాలు చేస్తుంటే ఓహో అట్లనా అని అనుకోవల్సిందేగాని, ఇట్లా వాచ్యంగాగాకుండా మరో విధంగా వారి అన్యోన్యతనుదాకే సన్ని వేశ కల్పన చేసి చూపివుంటే బాగుండేది. అంజలి భర్తకు రోజూ రాత్రి గ్లాసులోపాలు అందిస్తుంటే రంగారావుఅంటాడు - డైమండన్నా తప్పుపొవచ్చుగాని మన్నుమాత్రం రోజూ టంచన్‌గా పాలుఅందిస్తావుకదా- అని. అట్లనే ఒకసారి క్లబ్‌కు పోతున్నాననిచెప్పి వెంటనే తిరిగొచ్చిన నేను నిన్ను వదిలేసి క్లబ్‌లో యెట్లా వుం డ గ ల్ను అని కా బో లు

—తరువాయి 10 వ పేజీలో



**టి. శ్రీనివాసులు నెల్లూరు**

ప్ర: విజయావారు తెలుగుచిత్రాలు నిర్మించడం విరమించుకున్నారా? నిర్మిస్తున్నారా? ఎలాంటిచిత్రాన్ని నిర్మిస్తారు?

జ: విజయాలాంటి సంస్థకు అపజయాలు లెక్కలోనివికావు. ఈసారి శ్రీ కె. వి. రెడ్డిగారి దర్శకత్వంలో తానసదాన్ని నిర్మిస్తున్నారు. మరో పాతాళభైరవిని ప్రజలు చూస్తారు.

ప్ర: 1965 లో ఉత్తమచిత్రంగా 'అంతస్తులు 'ఎన్నుకొనడానికిరెకమెండేషనా కారణమా? 'అంతస్తులు'కన్న 'మనుషులు-మమతలు' చిత్రం వుత్తమమైనదని నా అభిప్రాయం?

జ: రాష్ట్ర ఎవార్డులకమిటీవారి రెకమెండేషనా అం త స్తు ల కే గ దా! అది కేంద్రంలో, ఫిలింఫేర్ అవార్డులలోను ఎన్నికైందిగనుక గొప్పచిత్రమేననాలి. పోతే 'మనుషులు-మమతలు' ఉత్తమమైనదనేఅభిప్రాయం కొందరికున్నట్లే శ్రీ అనుమోలు వెంకటసుబ్బారావుగారికీవున్నది.

**భాస్కరుడు రామచంద్రపురం**

ప్ర: నేటి సినిమాలు దే శా న్ని, ప్రజలను నాశనంచేస్తున్నాయిఅని నా ఆలోచన. మీ అభిప్రాయం సకారణంగా నిరూపించండి.

జ: ఆ బృహత్తర బా ధ్య త ను రాజకీయ పార్టీలు పై న వే సు కు న్నా యి. సినిమాలు నాశనంచేసేది, చేస్తే, గిట్టే పెట్టుబడిదార్లను, తారాప్యామోహపీడితులనుమాత్రమే.

**వై. కె. మూర్తి కావలి**

ప్ర: పెళ్ళికాక వుద్యోగంచేస్తున్న యువతులకు సంసారంలోని ఔ న్న త్య ం, రక్షణ ఒంటరిజీవితం ఇస్తుందంటారా?

జ: పెళ్ళికాకపోవడం కారణంగా వుద్యోగం చే సే వా రి కి సుఖమూ, శాంతి రెండూవుండవు. అయితే ఉద్యోగం కా ర ణ ం గా అవివాహితులుగావున్నవారికి అది వర్తించదు.

ప్ర: పైకివస్తున్న నా అభిమాన అంగన 'కాంచన' కు మీరచ్చేసందేశం ఏమిటి?

జ: మీ అ భి మా న ం 'కాంచన'పైనా, అం గ న పై నా, ఆమె అదంపైనా? అయినా, పైకిరావలసినవాడు ఇలా అనవసర అభిమానాలు పెంచుకోడం ఆరోగ్యకరమంటారా?

**వెంకటరమణ విజయవాడ**

ప్ర: ఇందిరాగాంధి ప్రధాని అయినదగ్గర నుండి స్త్రీలకు గర్వం ఎక్కువైందంటా. మీరేమంటారు?

జ: ఆమె ప్రధాని అ యి తే ప్ర త్యే కించి వరిగ బెట్టిందేమిటి? ధరలుతగ్గాయా, తిండి దొరికిందా! పౌడర్లు, స్నోలు, సబ్బులు మొదలైన సౌ ందర్యపోషకాల ధరలు కూడా పెరిగిపోయాయి.

— —

గమనిక

ప్రశ్నలను

ఈ క్రిందవున్న కొత్త చిరునామాకు పంపండి:

'యామినీచంద్ర'

12 బి. సుబ్బారెడ్డి స్ట్రీటు,

వెస్టు మాంబళం,

మద్రాసు-33

## ప్రీ ఒకేషనల్ ట్రయినింగ్ సెంటర్ వాకాడు-(నెల్లూరుజిల్లా)

1966—67.

నెల్లూరుజిల్లా, గూడూరు తాలూకా, వాకాడు గ్రామమందు ప్రారంభింపబడి, బీదవిద్యార్థులకు అనుకూలముగా సాంకేతిక విద్యయందు, కేంద్రప్రభుత్వ బాధ్యత క్రింద శిక్షణ ఏర్పాటు కలిగించబడినది. ఈ కేంద్రములో చేరుటకు, ఈ క్రింద నుదహరించిన అర్హతలు గలవారు మాత్రమే అర్హులు.

### విద్యార్హతలు:-

ప్రాథమిక పాఠశాలయందు 5-వ తరగతి ఉత్తీర్ణులై యుండిగాని, 6, 7 తరగతులు చదివి, ఆర్థిక పరిస్థితులవల్లగాని, విద్యయందు ఆసక్తి లేనందునగాని పై చదువులు చదువలేనివారు.

### వయస్సు:-

విద్యార్థుల వయస్సు 11 సం॥ పైన, 14 సం॥ లోపల నుండవలెను. యెట్టి సందర్భములలోను వయస్సు విషయంలో సడలింపులుండవు.

### వయస్సు:-

నెల 1-కి రూ. 10/- ల స్టయిపండు యివ్వబడును.

### వృత్తిపనులు:-

ఈ శిక్షణకాలము 3 సంవత్సరములు. ఫిట్టింగ్, వడ్రంగము, మౌల్డింగ్, వెల్డింగ్, షీట్ మెటల్, సింపుల్ టర్నింగ్ మరియు కమ్మరము అను 7 వృత్తులందు అనుభవముగల ఉపాధ్యాయులతో శిక్షణ ఒసగబడును. (తెలుగు-ఇంగ్లీసు-హిందీ-సాంఘిక శాస్త్రము-విజ్ఞానశాస్త్రము-గణితశాస్త్రము) మొదలగు సాధారణ విద్యల యందు కూడా శిక్షణ యివ్వబడును.

యిట్టి కోర్సు చదివినవారు పై టెక్నికల్ చదువులకుగాని లేదా ఉద్యోగములకుగాని వెళ్ళగల అవకాశములున్నవి.

### దరఖాస్తుఫారము:-

(1) విద్యార్థి పూర్తిపేరు.
(2) తండ్రి లేక సంరక్షకునిపేరు.
(3) విలాసము.
(4) సంవత్సరాదాయము.
(5) విద్యార్థి విద్యార్హతలు.
(6) పుట్టినతేది.
(7) చదువుమానుటకు గల కారణములు.
(8) దరఖాస్తుదారుని సంతకము.

పై నుదహరించిన అర్హతలు గలవారు వివరములు తెల్లకాగితంపై, పై విధముగ దరఖాస్తు పంపుచు 30—6—1966 తేదిన మధ్యాహ్నం 3 గం॥కు వాకాడులో జరుగు ఇంటర్వ్యూనకు స్వంత ఖర్చులతో హాజరు కావలెను.

సెలక్టు కాబడినవారు వెంటనే చేర్చుకొనబడుదురు.

**యమ్. జనార్దనరెడ్డి,**
కరస్పాండెంటు.

---

### కొత్తగూడెం డి॥ ము॥ కోర్టులో

O. S. No. 34 of 1966.

కందిమళ్ళ వెంకట్రామారావు —వాది.

శ్రీ పానుగోటి యస్. రంగారావు S/o లేటు పానుగోటి ముద్దువెంకటరంగరాయునంగారు, వయస్సు 30 సం॥ ములు, భూస్వామి - కాళహస్తి. చంద్రగిరి తాలూకా .... —ప్రతివాది.

వాది ప్రైయింటు పరిహారం నిమిత్తము దావా వేసినారు. గాన సదరు దావాలో మీరు హాజరగుటకు నోటీసు నిమిత్తము 24—6—1966 తేదికి వాయిదా వేసినారు. సదరు తేదీ పగలు 11 గం॥కు మీరుగాని, మీ తరఫున వకీలుద్వారాగాని హాజరై ఆక్షేపణలు తెల్పుకొనని యెడల మీ పరోక్షమందు విమర్శచేసి తీర్మానింపబడును.

—M. అచ్యుతరామశాస్త్రి-అడ్వొకేటు

---

## చిత్రసమీక్ష

(9-వ పేజీకొరవ)

అంటాడు. ఇంకోసారి ఎస్వీరంగారావు వీణ వాయిస్తూ పాటపాడుతూవుంటే అంజలిదేవి ఆనందించేస్తున్నట్లు కూర్చొంటుంది. ఇట్లాంటి పొడి సన్నివేశాలనుబట్టి మనం అర్థం చేసుకోవాలి వీళ్ళదాంపత్యం ఎంతో అన్యోన్యమైంది, వీళ్ళమధ్య ఎంతో అంతులేని ప్రేమవుందిఅని. వీళ్ళ అన్యోన్యతను, ప్రేమమయతను వెల్లడిచేసే ప్రాణవంతమైన సన్నివేశాలు వొకటి రెండు చూపివుంటే గంభీరంగా వుండేదేమోనని పిస్తుంది.

ఇక రెండోజంట – యువజంట కృష్ణంరాజు-కృష్ణకుమారిలు అధునాతన చిలకా గోరింకలు. కృష్ణకుమారేమో లైఫ్ ఇన్సూరెన్సు ఏజంటు. కృష్ణంరాజేమో రమణారెడ్డి (లక్షాధికారే అనుకోవాలి) కొడుకు, లక్షాధికారిబిడ్డ గాబట్టి పనిబాటావున్నట్లు లేదు, ప్రేమించుకొంటూ, గోళ్ళు గిల్లుకుంటూ కూర్చోవడం మినహా. వీళ్ళిద్దరూ ప్రథమచూపులోనే 'లౌ' చేసుకొంటారు. ఇక్కడో ప్రేమ త్రికోణం ప్రవేశపెట్టి కథనడిపిస్తాడు దర్శకుడు.

కృష్ణంరాజుకు వానంతి (ఎస్వీ రంగారావు యిలాకా అమ్మాయి)ని యిచ్చి వివాహం చేయాలని వాళ్ళవాళ్ళ యిలాకా పెద్దవాళ్ళుఅనుకొంటూవుంటారు. వానంతి కృష్ణంరాజును వల్లమాలినంతగా ప్రేమిస్తుంది, వానంతి అంటే కృష్ణంరాజుకు ఎందుకనో విరసంగానే వుంటుంది. కృష్ణంరాజు-కృష్ణకుమారి రోడ్డుమీద ప్రథమచూపులోనే 'లౌ' చేసుకున్నతరవుగా పార్కులకువెళ్ళి, గోల్కొండకు షికార్లువెళ్ళి, చెట్టాపట్టాల్ పట్టుకొని డ్యూయెట్లు పాడుకొంటున్నట్లు చూపినందువల్ల వీళ్ళిద్దరూ బలే యిదిగా 'లౌ' చేసుకొన్నారనే అభిప్రాయాన్ని, ప్రేక్షకులలో వొక నిశ్చితాభిప్రాయాన్ని సునాయాసంగా కల్గించేస్తాడు దర్శకుడు. పెళ్ళిచేసుకుందామనే బాసలు కూడాచేసుకొని వాగ్దానాలుచేసుకొంటారు. కృష్ణంరాజు, కృష్ణకుమారిని యెందుకు 'లౌ' చేస్తాడోకూడా చెప్పేస్తాడు – ఆమె నడక చాల అందంగా వుంటుందట, అందుకని.

కథ యీ దశకు చేరుకున్నతర్వాత కృష్ణకుమారి సైకిల్ తొక్కుకుంటూ కారుకు గుద్దుకొని యేక్సిడెంటులో కాలు పోగొట్టుకొని కుంటిదైపోతుంది. ఆమె అందమైన నడకనుచూసి ప్రేమించాడు గనుక, ఇప్పుడు ఆ నలు నడవనేలేని కుంటి కృష్ణకుమారిని మునపటిలాగా ప్రేమించగలడా? పెండ్లి చేసుకోగలడా? అనే'పజిల్'ప్రేక్షకులుముందుపెట్టి కథను మంచి రసకందాయంలో వదేస్తాడు.

ఆఖర్లో కుంటి కృష్ణకుమారి ఎస్వీరంగారావు వంచన చేస్తుంది, అంటే ఆయనరెండోభార్యగానేవుంటుందనేఅపోహపడి, అనుమానపడి, అసహ్యించుకొని, కడకు అనుమానం పోగొట్టుకొని కుంటిదైతేనేం మనసు మంచిదని తెలుసుకొని పెండ్లిచేసుకుంటాడుకృష్ణంరాజు. వానంతికూడా వొప్పేసుకొని తన ప్రేమనుత్యాగం చేసుకుంటుంది. ఇదీసంగతి! ఇతివృత్తంలో కొత్తదనంలేదు, ట్రీట్‌మెంట్‌లో నిండుదనంలేదు. ఇట్లాంటి బాపతు ప్రేమల్నూ, అనుమానాల్నూ మనం ఈపరకు యెన్నో సినిమాల్లో చూశాం.

ఏమైనా ఒక్క ప్రేమే గదా మన సినిమావాళ్ళ కథావస్తువు! ఇంగ్లీషులో 'లవ్', తెలుగులో ప్రేమ–అనే ఒక్క మాటే- మన సినిమావాళ్ళకు బోలెడన్ని ఇతివృత్తాల్ని ప్రసాదిస్తూనేవస్తున్నది. అయితే ఆ ఒక్క ప్రేమనే ఆఖరుదాక మన తెలుగుప్రేక్షకులు నూతనరే దురభిప్రాయంతో మనవర్శకులు కొంతహాస్యాన్ని కూడా కలుపుతుంటారు.

అట్లాంటిహాస్యాన్ని పద్మనాభం (నాటకాలరాయుడు పినిసెట్టి కొడుకు) – రమాప్రభ (రమణారెడ్డికూతురు) ప్రేమజంట కేవలం హాస్యజంటగా చాల గమ్మత్తులు చేసుకుంటూ, నానాగందరగోళంచేసి ఆఖరుకు పెండ్లిచేసేసుకొంటారు.

ఎంతసటీను ఇతివృత్తమైనా ఒకందుకు మెచ్చుకోవాలి. చిత్రీకరణ యెక్కడా మరీ మోతాదుమించిపోయి అసభ్యంగానూత్రం లేదు–ఆఖర్న రంగుల్లో స్వప్నదృశ్యం తప్ప! చిత్రమంతా కాస్త సంస్కారపూర్వకంగానే చిత్రీకరింపబడినట్లున్నా 'డల్' గానేకొనసాగింది. ఇన్నివేలమీటర్ల పొడవుగలచిత్రంలో ఒక్క అంగుళంలోనైనా ప్రత్యగాత్మ దర్శకుడుగా తనప్రతిభను వెల్లడిచేసేమట్టం రాకపోతుందా, జోహార్లు చెప్పుదాం-అని అనుకుంటే అట్లాంటిఘట్టం ఏ ఒక్కఅంగుళంలోనూ రానేలేదు!

ఇక రాజేశ్వరరావుగారి సంగీతం – మల్లీశ్వరిలాంటి గొప్పచిత్రాలకు గొప్ప సంగీతాన్ని ప్రసాదించిన మహామహుడు గదా ఒక్కపాటలోనైనా ఆ గొప్పదనం కనపడకపోతుందాఅనుకుంటే ఆయనలో వుండిన ప్రతిభకూడా అదిరైపోయినట్లే అనుకోవాలి. నూతన్‌చేత ఒకబ్యాగ్రౌండు పాటపాడిస్తాడు దర్శకుడు. నూతన్ హిందీ సినిమారంగంలో మంచినటిగా పేరుండికాని పెద్ద పాటగత్తెగా పరిగణించాల్సినపనిలేదు. అయినాసరే ఆమెచేత తెరవెనుకనుండి ఒక పాట పాడిస్తాడు. పాటలు పాడిన మిగతావాళ్లందరిపేర్లూ టైటిల్స్‌లోచూపి ఈ మెను మాత్రం ఫోటోతోసహా చూపుతాడు. పరప్రాంతాలవారిపట్ల మనంచూపే దీవ్‌దివర్కి యిది చిహ్నం. అంతే. అయితే వున్నమాట చెప్పాలి- ఆమె స్పుటంగా పాడిందిగాని పెద్ద ప్రత్యేకత ఏమీలేదు!

ఇక ప్రత్యగాత్మగారు ప్రవేశపెట్టిన కొత్తనటీనటులు–పాతవాళ్లతో విసిగివేసారిపోయివున్నాం గనుక నటించినంతవరకు బాగానే నటించారని చెప్పాలి-మన సినిమాలబాపతు ప్రేమదృశ్యాల్లో నటించడానికి స్కోపు వున్నంతవరకు బాగనే నటించారని చెప్పాలి.

మొత్తానికి ప్రత్యగాత్మగారూ! చాల 'డిసపాయింట్'చేశారు. మొన్నటి 'మంచిమనిషి'లోను, నిన్నటి 'మనుషులు–మమతలు'లోను, ఇవాళ్టి ఈ 'చిలకా–గోరింక' లోను మీమీద మేము పెట్టుకున్నఆశల్ను వమ్ముచేశారు.

ప్రత్యగాత్మ ఈచిత్రానికి 'దర్శకులే' కాకుండా 'నిర్మాత'కూడా! స్వంతచిత్రంలో స్వంతప్రతిభయేమీ గోచరంకాలేదు. నవోదయవారు విడుదలచేశారు. ఈచిత్రాన్ని గురించి చెప్పవల్సినఅంశాలుయివే.

—

## చిత్ర జగత్

(9-వ పేజీ కొరవ)

తరం జనం గూర్చి ఆలోచన వుంటుంది. రాజకీయ నాయకులకు వచ్చే ఎన్నికల పైననే ఆసక్తి. ప్రచ్చేతరాలు, జనాలు ఏమైనా బాధలేదు వారికి. పేరు ప్రతిష్ఠలున్నవారు, అవి కావాలనుకునేవారు అధికార పక్షంలోనే చేరుతారుమరి. ఎన్నికలు వచ్చినా, రాకపోయినా, కనీసం ప్రయోజనాలు సాధించుకోవచ్చు. నటీనటుల కీర్తిని ఈరోజు అందరూ శ్లాఘిస్తారు. రేపు అందరూ మరచిపోతారు.

### రూపాయివిలువ తగ్గడంవల్ల పరిశ్రమకు, పత్రికలకు నష్టం

రూపాయివిలువ తగ్గించడంవల్ల దేశానికి ఏదో మహోపకారం జరుగుతుందని, 'వెన్నెలలో, వెండిగిన్నెలో, వేడిబువ్వ' తినిపిస్తామని ఆర్థికమంత్రి సచీంద్రచౌదరి, ప్రధాని ఇందిరా ప్రియదర్శిని వగైరాలు శ్రమపడి ఓదార్పుమాటలు చెపుతున్నా, ఆమాటలు పెదాలపైనుండే వచ్చాయని, హృదయపూర్వకంగా అంటున్నవికావని జనం పసిగట్టేశారు. రూపాయ మారకం విలువ తగ్గడానికి, వంకాయలధర పెరగడానికిగల అనుబంధాన్ని మన ఆర్థికవేత్తలు నిర్వచించలేదుమరి.

సినిమా పరిశ్రమంటే ముప్పాతిక భాగం విదేశాలపై ఆధారపడ్డది. నెగటివ్, పాజిటివ్, సౌండ్ ఫిలిం, స్టుడియో బల్బులు, కెమెరాలు, మేకప్‌సామగ్రిఅన్నీ విదేశాలనుండి రావలసిందే సినిమా పరిశ్రమలో నాటునరుకు–నటీనటులు, సాంకేతికబృందం. రూపాయవిలువ తగ్గడంవల్ల నెగటివ్ ఫిలింరోలు రూ 275 లు వున్నది రూ 400 లకి పెరిగింది. అంటే సూటికి 50 పంతులు పెరిగిందన్నమాట. రంగు చిత్రాలు తీసేవారు, వారిచిత్రాలను విదేశాలలో ప్రదర్శించగా వచ్చిన మొత్తంలో 75 శాతం వరకు దిగుమతి చేసుకోవచ్చు. అదీ రోలు రూ 900 వుంటే కలర్ ఫిలిం రూ 1300 పెరిగింది. ఈ రూపాయివిలువ మారకంవల్ల వర్ణచిత్ర నిర్మాతలేకాదు, తెలుపు, నలుపు చిత్రాలు తీసేవారు ఇక్కట్లకు గురికాకతప్పదు.

సినిమా పరిశ్రమను ప్రత్యక్షంగానో, పరోక్షంగానో నమ్ముకొని బ్రతుకుతున్న చిన్నచిన్న సినిమా పత్రికలు ఉన్నాయి దేశంనిండా తామరతంపరగా. నాలుగైదు నిర్మాణ సంస్థలకు బాకావదుతూ కొన్ని బ్రతికితే, నలుగురైదుగురు నటీనటులకు భజనచేస్తూ మరికొన్ని బ్రతుకుతుంటాయి. తమిళనాడులో ఇలాంటి పత్రికలు 80 దాకా వున్నాయి. తెలుగులో అంత దారుణంగాలేదు. రూపాయివిలువ తగ్గింపువల్ల విదేశాలనుండి వచ్చే న్యూస్‌ప్రింట్ ధర పెరిగే అవకాశంవుంది. అయితే న్యూస్ కాగితంమీద పన్ను వేయం అని ప్రభుత్వం అన్నది. వేయకపోయినా 45 శాతం అదనంగా ధర చెల్లించాలిగా. ఇప్పుడు టన్ను 920 రూపాయలకు లభ్యమయ్యే కాగితం రూ 1466 అవుతుంది.

చిన్నపత్రికల మనుగడే చాలాకష్టంగా వున్న సమయంలో ఈ కాగితంధర పెరగడం, గోరుచుట్టుమీద రోకటిపోటుపోటు లాంటిది. ఇప్పటికే ప్రెస్‌చార్జీలు, బ్లాకుల తయారీచార్జీలు వగైరా విపరీతంగా పెరిగాయి. పత్రికల ధరలు పెంచుకోమని ప్రభుత్వం చెప్పింది. నాలుగైదు పైసలు పెంచి, రెండునెలలు కాలేదు. ఇప్పుడు 50 శాతం కాగితం పెరిగింది. అంటే పత్రికల ధరలుకూడా కనీసం 50 శాతం పెంచాలి. పోనీ పెంచుతారాఅంటే, దేశంలో కరువు, కాటకాలవల్ల ప్రజలలో పత్రికల కొనుగోలుశక్తి తగ్గిపోయింది. ఇప్పటికే పత్రికల సర్క్యులేషన్ పడిపోయింది. దేశవ్యాప్తంగా ఈ పద్ధతిలో ధరలుపెంచి దండగపడడంకన్న ప్రభుత్వం ఏవేవో సౌకర్యాలుకలిగిస్తున్నదని ఎండమావులవెంట పరుగెత్తడంకన్న పత్రికలుమాని మరోవృత్తికిదిగడం మేలు అనిపిస్తుంది. ఈ హోరుగాలికి ఎన్ని నిలబడి తలయెత్తుతాయో చూడాలి.

చిన్నపత్రికలకు సహాయంచేసేనిమిత్తం ప్రభుత్వం ఒక వుపసంఘాన్ని నియమించింది. వారు చిన్నపత్రికలకు ప్రభుత్వంయొక్కప్రకటనలు యివ్వాలని, న్యూస్‌ప్రింట్ అందచేయాలని, ప్రెస్‌సౌకర్యాలు కలిగించాలని సిఫార్సుచేశారట. కాని ఆచరణలోయేమీ కనిపించవు. కోడిపిల్లలకు అందకుండా ఎగరేసుకపోయే రాబందులెన్ని?

—

## కావలికాల్వ సభ

(4 వ పేజీ కొరవ)

లలో ఆవేదన, ఆగ్రహం, నిరుత్సాహం, నీరసం అన్నీ ద్యోతకమయ్యాయి. శ్రీ తేనేటి వెంకటరామయ్యకూడా ఆదే ధోరణిలో మాట్లాడారు.

విప్లవనాయకులు కావలి సభలో క్రొత్త సినాదాన్ని ప్రారంభించారు. బ్రహ్మానందరెడ్డిగారి నాయకత్వాన్ని కూలద్రోయుటకు కుట్ర జరుగుతున్నదని, న్యాయపాలనకు వారి నాయకత్వాన్ని సుస్థిరం చేసుకోవలసి వున్నదని చెప్పారు. శ్రీ బండ శేఖరరెడ్డిగారు మాట్లాడుతూ కావలికాల్వ వంటి ఇరిగేషన్ పనులు, విద్యుచ్ఛక్తి లోటు వీటి విషయంలో వున్నసంగతి అడిగితే త్రాగించి తనపైకి పంపుతున్నారని, ఈమధ్య ఒక పెళ్ళిలో ఒకపెద్ద మనిషి తనపై లారీ ఎక్కించి చంపేస్తానని బెదిరించడంకూడా జరిగిందనిచెప్తూ, వీటిని మీరు హర్షిస్తారా అని ప్రజలను సూటిగా ప్రశ్నించారు. న్యాయపాలనకు బ్రహ్మానందరెడ్డిగారి నాయకత్వాన్ని సుస్థిరం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. శ్రీ. సి. కొండయ్యగారు ఒడిదుడుకులు లేకుండా, విసుర్లు-దూషణలు లేకుండా, గంభీరమైన ప్రసంగమే చేశారు. కావలికాల్వను నాల్గవ ప్రణాళికలో చేర్చుటకు, మొదటి సంవత్సరమే దానిపని ప్రారంభింప చేయుటకు ముఖ్యమంత్రి ఒక రకంగా హామీ ఇచ్చారని, ఈనెల 26 తేది రాయబార వర్గం ముఖ్యమంత్రిగారిని కలుసుకోబోతున్నదని చెప్తూ, కావలికాల్వకు సంబంధించి ప్రభుత్వ కార్యదర్శినుండి వచ్చిన జాబును చదివి వినిపించారు. కావలికాల్వకు పెన్నలో నీరు లేదనే శ్రీ పి. సి. సుబ్బారెడ్డిగారి మాటను ప్రస్తావించి; కనుపూరు కాల్వకు నీళ్లు ఇవ్వగలిగిన పెన్నానది, కావలి కాల్వకు ఇవ్వలేదా అని ప్రశ్నించారు. తామంతేనే పేపనైనా జరగాలని, లేకుంటే ఆపేరు ప్రతిష్ఠలు ఇంకొకరికి పోతాయనే ఈర్ష్యాసూయలతో కొందరు కావలికాల్వ వంటి పనులను పడగొడుతున్నారంటూ; నెల్లూరు ఎర్రులరేవు సంగంవద్ద సర్వేపల్లి కాల్వపై బ్రిడ్జినిర్మాణానికి అనుమతి ఇవ్వకుండా కొందరు ఏవిధంగా అడ్డుపడింది వివరించారు. నెల్లూరు శాసనసభ్యుడుగా తనకు, మునిసిపల్‌మంత్రిగా చెంచురామానాయుడుగారికి మంచిపేరు వస్తుందని ఆ విధంగా అడ్డుపడినారని కొండయ్య విమర్శించారు. దేశానికి శ్రీమతి ఇందిరాగాంధీ-కామరాజ్‌ల నాయకత్వం, రాష్ట్రానికి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారి నాయకత్వము అవసరమని, ప్రజలు వాటిని కాపాడుకోవాలని కోరారు.

శ్రీ వి. బి. రాజు ఆహారసమస్య, రూపాయివిలువ తగ్గింపు మున్నగు విషయాలను తర్కిస్తూ, నాయకత్వాలను పడగొట్టాలనే మనస్తత్వాన్ని తెగనాడారు. ఆఖరున శ్రీ తిమ్మారెడ్డిగారు మాట్లాడుతూ 54 గ్రామాలకు చెందిన 59 చెరువులకు పారుదలనిచ్చే కావలికాల్వను వెనకబడేసినందుకు విచారాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌లో చేవచచ్చిన ముసలివాళ్లు ఎక్కువయ్యారని, యువకులు ఎక్కువగా రావాలంటూ; యువకుల్లోకూడా కొందరు సన్నాసులున్నారని, సరిగా నడచుకోకుంటే అలాంటివారికి బుద్ధి చెప్పాలని అన్నారు.

శ్రీ గాదిరాజు కాశయ్య ధన్యవాదాలు చెప్పారు. శ్రీ కలికి యానాదిరెడ్డి ప్రభృతులు ఈ కార్యక్రమాన్ని చక్కగా ఏర్పాటు చేశారు.

— — —మా. వి.

---



### ప్రకటన

నా తండ్రి బొన్నవాడ రాజయ్య కుమారుడు బొన్నవాడ నరసయ్య పేరుతో పిటారు చిన్నయ్య తాలూకు నెల్లూరుటౌను బారెక్సుకు తూర్పు రాకలిపేటలో మునిసిపల్ వార్డు నెం. 17 రు, డోర్ నెం. 306 రుగల యింటిని కొనుగోలుచేసుకొని యుండిన విక్రయపత్రము ఎక్కడనోపోయినది. కాబట్టి సదరు పత్రము ఎక్కడైనా వున్నప్పటికి నన్ను యెంతమాత్రము బద్ధపరచజాలదు అని యిందుమూలమున తెలియచేయడమైనది.

ఇట్లు,
బొన్నవాడ అయ్యస్వామి–నెల్లూరు

# శివారెడ్డి పద్యాలు

### రాష్ట్రరాజకీయం

ఆంధ్రరాష్ట్రమునకు అవసానకాలమ్ము
దాపరించె టైము దగ్గఱకొచ్చె
రావవుండు మాన్పరాదు, కేన్సరువ్యాధి
నయముగాదు డబ్బు వ్రయము అంతె!

నంజీవరెడ్డిగ్రూపు, నంజీవయ్యగ్రూపు,
కామరెడ్డిగ్రూపు, పి. సి. గ్రూపు
గ్రూపు పాలిటిక్సు గుల్లారిపోతుంది
తెలుగుసీమ శేదా తిప్పలొచ్చె!

కాంగిరేసుపార్టి కష్టసాధ్యము రేపు
ఎన్నికల్లో గట్టుకెక్కదేందొ,
మునుగలేసుకోని మూలగూర్చుంటారు
మంత్రులెల్ల, తిరుగుమాటలేదు.

అందఱు పెత్తనదార్లే,
అందఱునాయకులె, లేడు ఆద్యుడొకరు ఛీ
గందరగోళము, దేశము
ముందుకొచ్చెచూవులేదు మునలముబ్బెగా

బయటబడితిమెట్లొ బానిసత్వమునుండి,
ఆంధ్రరాష్ట్రమొచ్చి అవతరించి
పద్దినాలుగాల, పద్దిగ్గబ్రతకండి
పెనుగులాడకండి పెద్దలార!

### పొరపాటు (ఇనమడుగు)

పొయినశడవ నేను పొరపాటుబడ్డాను
పొరబట్టినాను పత్రికల్లో
కుట్టుకారు ఎట్లొ కెట్టి ముందుకువచ్చె
హైసుకూలు వెంట్నె అయిపోయింది!

మంచిచూవుజూస్తె మాట్లాడు ప్రెసిడెంటు,
చెయ్యిజేసుకుంటె చేరుమేను,
సహకరిస్తె ప్రజలు సాధింపగారాని
కార్యమొకటిలేదు కలిసివస్తె!

ఋణమొవణమొ మీరు తోచింది దయచేసి
పాల్గొనండి వచ్చి పౌరులార!
అతిశయోక్తిగాదు హైస్కూలు బిల్డింగు
పైకిలేచిపోద్ది పద్దినాల్లో!

అరిగిపోద్ది త్వరలొ అన్నదానంజేస్తె,
కరిగిపోద్ది డబ్బు కనకమిస్తె,
అరిగికరిగితరిగి మురిగిపోనిది విద్య
దాన్నిమించి వేరు ధర్మమున్నె!

ధనధాన్య సంపదల్లో
వినయంలో, వితరణంలొ విజ్ఞానంలో
ఇనమడుగ! చుట్టుపక్కల
నినుగొట్టే చెయ్యిలేదు నెందాతవట్టూ!

## కూనిరాగాలు

(5వ పేజీ తరువాయి)

అనధికారుల సంగతి యిలావుంటే అధికారులు, ఆఫీసర్ల సంగతి మరోలా వుంది. మొన్నొకరోజున ట్రంకు రోడ్డో నిలబడివుంటే, ఒక హోటల్ ముందర ఒక గవర్నమెంటువారి జీప్ వొకటి ఆగి ప్లేట్లల్లో, ప్యాకెట్లో కాఫీ, టిఫిన్లు పుల్లుగా నింపుకొని వెళ్తున్నది. అందులో వొకరిద్దరు గుమాస్తాలుకూడా వున్నారు.

అందులో వొకగుమాస్తా మనకిష్టుడు గనుక అడిగాను – ఏమిటికథ? – అని. ఆయన వినుగ్గా చెప్పాడు–"అ, ఏముంది గురూ! హైదరాబాదునుండి ఫలానా అధికారి వచ్చివున్నారు, బంగళాలో విడిది చేసివున్నారు, మా ఆఫీసు ఇన్‌స్పెక్షన్ కోనమట! ఆయనకు మేము చేయాల్సిన నప్లయ్యి యివన్నీ. ఈనెల మా జీతాల్లో అయిదోవంతు ఇందుకు సమర్పయామి!"– అని తమగోడు వెళ్లబోసుకున్నాడు.

ఒకఅధికారి టూరుకు వచ్చాడంటే టూర్‌లో వున్నంతవరకు ఆయనకు అన్ని ఏర్పాట్లు చిన్నవుద్యోగస్తులు తమ సొంత ఖర్చులు పెట్టుకొని సమకూర్చాల్సిందే. స్నానానికి వేడినీళ్ళకావాలంటే తమ డబ్బులుపెట్టి కట్టెలుతెచ్చి వేణ్ణీళ్ళుకాయించి యివ్వాల్సిందే. సాయంత్రం సినిమాకు వెళ్ళాలంటే టాక్కసీటిక్కట్లుకూడా తమ డబ్బులు పెట్టితెచ్చివ్వాలి. ఇదివరన! చిన్న వుద్యోగస్తులు తమ చిన్నజీతాల్లో ఇవన్నీ నర్దుబాటుచేసి ఆయనసందార్భవిలాసాలను యేర్పాటుచేయాల్సిందే. ఆయనకు టి.ఏ.ల కింద వగైరాలకింద బత్తాలు ప్రభుత్వమే దండిగా యిస్తున్నా చిన్నవుద్యోగస్తులు ఈ ఖర్చులు భరించుకోవాల్సిందే!

ఒక మండలాధికారి జీపులో ఒక తాలూకాకువెళ్లి రహదారి బంగళాలోవిడిది చేశాడంటే ఆ చిన్నవుద్యోగస్తులు ఆయనకు సర్వసౌకర్యాలు సమకూర్చాల్సిందే! పంచభక్ష్య పరమాన్నాలు, ఆయనకేకాదు, ఆయన పి. ఏ. కు, ప్యూనుకు, యింకా యింకా వగైరా మందిమార్బలానికంతా తామే, తమ స్వంతఖర్చులతో యీనదుపాయాలన్నీ సమకూర్చాలి. ఆమంది మార్బలమంతా టి. ఏ. ల క్రింద ప్రభుత్వంనుండి లాగాల్సిందే! ఇదివరన! ఇంకా కొందరధికారులున్నారు. అది మామూల తాలూకా గ్రామమైనా భోజనానంతరం ఆపిల్ పండ్లు, ఆపిల్ పండువంటి....వగైరా విలాసాలన్నీ చిన్నవుద్యోగస్తులే సరఫరా చేయాలి. చేయాలిఏమిటి? చేస్తున్నారు. చేస్తున్నారుయేమిటి? చేయనిదే తమకు వుట్టగతులుండవు. మొన్న వొక మండలాధికారి తన మామూలు మందిమార్బలంతో వొక తాలూకా రహదారి బంగళాలో వొక్కరోజు విడిది చేసినందుకు అయిన మొత్తంఖర్చు రు. 48 లు, అక్కడి చిన్నవుద్యోగస్తులే భరించుకోవల్సివచ్చిందంటున్నారు. పెద్దఆఫీసర్లు, వుద్యోగస్తులు తమ టి. ఏ. లు జోబులో వేసుకోవడం తప్ప యీ బాధలేవీ గమనించరు. చిన్న వుద్యోగస్తులు వీటిని భరించడంతప్ప ప్రతిఘటించనూ లేరు. అందువల్లనే గదా నేడు అధికారుల్లో, వుద్యోగస్తుల్లో అనేక అనారోగ్యకర ధోరణులు ప్రబలుతున్నవి.

---

## పెండ్లిండ్లు

(8వ పేజీ తరువాయి)

### రాజ్యలక్ష్మి – రామచంద్రయ్యనాయుడు

ఇదీ ఒక పంచాయతీరాజ్య వివాహమే. దాదాపు జిల్లాలోని పంచాయతీరాజులు–అంటే పంచాయతీ అధ్యక్షులు మొదలు, జి. ప. ఛైర్మెన్‌వరకు – హాజరైన పెండ్లి. శాసనసభ్యులుకూడా పెక్కుమంది విచ్చేసిన కళ్యాణం. అహూతులు వేలసంఖ్యలో హాజరైన పరిణయం.

వధువు–వింజమూరు అధ్యక్షుడు, జి. ప. వైస్‌ఛేర్మెన్ శ్రీ గొట్టిపాటి కొండపనాయుడుగారి కుమార్తె సౌభాగ్యవతి రాజ్యలక్ష్మి; వరుడు–ఆత్మకూరు తాలూకా గొల్లపల్లి, స్వర్గీయ రావి బాలకృష్ణయ్యనాయుడు కుమారుడు ఆయుష్మంతుడు రామచంద్రయ్యనాయుడు. వీరి పరిణయం 10 తేది కావలి తాలూకా చింతలపాలెంలో అహూత సమ్మర్దంగా, ఆడంబరంగా జరిగింది.

### సి. ఎస్. రావు–మీరారాణి

అనంతపూరు సహకారిసేటు బర్తి శ్రీ సి. రంగనాయకులుగారి కుమారుడు, విద్యాధికుడు–అటవీశాఖ అసిస్టెంటు కన్సర్వేటరు శ్రీ సి. ఎస్. రావు, ఎం. ఎస్‌సి., ఎ. ఐ. ఎఫ్. సి. కి–డిప్యూటీ కలెక్టరు శ్రీ బి. వి. చలపతిగారి తనయ బి. ఏ. విద్యార్థిని సౌభాగ్యవతి మీరారాణితో– 9 తేది రాజమండ్రి దానవాయిపేటలోని వధువు గృహంలో కళ్యాణమహోత్సవం జరిపారు.

### స్వతంత్రపార్టీ పెండ్లి

స్వతంత్రపార్టీ వాడయినా, రంగాజీని దేవుడుగా ఆరాధించేవాడయినా; రాజకీయాలను, సమస్యలనుగూర్చి స్వతంత్రంగా ఆలోచించి, అవగాహన చేసుకొని, మంచి–చెడు విచక్షణచేయగల యువకుడు; ఉదయగిరి తాలూకా రాజకీయాలకు విశిష్ట కేంద్రమైన సరవాద పంచాయతీ అధ్యక్షుడు; నిష్కపటి, సహృదయుడైన మిత్రుడు శ్రీ మాదాల తిమ్మయ్య, బంధురికాలేకాక రాజకీయంగాకూడా సోదరుడైన శ్రీ గోవిందయ్యకు – శ్రీ వులవర్తి మాలకొండయ్యగారి పుత్రిక సౌభాగ్యవతి కొండమ్మతో, 12 తేది తమస్వగృహంలో పరిణయమహోత్సవం జరిపారు.

### కృష్ణరావు–సుగుణ

ఆత్మకూరు స్వస్థానీయుడు, అనంతసాగరం రివిన్యూ ఇన్‌స్పెక్టరు శ్రీ జి. ఎస్. కృష్ణరావుకు; మినగల్లు శ్రీ ముక్కర సుబ్బరామానాయుడుగారి కుమార్తె సౌభాగ్యవతి సుగుణకు గత 29 తేది నెల్లూరు శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో వివాహం జరిగింది.

### మాణిక్యం–ప్రసాదరావు

కావలి ప్రముఖన్యాయవాది శ్రీ శ్రీరామమూర్తిగారి తనయ, విద్యావతి, సౌభాగ్యవతి మాణిక్యం బి. ఎస్‌సి. కి; భారత వైమానిక దళంలో ప్లయింగ్ ఆఫీసరుగా వున్న శ్రీ బి. ప్రసాదరావు బి. ఇ. కి, 1 తేది కావలిలోని శ్రీ లక్ష్మీకాంతస్వామి వారి ఆలయంలో పరిణయ మహోత్సవం జరిగింది.

---

## ఒంగోలు వార్తలు

(5వ పేజీ తరువాయి)

గుంటూరుజిల్లాలో మొట్టమొదటుసారిగా అమ్మనబ్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొన్న 3 తేదిన డాక్టరు ఇ. థియోడర్ కింగ్ గారిచే 'లూప్' క్యాంపు యేర్పాటు చేయబడింది. ఒంగోలు ప్రభుత్వ ఆసుపత్రి అసిస్టెంట్ సర్జన్ డాక్టరు శ్రీమతి ఇ. టి. సుశీలాకింగ్, ఒంగోలు సి. యం. హాస్పిటల్ డాక్టరు కుమారి వసంతి, కుమారి కాన్వె గారలుకూడా పాల్గొన్నారు. దాదాపు 40 మంది స్త్రీలకు 'లూప్'లు, కుటుంబ నియంత్రణ సాధనాలు పరిచయం చేయబడినాయి. కొరిశపాడు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ టి. రామయ్య ప్రారంభోత్సవం చేయగా బి. డి. ఓ. శ్రీ ఎస్. శ్రీరామమూర్తి అధ్యక్షత వహించారు. ఈ మొదటి 'క్యాంపు' మొత్తానికి జయప్రదంగానే జరిగినట్లున్నది.

• • •

రూపాయవిలువ తగ్గడంతోడనే ఒంగోలులో వేరుశనగనూనె కిలోగ్రాముకు 25 పైసలు పెరిగింది. రిఫైన్డు ఆయిలుడబ్బా రు. 67 ల నుండి రు. 90 లు దాకా పెరిగింది. మిరపకాయలు, పప్పులు ధరలు కూడా పెరిగాయి. వీటిని ఆరికట్టేనాథుడే వున్నట్లులేదు.

• • •

ఒంగోలు తాలూకా తిమ్మసముద్రం హైస్కూలులో యీ సంవత్సరం ఎస్. ఎస్. ఎల్. సి. కి 34 మంది విద్యార్థులు కూర్చోగా 34 మందీ ప్యాసైనారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ పోలవరపు పున్నయ్యకృషి అభినందనీయం. వీరు గత సంవత్సరమే హెడ్మాస్టరుగా ప్రమోటు చేయబడినారట.

---

**In the Court of the Subordinate Judge Ongole**

O S. 30 of 63 E. P. 263 of 65 K, Gangadharam Chetty and another —D- Hrs. Plaintif.

Koppolu Varadaiah —J. D. R. Defendant.

Schedule of property attached to the decree going to be sold in the above suit.

1. Narasaraopet District Registration Addanki sub-registration in South Addanki village. Patta No, 6/255 S. No. 1909 Ac. 5-16 cents bounded by.- East: Dharmavarapu Ramaiah, Jalaiah. South: Narra Venkaiah and other land. West: Kotapothula Kondaiah land. North: Dharmavarapu Akkaiah, Singaraiah and other land: upset price Rs. 4000/-.

2. Patta No. 223-363 S. No. 1907 Ac. 5-74 cents. East: K. Kondaiah, South: Narra Venkaiah, West: Addanki Hanumaiah, North: Dharmavarapu Singaraiah and other. The trees standing in the suit mortgaged land and water Rights. Upset price Rs 4500. Encumbrance. Item 1&2 mortgaged to south Addanki Co-oprative Bank for Rs. 1000 payable with interest at Rs.6½ percent per annum bythedefendant on 6-8-51. Which was discharged by the defendant already.

3. On 4-12-53 a simple mortgage executed by the defendant in favour of the plantiffs' father for Rs. 5000 payable with interest at Rs. 6 percent per annum on the strength of this mortgage this suit was filed and the above properties being brought for sale.

4. On item I the defendant executed a registered lease in favour of Bodempudi Hanumaiah and Rangaiah on 15-6-60 at an yearly rent of Rs. 134, for six years. This is also expired in february 1966. Sale on 4-7 66, F. Hg. 11-7.66

—K. PATTABHIRAMAIAH,
D. Hrs. Vakil.

---


ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము
రోడ్లు మరియు భవనములు

## చిట్ టెండరు నోటీసు

ఎమినస్ కాంట్రాక్టు పద్ధతిన 'A' క్లాసు కాంట్రాక్టర్ల వద్దనుండి ఈ దిగువ కనుపరచిన పనులకుగాను రోడ్లు మరియు భవనముల కడప సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరుగారిచే 6-7-1966 తేది సాయంకాలము 4 గంటల వరకు సీలు వేసిన టెండర్లు తీసుకొనబడును. టెండర్లు ఆ రోజే సాయంకాలము 4-15 గంటలకు తెరువబడును.

రూ. 50,000/- లకు పైబడిన పరిమితిగల 'B' క్లాసు రిజిష్టర్డు కంట్రాక్టర్లు లక్ష రూపాయలకు లోపుగ వున్న పనులకు టెండర్లు పెట్టవచ్చును.

టెండరు పెట్టదలచినవారు 1-7-66 తేది నుండి 5-7-66 తేది లోపల ఆఫీసు పనివేళలలో, టెండరు షెడ్యూలులో కనుపరచిన ప్రతి పనికి ఆ పనికి యెదురుగా కనుపరచిన షెడ్యూలు కాపీ క్రయమును "III Other Remittance" అను లెక్కక్రింద రోడ్లు—భవనముల యెగ్జిక్యూటివ్ ఇంజనీరుపేర చెల్లించి చలానాను టెండరు డాకుమెంట్లు కోరు అర్జీతోటి జతపరచవలెను. ఈ చెల్లించిన సొమ్ము యెట్టి పరిస్థితులలోను తిరిగి యివ్వబడదు.

ప్రతి పనికి ఆ పనికి ఎదురుగా షెడ్యూలులో కనుపరచిన యెర్నెస్టు డిపాజిటు సొమ్మును రోడ్లు మరియు భవనముల శాఖకు చెందిన ఆయా యెగ్జిక్యూటివ్ ఇంజనీయరుగారి లెక్కకు రెవిన్యూ డిపాజిట్టు (Revenue Deposit) క్రింద చెల్లించి, ఆ చలానాను టెండరు డాకుమెంట్లు కోరు అర్జీతోటి జతపరచవలెను.

టెండరుదార్లు యిదివరకు తాము రోడ్లు, భవనముల నిర్మాణములో పొందియుండు అనుభవమును రుజువుపరచుచూ, పి. డబ్ల్యు. డి. లేక రోడ్లు, భవనములశాఖ యెగ్జిక్యూటివ్ యింజనీరుగారి వద్దనుండి సర్టిఫికెట్టును టెండరు ఫారములు కోరు అర్జీతోటి జతపరచవలెను.

మద్రాసు – కలకత్తా రోడ్డులోని 47/7 మైలువద్ద నిర్మించవలసిన వంతెనకు టెండరుదార్లు మరొక డిజైనును కోరుకొనవచ్చును. ఈ నిర్మాణమునకుగాను విదేశీ మారకపు ద్రవ్యము యెంతమాత్రము యివ్వబడదు.

| వరుస నెంబరు | పనివివరము | టెండరు షెడ్యూలు క్రయం | ధరావతు సొమ్ము | కాంట్రాక్టు కాలము | డివిజను పేరు |
|---|---|---|---|---|---|
| (1) | మద్రాసు–కలకత్తా రోడ్డులో మైలు 47/7 వద్ద బ్రిడ్జి నిర్మించుట. | 30-60 | 17,375 | 12 నెలలు | నెల్లూరు |
| (2) | స్పెషల్ రిపేర్సు మైలు 1/0 నుండి 13/2 వరకు దర్శి–కురిచేడు రోడ్డు. | 25-50 | 2,585 | 9 నెలలు | నెల్లూరు |
| (3) | స్పెషల్ రిపేర్సు మద్రాసు–కలకత్తా రోడ్డులో మైలు 98/0 నుండి 105/3 వరకు. | 25-50 | 2,165 | 9 నెలలు | నెల్లూరు |
| (4) | వుత్తలపేట–నాయుడుపేట రోడ్డులో మైలు 67/0 నుండి 70/0 వరకు సర్ఫేస్ డ్రెస్సింగు. | 25-50 | 2,215 | 9 నెలలు | నెల్లూరు |
| (5) | చిత్తూరు – పుత్తూరు రోడ్డులో మైలు ½ నుండి 4/0 వరకు క్యారేజివే వెడల్పు చేయుట. | 25-50 | 1,510 | 6 నెలలు | చిత్తూరు |

—టి. ఎ. రామనాథరెడ్డి,
సూపరింటెండింగు ఇంజనీరు (రోడ్లు, భవనములు), కడప.

## వారం వారం

(3 వ పేజీ కొరవ)

కేకలువేసి అల్లరిచేస్తామని ప్రతిపక్షాలవారు నిశ్చయించుకున్నారు.

18 సంవత్సరాలుగా యిష్టంవచ్చినట్లు తప్పుచేస్తుంది కాంగ్రెస్‌ప్రభుత్వం దేశాన్ని దివాలాతీయించిందని రాజాజీవాదం. అమెరికా చెప్పుచేతలవలన యింతవని జరిగిందని ఆరోపించింది, కమ్యూనిస్టులు విశ్వాస రాహిత్యాన్ని ప్రకటించారు. ఇంకా ఇదే విధంగా అనేకమంది క్రుద్ధులయి తెగబడి మాట్లాడినారు.

కాని, వాస్తవంగా జరిగిందేమిటి? నెహ్రూహయాంలో కొన్ని ముఖ్యమైన పనులను దేశసౌభాగ్యంకోసం తలపెట్టి చేసేటప్పుడు కొన్ని తప్పులు జరిగినవి. వాటి నిప్పుడు సవరించవలసి వచ్చింది. తండ్రి సాధించిన ప్రగతిలో వచ్చిన అవ సవ్యపు అంశాన్ని బిడ్డ సవరించవలసి వచ్చింది.

ఎవరున్నా, యిది చేయకతప్పదు. బాధ్యతగల రష్యావర్ధాని కోసిగిన్ మన రూపాయి తగ్గింపు అవసరమైనదేమో అని తీరుకున్నాడు. కమ్యూనిష్టు యుగొస్లావియా యిటువంటిపనిచేసింది. ఫ్రాన్సు చేసింది.

ఇప్పుడు చూడవలసిందేమంటే వెన్నెంటనే పడవలసిన జాగ్రత్తల విషయంలో ప్రభుత్వం శ్రద్ధవహిస్తున్నదా లేదా అనే అంశం.

మన ప్రధాని ధైర్యసాహసాలకు పేరు మోసినది. దేశాన్ని ఆర్థికంగా పైకితేవడానికి ఒకప్పుడు ప్రజలు వెంటనే మెచ్చలేని పనులను చేయవలసివస్తుంది.

' ' '

దేశాన్ని ఆర్థిక రంగంతోబాటుగా రక్షణరంగంలో మన ప్రధాని ధైర్యంతో నడిపించుగాక! ఈ రంగంలో కర్తవ్యాన్ని సూచించే కొన్ని అభిప్రాయాలను, మచ్చుతునకలను, సంక్షిప్తంగా ఉదహరిస్తాం.

మన సర్వసేనాని, బాంబులను (అటం బాంబులను) దూరంగా తీసుకవెళ్ళి విసిరే సాధనాలు కావలెనని స్పష్టీకరించాడు.

తమ రక్షణకోసం అటం, హైడ్రోజన్ బాంబుల కుప్పలను పెంచుకుని - వాటిని విడనాడకుండా 'మీ రక్షణకు అటంబాంబులెందుకు' అనడం ఏమిన్యాయం? - అని 'హిందూస్తాన్ స్టాండర్డ్' (22 మే1966) అడుగుతున్నది. ఇదేనా అగ్రరాజ్యాల నీతి వర్తన?

వేరే దండగ ఖర్చులు తగ్గిస్తే, భారత్ అణ్వస్త్రాలయందు ప్రగతినిపొంది ఒక బలమైన రాజ్యంగా వుండగలదని అంచనాలు తెలిసినవారు చెబుతున్నారు.

వచ్చే సంవత్సరం ఇండియాలో ఎక్కడైనా తన బాంబును విసిరేశక్తిని చైనా పొందివుంటుందనిపార్లమెంట్ లో భగవత్ ఝా ఆజాద్ (కాంగ్రెస్) పల్కినాడు. దీని నెవరూ కాదనలేదు.

చైనా అణ్వస్త్రప్రయోగంచేస్తే ఇతర రాజ్యాలువచ్చి రక్షిస్తవని మన ప్రభువులంటున్నారు-కాని, ఆ రాజ్యాలు వస్తే అప్పుడెన్ని షరతులు, పెనుగులాటలు?- కేవలం పరాధీనులమైవున్న మన బ్రతుకప్పుడెట్లా వుంటుంది? కావున మనప్రధాని ధైర్యంచేసి అణుశాస్త్ర రంగంలోకి ఇండియాను ప్రవేశపెట్టవలెను.

## జి. ప. గొడవలు

(5 వ పేజీ కొరవ)

(9) విరువూరు (10) ఇనమడుగు (11) జాలిరెడ్డిపాళెం. ఈ జాబితానుండి ఇనమడుగు, చిన్నచెరుకూరు గ్రామాలు తొలిగించి బుచ్చిపాడు, వెంగంపల్లి చేర్చాలని అసంవర్గం పట్టుపట్టారు. ఓటింగులో చేర్మన్ వర్గం ప్రతిపాదించిన మొత్తంలిస్టు ఆమోదించబడి బుచ్చిపాడు, వెంగంపల్లి వీగిపోయాయి. మూడవకమిటీలో ఓటింగు జరగడము యిదే ప్రథమము. చర్చలు చాల ఘాటుగా,వేడిగా జరిగాయి. శ్రీ ఆనం సంజీవరెడ్డిగారు సింగరాజు రామకృష్ణయ్యగారు ఓటింగ్ లో పాల్గొనుటకు వీలులేదని అభ్యంతరం తెలిపారు. ఓటింగ్ అధికారం వున్నదని చట్టం చూపించినతర్వాత ఆక్షేపణను ఉపసంహరించుకొన్నారు. నెల్లూరు జిల్లా పరిషత్తు పుట్టినతర్వాత యీ కమిటీలో ఓటమిని ఎరుగరు శ్రీ ఆనం సంజీవ రెడ్డి. ఆగ్రహాన్ని పట్టలేక అణచుకొన్నట్లు కన్పించాడు శ్రీ ఆనం సంజీవరెడ్డి. జిల్లా విద్యా శాఖాధికారి బసవరాజుగారు బెల్లం కొట్టినరాయిలావూరకే కూర్చున్నారు.

ఇదీ జరిగినసంగతి. చూడండి, జిల్లా రాజకీయాలు ఎక్కడకు దిగాయో, దిగజారాయో? ఎక్కడ పాఠశాలలు పెట్టాల్నో చేతులెత్తిగాని నిర్ణయించు కోలేకున్నారు! దేనికి ఎందరు చేతులెత్తారు అనే కాని యే ప్రదేశం అర్హమైందో అనే విషయం అసలు పిల్లెత్తుకోపోయింది. ఈలాంటి చిన్న సందర్భాల్లోకూడా సర్దుబాటు కుదరలేదంటే ఆశ్చర్యపడాల్నో ఆవేదనపడాల్నో తెలియడంలేదు. ఈపాటి పోటీవుండడం ప్రజాస్వామ్య లక్షణమనిపించుకొని వొక రకంగా పరిపాలనలో నిత్యబాగ రూకతకు దారితీస్తే మంచిదే!

—మా.వి.

## పల్లెలు

(5 వ పేజీ కొరవ)

సబ్ కలెక్టరుగారు జమాబంది కార్యక్రమాన్ని ప్రకటించారు. కార్యక్రమం ప్రకారం సాయంత్రం 3 గంటలకే జమాబంది ప్రారంభించవల్సివుండగా ప్రతిరోజు సాయంత్రం 6-7 గంటలమధ్యనో ప్రారంభంచేసి రాత్రి పదిగంటలమీదట దాకాకూడా కొనసాగించేవారట. అప్పటికి టౌన్‌లో హోటళ్లన్నీ మూసేసి వున్నందువల్ల భోజనాదులకు చాలయిబ్బందిపడవల్సి వచ్చిందనే ఆరోపణ గమనించదగింది. తొలుత ప్రకటించిన కార్యక్రమం మేరకు 4, 8, 9, తేదుల్లో అసలు జమాబందికే హాజరుకాకుండా 10 తేది కూడా జమాబందిని కొనసాగించి గ్రామాధికారులను చాలయిబ్బంది పెట్టినట్లు కూడా అందులో పేర్కొన్నారు.

ఏమాత్రం అరియర్సు వున్నప్పటికీ పూర్తిగా వసూలు చేసేంతవరకు లెక్కలు అసలు పరిశీలించేదే లేదని గ్రామాధికారుల మొఖాన్నే పుస్తకాలు విసిరికొడుతూ అదరగొట్టి వేస్తున్నారని వారు అందులో తెల్పుకున్నారు. ఇంతవరకూ లెక్కలు సెటిల్ చేయబడలేదనీ, అవి పరిష్కరించనిదే బాకీపట్టీ తయారుకావడం కష్టమనీ; చాలవరకు యీ బాకీలు గత పది సంవత్సరాల నుంచి వస్తున్నవనీ, ఎన్నిసార్లు ఐవులు చేసి, గట్టిచర్యలుతీసుకున్నా వసూలుకాక నిల్చివున్న గడ్డు మొత్తాలనీ సవినయంగా చెప్పుకున్నా ఆ చెప్పినదాన్ని వినేవోపిక కూడా వారు ప్రదర్శించలేదని గ్రామాధికారులుతాముపంపిననివేదకలోవివరించారు.

జిల్లాలో, ప్రత్యేకించి వెంకటగిరి తాలూకాలో క్షామ పరిస్థితులేర్పడ్డాయని, ఈ సంవత్సరంకూడా లక్షరూపాయల శిస్తురెమిషన్ కూడా ఇచ్చివున్నారనే వాస్తవ పరిస్థితులేవీ సబ్ కలెక్టరుగారు మనసులోకి ఎక్కించుకోకుండా గ్రామాధికారులపట్ల కఠినాతికఠినంగా, అమర్యాదకరంగా వ్యవహరించారని తమ నిరసనను వ్యక్తంచేశారు. జమాబంది జరిగే సమయంలోనే తాసీల్దారుగార్ని, రివెన్యూ అధికారులను గ్రామాలకువెళ్లి గ్రామస్థులకు జారీచేయబడిన రసీదులను తీసుకొనిరావాల్సిందిగా ఆదేశించడం, వారు వెంటనే గ్రామాలమీదకువెళ్లి వొత్తిడిచేయడంకూడా జరిగిందట. గ్రామాధికారులెవరైనా యీ రకం దుష్కృత్యాలు చేసివుంటే అందుకు తగిన చర్యలు తీసుకోవచ్చుగాని యీ విధంగా ప్రారంభంలోనే అపనమ్మక ధోరణితో వ్యవహరించడంవల్ల గ్రామాల్లో విపరీత వాతావరణం యేర్పడుతుందని విన్నవించుకొన్నా ఆయన వినలేదట.

ఏమైతేనేం మొత్తానికి సబ్ కలెక్టరు గారు కొంత దురుసుగానే ప్రవర్తించారని అర్థమవుతుంది వారిగోడు విన్నవారికి. వెంకటగిరిలో యింత జరిగిన తర్వాత గూడూరులో 14 వ తేది జరిగిన జమాబందిని గూడూరు గ్రామాధికారులు నిరసనగా బహిష్కరించడంలో ఆశ్చర్యమేమీ వుండకపోవచ్చు. కలెక్టరుగారు స్వయంగా కలుగజేసుకొని పరిస్థితిని చక్కపర్చగలరేమోననివిశ్వసించబడుతున్నది.—ఒ.వి.

## వరికుంటపాడు ఆస్పత్రి

మన పంచాయతీ రాజ్యంలో అదివుంటే యిదివుండదు, ఇదివుంటే అదివుండదు. అన్నీవుంటే అల్లుడునోట్లో శని అన్నట్లు- ఉదయగిరి తాలూకా వరికుంటపాడులో యేమొ రూరల్ ఆయుర్వేద ఆస్పత్రివుంది గానీ అందులో యేడెనిమిదిమాసాలనుండీ మంత్రసానిలేదు. పరిసర గ్రామాలనుండి ప్రసూతి చికిత్సకొరకు బండ్లుకట్టుకొని ఆస్పత్రికివచ్చి మంత్రసానిలేని కారణంతో నిరాశచెంది మరోచోటకుమూటముల్లె కట్టుకొని పోతున్నారు.

ఈ ఆస్పత్రికి 64-65 సంవత్సరం యిండెంటు 65 మేలో యిచ్చారు. 65-66 యిండెంటు యింతదాక యివ్వలేదు. అంటే ఆస్పత్రిలో మంత్రసానేకాదు, మందులుకూడా లేవన్నమాట! ఇది చాల శోచనీయం.

వింజమూరు సమితి అధికారులు తగు చర్యలు తీసుకోనిదే యీ ఆస్పత్రి వుండీ లాభంలేదు, సార్థకం వుండదు. —రాజా

## కోటసమితి పరిణామాలు

ఇటీవల ప్రభుత్వంనుండి ఒక వుత్తర్వు జారీఅయింది. సర్‌పంచ్‌లు గడువుమీరిన బాకీలు సమితికి వుండకూడదని, వాయిదా మీరిన అప్పులు సర్‌పంచ్‌లు చెల్లించని పక్షంలో సమితులనుండి ఫలానాతేదిలోగా చెల్లించాలని సదరు సర్‌పంచ్‌లకు నోటీసులు పంపాలని, సదరు తేదిలోగా చెల్లించనిచో ఆ సదరు సర్‌పంచ్‌లు సమితి సభ్యత్వాన్ని కోల్పోతారని ఆ వుత్తర్వు సారాంశం.

దీనిప్రకారం గత 20 తేది కోటసమితి వారు ఈనెల 10 తేదిలోగా వాయిదామీరి పోయివున్న బాకీలు చెల్లించాలని అరుగురు సర్‌పంచ్‌లకు నోటీసులు పంపారట. ఈ అరుగురులో నల్గురుమాత్రం 10 తేదిలోగా చెల్లించారట. ఇద్దరుమాత్రమే చెల్లించనందువల్ల సమితి సభ్యత్వం రద్దుఅయినట్లున్నది. మోమిడి సర్‌పంచ్ శ్రీ వేమారెడ్డి రామచంద్రారెడ్డి, తిక్కవరం సర్పంచ్ శ్రీ మారంరెడ్డి రంగారెడ్డిగారలట వారిద్దరూ. శ్రీ రామచంద్రారెడ్డిగారు గతంలో గూడూరు సమితి అధ్యక్షులుగావుండిప్రస్తుతం కోటసమితిలో ప్రతిపక్షనాయకులుగా వుంటున్నవ్యక్తి. మామూలుగా నోటీసులు పంపడమేకాకుండా బి. డి. ఓ., లోన్స్ ఇన్‌స్పెక్టరు వొకటికి రెండుసార్లువెళ్లి వారిని స్వయంగా ప్రాధేయపడినారట కూడా. అయినా వారు చెల్లుకట్టలేదట. వేమారెడ్డి రామచంద్రారెడ్డిగారు రూల్సు తెలియనివారుకాదు. మరియిది నిర్లక్ష్యమందామా లేక నిరసన అందామా? ఏమైతేనేం, కొత్త జి. వో. ప్రకారంగా అప్పులు చెల్లించక సర్‌పంచ్‌లు సమితి సభ్యత్వాన్ని కోల్పోవడం బహుశా రాష్ట్రంలో మొదటిది కాకపోయినా జిల్లాలో మొదటిగానే వున్నట్లున్నది.-

' ' '

కోట సమితిలోని తిమ్మానాయుడుపాలెం సర్‌పంచ్ శ్రీ తంబి రామకృష్ణారెడ్డిగారు మరణించినందువల్లఆఖాళీలో శ్రీ తిరునగరం అనంతయ్యగారు ఏకగ్రీవంగా 10 తేది ఎన్నుకోబడినారట. వీరు సల్లప రెడ్డి అభ్యర్థి అంటున్నారు. —ఒ. వి.

## రాజకీయ పాఠశాల

రాజకీయ పాఠశాలలు నిర్వహించి, పార్టీ కార్యకర్తలకు శిక్షణయిచ్చి సమీకరణ చేసుకోవడం అనేది కాంగ్రెస్‌పార్టీ ఏనాడో మర్చిపోయింది. ప్రతిపక్ష పార్టీల్లోనే ఆ సుగుణం కాస్త మిగిలివుంది. ఎన్నికలు దగ్గరకొస్తున్నాయిగా. జిల్లా స్వతంత్రపార్టీ వారు వచ్చే ఆగస్టులో వొక వారంరోజుల పాటు రాజకీయ పాఠశాల నిర్వహిస్తున్నారనీ, ఆచార్యరంగా, ఆచార్య రత్నస్వామి, లచ్చన్న, రాజగోపాలనాయుడు ప్రభృతులు అధ్యాపకులుగా అహ్వానింపబడివున్నారనీ శ్రీ ధనెంకుల నరసింహం తెలియజేస్తున్నారు. ఇంకా స్థలం, తేదీలు నిర్ణయం కాలేదు. యువకులైన కార్యకర్తలు కార్యదర్శి, నెల్లూరు-2 అడ్రసుకు వ్రాసి పూర్తి వివరాలు తెల్పుకోవచ్చు.

## గుంటుపల్లి చెరువు

మైనర్ యిరిగేషన్ స్కీముకింద కనిగిరి తాలూకా గుంటుపల్లివద్ద సేరెళ్లవాగుకు 2 లక్షల ఖర్చుతో వొక చెరువు ప్రారంభించబడి పని జరుగుతున్నది. ఆ చెరువు దిగువవాగుకు ఇరువైపుల రెండు తూములు నిర్మించి ఒకటి గుంటుపల్లికి, మరొకటి కోడిగుంపల గ్రామానికిగాను ఆయకట్టు నిర్ణయింపబడి ప్రభుత్వం వారి ఆమోదాన్ని పొంది పని పూర్తి కాబోతున్న ఆఖరు దశలో రాజకీయాలు ప్రవేశించి కోడిగుంపల గ్రామంపై కినుకతో ఆ గ్రామానికి నిర్ణయింపబడిన కాలువను రద్దుచేసి, యింజనీర్లచేత అర్థర్థ మార్పుచేయించే ప్రయత్నాలు జరుగుతున్నట్లున్నది. దీనితో కోడిగుంపల రైతులు ఆందోళనచెంది వెంటనే ఎక్సిక్యూటివ్ ఇంజనీరు మొదలు ముఖ్యమంత్రిదాకా యీ అన్యాయాన్ని నివారించాల్సిందిగా మహజర్లు సమర్పించుకొన్నారు.

అవులు అవులు పోట్లాడుకొంటే లేగ దూడ్ల కాళ్ళు విరిగినట్లు జిల్లారాజకీయాల సుడిగుండంలోపడి రైతులు అయోమయంలో పడిపోవల్సివస్తున్నది. మంత్రి బెంచ రామానాయుడుగార్ని ఆహ్వానించి కోడిగుంపలగ్రామంలో వుత్సవం చేయడమే అపచారంగా పరిణమించిందా? అన్నం పెట్టించేదానికి వేసిన విస్తరిని లాగివేసే దానికి కారణం అదేనా? ఇది చాల విషతుల్యమైన ధోరణి. కోడిగుంపల రైతులకు

—కొరవ 6 వ పేజీలో

తక్కువ చార్జీలతో - ఎక్కువమంది యాత్రికులతో పాల్గొని సుఖమెరుగని యాత్రా ప్రయాణమును కోరుతారా!
లేక 38 మంది యాత్రికులతో మాత్రమే పాల్గొని సుఖమయ యాత్రా ప్రయాణమునే కోరుకుంటారా!
మీకే సిద్ధమైంది 4-7-66 తేదిన బయలుదేరనున్న "మా స్పెషల్ టూరిస్టు రైలుకారు"లో
పాల్గొని 55 రోజులలో 8000 కిలో మీటర్లు పయనించి ఆనందించండి.

సంపూర్ణ ఉత్తరదేశ యాత్రలు

(కాశీ - బదరి - కాశ్మీర్ లతో సహా)

2 పూటల భోజనము - కాఫిటిఫిన్ - కాశ్మీర్ - బదరిబస్సు - వసతి చార్జీలు - మరియు
ముఖ్యపట్టణములు చూచుటకును బస్సుచార్జీలతోసహా టికెట్టు 1-కి రూ. 750 లు మాత్రమే.

వివరములకు నేడే వ్రాయండి:- ఆంధ్రా ట్రావెల్ సర్వీస్,

బి. వి. రఘునాథం — నెం. 4 రు, రాయజీవీధి — నెల్లూరు.




నెల్లూరు శ్రీ లీలామహల్‌లో
17-6-66 శుక్రవారంనుండి
రోజూ 3 ఆటలు,
ఆదివారంలలో ఉ॥ 9-30 గం॥కు.

"633 స్క్వాడ్రన్"

[విమాన యుద్ధవీరులు]

పానావిజన్ కలరులో

ద్వితీయ ప్రపంచ యుద్ధములో యదార్థముగా జరిగిన సాహసోపేతులగు విమాన చోదితుల వీర పరాక్రమగాథ, అతి కష్టమగు కొండచరియలో నున్న రాకెట్ ఫ్యూయల్ ప్లాంటును నాశనము నర్చి, గెస్టపో ప్రధాన కార్యాలయమును తుత్తునియలుగాజేసి శత్రువుపై దావుదెబ్బ తీసి, 633 స్క్వాడ్రన్ పేరు చరిత్రలో శాశ్వతమగునట్లు చేసిన అద్భుత విమాన చోదితుల విజయ వీర విహారయాత్ర.

Edited, Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thpiprajuvari Street, Nellore (A. P.)